ప్రభాతనవ

SINGIDI
తెలుగు దినపత్రిక

సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

మంగళవారం 29 సెప్టెంబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 103 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

నేపాల్‌లో జలవిలయం

సెకన్లలో కళ్లముందే కుప్పకూలి నదిలో కలిసిపోయిన భారీ కొండ

ఈ ఘోర విపత్తుకు సంబంధించిన వీడియోలు వైరల్

వరదలు, కొండచరియల వల్ల 24 మంది మృతి, పలువురు గల్లంతు

హిమపాతంలో చిక్కుకుని మరో ఇద్దరు మృతి, 10 మంది గల్లంతు



2



2

స్థానికతకు నాలుగేళ్ల నిరంతర విద్య

నిబంధన తప్పనిసరి

మరోసారి స్పష్టం చేసిన సుప్రీం కోర్టు

ఫుడ్ లేబుల్స్‌లో జాప్యం ఎందుకు?



ఎఫ్ఎస్ఎస్ఏఐపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం

ఫుడ్ లేబులింగ్ విధానంలో జాప్యంపై ఎఫ్ఎస్ఎస్ఏకి సుప్రీంకోర్టు అక్షింతలు

ఇది ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన విషయమన్న అత్యున్నత న్యాయస్థానం

ప్యాకెట్ల ముందు భాగంలో హెచ్చరికలు జారీ చేసే కొత్త విధానంపై విచారణ

'అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్'కు స్పష్టమైన నిర్వచనం ఇవ్వాలని ఆదేశం

తీర్పును రిజర్వ్ చేసిన సుప్రీం.. 3 రోజుల్లో రాతపూర్వక నివేదికలకు ఆదేశం

ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ



2

గెజిట్ విడుదల చేసిన అసెంబ్లీ

దానం నాగేందర్‌పై అనర్హత వేటుతో ఖైరతాబాద్ స్థానం ఖాళీ

అసెంబ్లీ నుంచి అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్ జారీ

హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు

బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ చేయడమే కారణం

ఉప ఎన్నికలో గెలుపుపై ధీమా వ్యక్తం చేసిన దానం నాగేందర్

సింగరేణి లాభాలెంత.. ప్రకటన ఎప్పుడు..?

ప్రసిద్ధిగాంచిన సింగరేణి సంస్థలో గడిచిన ఆర్థిక సంవత్సరం లాభాలు ఎంత..? దసరాకు కార్మికులకు పంచబోయే వాటా ఎంత..? ఈ విషయమై సింగరేణిలో వారు రోజులుగా తీవ్రమైన చర్చ జరుగుతున్నది. గత ఏడాది కొన్ని మిలియన్ల బొగ్గు మాయ మైందనే ఓ ప్రచారం కార్మికులలో ఉన్న నేపథ్యంలో ఈసారి లాభాలు ఎలా చూపబో తున్నారు..వాటా ఎంత ఇవ్వబోతున్నారు.. అనే విషయమై కార్మిక కుటుంబాలు ఎదురు చూస్తున్నాయి. ఐతే బొగ్గు ఉత్పత్తి.., లాభాల ప్రకటన తర్వాత సింగరేణిలో గందరగోళం నెలకొననుందా..?

(స్టేట్ బ్యూరో - సింగిడి)

కార్మికుల ఎదురుచూపులు

ప్రతి ఏటా దసరాకు పంపకం

ఇంకా లెక్కలు ప్రకటించని అధికారులు

ఉత్పత్తిపై గందరగోళమే(నా)..?

సింగరేణి కార్మికులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 2025-26 ఆర్థిక సంవత్సర లాభాల ప్రకటనపై ఇంకా స్పష్టత రాలేదు. ఆర్థిక సంవత్సరం ముగిసి నెలలు గడుస్తున్నా సంస్థ సాధించిన లాభాల వివరాలు, కార్మికులకు అందనున్న లాభాల వాటాపై అధికారిక ప్రకటన వెలువడకపోవడంతో కార్మికుల్లో ఎదురుచూపులు కొనసాగుతున్నాయి.

కార్మికులు వెయిటింగ్

సింగరేణిలో లాభాల వాటా కార్మికులకు పంచడం కొంతకాలంగా కొనసాగుతున్న సంప్రదాయం.ఏడాది పొడవునా బొగ్గు ఉత్పత్తిలో శ్రమించే కార్మికులకు సంస్థ ఆర్జించిన లాభాల్లో వాటా అందుతుండ టంతో ఈ ప్రకటన కోసం కార్మికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.గత ఆర్థిక సంవత్సరంలో 34 శాతం లాభాల వాటా ప్రకటించడంతో, ఈసారి ఎంత మేరకు వాటా దక్కుతుందన్న దానిపై ఆసక్తి నెలకొంది.

దసరా కానుకగా..

లాభాల వాటాను దసరా పండుగకు ముందే కార్మికులకు అందించడం సింగరేణిలో పరి పాటిగా కొనసాగుతోంది. దీంతో దసరా సమీపిస్తున్న తరుణంలో లాభాల



ప్రకటన ఎప్పుడు వెలువడుతుందన్న అంశం ప్రాధాన్యం సంతరించుకుంది.లాభాల వాటా కార్మిక కుటుంబాలకు పండుగ సమయంలో అదనపు ఆర్థిక భరోసాగా నిలుస్తుం దటంతో ఈ చెల్లింపుపై కార్మికులు ప్రత్యేకంగా ఆసక్తి చూపుతున్నారు.

లెక్కల జాడేదీ.

2025-26లో సంస్థ సాధించిన తుది లాభం ఎంతన్నది ఇప్పటివరకు అధికారికంగా వెల్లడికాలేదు. గత ఏడాది లెక్కల నేపథ్యంలో ఈసారి కూడా మొత్తం లాభం, లాభాల వాటా లెక్కకు పరిగణనలోకి తీసుకునే మొత్తం, లెక్కించడంపై కార్మిక సంఘాలు అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో ఈసారి లెక్కలపై మరింత ఆసక్తి నెలకొంది.

ఉత్పత్తిపై గందరగోళమే(నా)..?

2025-26లో సింగరేణి నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోలేకపోయినట్లు సమాచారం. ఉత్పత్తి, బొగ్గు విక్రయాలు, ధరలు, నిర్వహణ వ్యయాలు వంటి అంశాలు సంస్థ ఆర్థిక ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.అయితే తుది లాభం ఎంతన్నది అధికారిక ఆర్థిక లెక్కలు వెల్లడైన తర్వాతే స్పష్టమవుతుంది. ఈ నేపథ్యంలో లాభాల ప్రకటనతో పాటు ఉత్పత్తి, ఆర్థిక ఫలితాలపై సింగరేణి యాజమాన్యం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.దసరా సమీపిస్తున్న నేపథ్యంలో 2025-26 ఆర్థిక సంవత్సర లాభాల ప్రకటన, కార్మికులకు లాభాల వాటా శాతం,చెల్లింపుల తేదీపై సింగరేణి యాజమాన్యం చేసే ప్రకటన కోసం కార్మికులు ఎదురుచూస్తున్నారు.

ఉత్పత్తి తగ్గిందా... లెక్క తప్పిందా..?? నెక్స్ట్!



నార్త్ వర్సెస్ సౌత్ కాదు...

గుజరాత్ వర్సెస్ దేశం

కేంద్ర ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు

ఓటర్ల జాబితా నుంచి 13 కోట్ల ఓట్లు తొలగించారని ఆరోపణ

రాహుల్ గాంధీని కలిశాకే కాంగ్రెస్‌లో చేరానన్న రేవంత్

తెలంగాణ అభివృద్ధికి మోదీ సర్కార్ సహకరించడం లేదని విమర్శ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సంచలన ఆరోపణలు చేశారు. ప్రస్తుతం దేశంలో ఉత్తర, దక్షిణ భారత్ మధ్య కాకుండా, 'గుజ రాత్ వర్సెస్ దేశం' అన్నట్లుగా పరి స్థితులు నెలకొన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. అసోంకు చెందిన 'ప్రతిదిన్' దినపత్రిక "భారత్ తదుపరి అధ్యాయం" అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏమాత్రం సహకరించడం లేదని ఆరో పించారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) టెండర్లకు కేంద్రం ఉద్దేశపూర్వకంగానే అనుమతులు నిలిపివేసిందని మండిప డ్డారు. దేశం నిధులను గుజరాత్‌కు మాత్రమే తరలిస్తున్నారని, అందుకే ఇది గుజరాత్ వర్సెస్ దేశం అనే పోరాటంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు.

- న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28 (సింగిడి)

2

దేవుళ్లను కూడా విభజిస్తారా?

రేవంత్ పై బండి సంజయ్ ఫైర్

రాముడు, శివుడి మధ్య రేవంత్ రెడ్డి రాజకీయ చిచ్చు పెడుతున్నారన్న బండి సంజయ్

కులం, ప్రాంతం తర్వాత దేవుళ్లను కూడా విభజిస్తున్న కాంగ్రెస్

దక్షిణ కాశీ, దక్షిణ అయోధ్య ఉన్న రాష్ట్రంలో ఇలాంటి రాజకీయాలు సరికాదంటూ హితవు

2



ఓటుకు నోటు కేసులో

రేవంత్ రెడ్డికి ఊరట

2

రూ. 50 లక్షల ఈడీ అటాచ్‌మెంట్‌ను రద్దు చేసిన అప్పిలేట్ ట్రైబ్యునల్

డబ్బు ఏసీబీ అధీనంలో ఉన్నందున జప్తు చెల్లదని తీర్పు

రేవంత్ రెడ్డి సహా మరో ముగ్గురికి అనుకూలంగా ఉత్తర్వులు

కీలక గడ్డిమందుపై

కేంద్రం నిషేధం

మనుషులకు ప్రాణాంతకం..

అత్యంత ప్రమాదకర పారాక్వాట్ డైక్లోరైడ్‌పై కేంద్రం నిషేధం

మనుషులు, జంతువుల ఆరోగ్యానికి ప్రమాదకరమని వెల్లడి

నిషేధ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం

ఈ విషానికి విరుగుడు లేకపోవడమే ప్రధాన ఆందోళన

2

ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన కలుపు సంహారకాల్లో (హెర్బిసైడ్) ఒకటైన పారాక్వాట్ డైక్లోరైడ్‌పై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. మానవులు, మూగజీవాల ఆరోగ్యానికి ఇది తీవ్ర ముప్పుగా పరిణమిస్తోందని నిపుణుల కమిటీ నిర్ధారించడంతో ఈ కీలక నిర్ణయం వెలువడింది.

- న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28 (సింగిడి)

ప్రభుత్వ భూముల్ని కాపాడండి

పట్టాలు సృష్టించి లేఅవుట్లు చేస్తున్నరు

కబ్జాదారుల్లో ప్రముఖులు .. మల్కాపూర్‌లో భూ వివాదాలు

సర్వే నెంబర్ల సరిహద్దులు తేల్చండి... కలెక్టర్ కు కాంగ్రెస్ నేత హరీష్ రెడ్డి వినతి



కబ్జా ఆరోపణలున్న స్థలం



గోదావరిఖని, సెప్టెంబర్ 28(సింగిడి):

రామగుండం మండలం మల్కాపూర్ శివారు లోని ప్రభుత్వ భూముల్ని పరిరక్షించాలని కాంగ్రెస్ నేత హరీష్ రెడ్డి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ను కోరారు.ఈ భూములపై నెలకొన్న వివాదాలకు తెరదించేందుకు వెంటనే సమగ్ర సర్వే నిర్వహించాలని హరీష్ రెడ్డి కలెక్టర్ కు సోమవారం లేఖ సమర్పించారు. సర్వే నంబర్ 125లో ప్రభుత్వ ఆధీనంలోని స్థలంతో పాటు పార్కు కోసం కేటాయించిన ప్రదేశాన్ని సైతం కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించి లే అవుట్లు రూపొందిస్తున్నారనే ఆరోపణలపై విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అదే ప్రాంతానికి ఆనుకుని ఉన్న సర్వే నంబర్లు 114, 115, 116కు చెందిన భూముల విష యంలోనూ వివాదాలు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలాలను పట్టా భూములుగా చూపిస్తూ రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారనే ఆరోప ణలు ఉన్నాయని, కొందరు ప్రముఖులు భూమిని చదును చేసి ప్లాట్లుగా మార్చి విక్ర యించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు.సర్వే నంబర్ 125 పరిధిలో మున్సిపల్ డంప్‌యార్డ్, విద్యుత్ సబ్‌స్టేషన్, మున్సిపల్ పార్కు వంటి ప్రజా అవసరాలకు సంబంధించిన వసతులు ఉన్నాయని ఆయన న్నారు. వీటి చుట్టుపక్కల వివిధ సర్వే నంబర్ల భూములు ఉండటంతో సరిహద్దుల విషయంలో స్పష్టత కొరవడిందని, ఈ పరిస్థితి ఆక్రమణలకు అస్కారం కల్పించే అవకాశం ఉందని వివరించారు. ఈ నేపథ్యంలో 125వ సర్వే నంబర్‌లోని ప్రభుత్వ స్థలాన్ని రెవెన్యూ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఖచ్చి తమైన సరిహద్దులను గుర్తించాలని కోరారు. పార్కు కోసం కేటాయించిన ప్రాంతాన్ని ప్రత్యేకంగా గుర్తించి పరిరక్షణ చర్యలు చేప ట్టాలని విజ్ఞప్తి చేశారు. అలాగే 114, 115, 116 సర్వే నంబర్ల పరిధిని కూడా అధికారి కంగా కొలతలు వేసి వాస్తవ పరిస్థితిని నిర్ధారించాలని సూచించారు.ఆక్రమణలు, అనధికార లే అవుట్లు, భూ చదును, విక్రయ ప్రయత్నాలపై సంబంధిత శాఖలతో విచారణ చేయించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహ రించినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రజా ప్రయోజనాల కోసం ఉద్దేశించిన స్థలాలు భవి ష్యత్తులో అన్యాక్రాంతం కాకుండా శాశ్వత రక్షణ కల్పించాలని కలెక్టర్‌కు సమర్పించిన వినతిపత్రంలో పల్లె హరీష్‌రెడ్డి పేర్కొన్నారు.



2

టీజీపీఎస్సీ పలు ఉద్యోగ పరీక్షల

షెడ్యూల్ విడుదల

అక్టోబర్, నవంబర్ నెలల్లో పరీక్షల నిర్వహణ

అసిస్టెంట్ సైంటిస్ట్, ఏఈఈ, డీఈవో పోస్టులకు తేదీల ఖరారు

కంప్యూటర్ ఆధారిత విధానంలో పరీక్షలు

తెలంగాణలోని నిరుద్యోగులకు కీలక సమాచారం. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) పరీక్షల షెడ్యూల్‌ను సోమవారం విడుదల చేసింది. ఈ పరీక్షలన్నీ కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో నిర్వహించనున్నట్లు కమిషన్ స్పష్టం చేసింది.

- హైదరాబాద్, సెప్టెంబర్ 28 (సింగిడి)

ఫార్ములా-ఈ కేసులో కీలక పరిణామం



కేటీఆర్ సహా నలుగురి పాస్‌పోర్టుల తాత్కాలిక జప్తునకు ఆదేశం!

రీజినల్ పాస్‌పోర్టు కార్యాలయానికి అనిశా న్యాయస్థానం లేఖ

'ఫార్ములా-ఈ రేస్' కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇందులో నిందితులుగా ఉన్న మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌తోపాటు మరో ముగ్గురి పాస్‌పోర్టు ఇంపౌండ్ చేయాలంటూ అవినీతి నిరోధక శాఖ అధికా రులు ఇటీవల న్యాయస్థానాన్ని కోరారు.

- హైదరాబాద్, సెప్టెంబర్ 28 (సింగిడి)

2

బిజెపిలోకి మల్లారెడ్డి?

బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావుతో ఆస్ట్రేలియాలో మల్లారెడ్డి భేటీ

2

జనరల్ న్యూస్ సింగిడి

ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ

గెజిట్ విడుదల చేసిన అసెంబ్లీ

దానం నాగేందర్‌పై అనర్హత వేటుతో ఖైరతాబాద్ స్థానం ఖాళీ

అసెంబ్లీ నుంచి అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్ జారీ

హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు

బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ చేయడమే కారణం

ఉప ఎన్నికలో గెలుపుపై ధీమా వ్యక్తం చేసిన దానం నాగేందర్

- హైదరాబాద్, సెప్టెంబర్ 28 (సింగిడి)



తెలంగాణలో ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఖాళీ అయినట్లు అధికారిక ప్రకటన వెలువడింది. సిట్టింగ్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడటంతో ఈ స్థానాన్ని ఖాళీగా గుర్తిస్తూ తెలంగాణ శాసనసభ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. హైకోర్టు తీర్పును అనుసరించి, 2024 ఏప్రిల్ 23వ తేదీ నుంచే ఆయన సభ్యత్వం రద్దయినట్లు ఈ నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్ విజయం సాధించారు. అనంతరం ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరి, 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఆయనపై అనర్హత వేటు వేయాలని కోరతూ బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. అయితే, ఆ పిటిషన్లను స్పీకర్ తిరస్కరించడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు డివిజన్ బెంచ్ సెప్టెంబర్ 18న కీలక తీర్పు వెలువరించింది. సాంకేతికంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే కాంగ్రెస్ తరఫున లోక్‌సభకు పోటీ చేసిన సమయం నుంచే ఆయనపై అనర్హత వేటు అమల్లోకి వస్తుందని న్యాయస్థానం స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ, అక్కడ కూడా ఆయన పిటిషన్ తిరస్కరణకు గురైంది. దీంతో ఆయన శాసనసభ్యత్వం రద్దు అధికారికంగా ఖరారైంది. ప్రస్తుతం ఆయన మాజీ ఎమ్మెల్యే అయ్యారు. మరోవైపు, త్వరలో జరగనున్న ఖైరతాబాద్ ఉప ఎన్నికలో తానే మళ్లీ విజయం సాధిస్తానని దానం నాగేందర్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

స్థానికతకు నాలుగేళ్ల నిరంతర విద్య నిబంధన తప్పనిసరి

మరోసారి స్పష్టం చేసిన సుప్రీం కోర్టు

హైదరాబాద్, సెప్టెంబర్ 28 (సింగిడి)



తెలంగాణలో స్థానికత (లోకల్ స్టేటస్) అర్హత సాధించడానికి నాలుగేళ్ల నిరంతర విద్యాభ్యాస నిబంధన తప్పనిసరి అని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. ఈ నిబంధన ఏకపక్షంగా ఉందంటూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ, రాష్ట్రపతి ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది.జెల్లా అంకిత అనే విద్యార్థిని దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ పి.ఎస్. నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. అర్హత పరీక్షకు ముందు వరుసగా నాలుగేళ్ల పాటు తెలంగాణలో విద్యాభ్యాసం చేసి ఉండాలన్న నిబంధనను పిటిషనర్ సవాల్ చేశారు. అయితే, ఈ వాదనను తోసిపుచ్చిన ధర్మాసనం, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సంబంధిత జీవోను సమర్థించింది.ఎంబీబీఎస్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు స్థానిక రిజర్వేషన్ పొందాలంటే, విద్యార్థి క్వాలిఫైయింగ్ పరీక్షకు ముందు కనీసం నాలుగేళ్ల పాటు తెలంగాణలోనే చదివి ఉండాలని ధర్మాసనం స్పష్టం చేసింది. గతంలో జస్టిస్ బి.ఆర్. గవాయి ధర్మాసనం వెలువరించిన తీర్పును ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ, దానిని న్యాయస్థానం పునరుద్ఘాటించింది.ఈ తీర్పుతో తెలంగాణలో స్థానికతకు సంబంధించిన నిబంధనలపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడినట్లయింది. నాలుగేళ్ల నిరంతర విద్యాభ్యాసం అనే నిబంధన చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతుందని, దీనిని కచ్చితంగా పాటించాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు, సొసైటీ మెడికల్ మొత్తం 7,200కి పైగా ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ సీట్ల భర్తీ 2 పద్ధతుల్లో జరుగుతుంది. దేశవ్యాప్త మెరిట్ ఆధారంగా 15 శాతం సీట్లను ఆల్ ఇండియా కోటా కింద భర్తీ అవుతాయి. ఏపీలోని ప్రముఖ కాలేజీల్లో ఈ కోటా ద్వారా సీటు పొందాలంటే ఆల్ ఇండియా ర్యాంక్ 3 వేల నుంచి 12 వేల లోపు ఉండాలి.మిగిలిన 85 శాతం సీట్లను విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం స్టేట్ కోటా కింద భర్తీ చేస్తుంది. తెలంగాణలోని మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ ప్రవేశాలను 2 విభాగాలుగా భర్తీ చేస్తారు. 15 శాతం సీట్లను దేశవ్యాప్త పోటీ కోసం ఆల్ ఇండియా కోటా కింద ఉంటాయి. మిగిలిన 85 శాతం సీట్లను వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం స్టేట్ కోటా ద్వారా భర్తీ చేయనుంది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ పొందడానికి వరుసగా నాలుగేళ్లు ఇక్కడే చదివి ఉండాలి.

ఫుడ్ లేబుల్స్‌లో జాప్యం ఎందుకు?

ఎఫ్ఎస్ఎస్ఏఐపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28 (సింగిడి)

ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలపై 'ఫ్రంట్ ఆఫ్ ప్యాక్ లేబులింగ్' (FoPL) విధానం అమలులో జరుగుతున్న జాప్యంపై ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (FSSAI)పై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఇది ప్రజల ఆరోగ్యంతో ముడిపడిన అత్యంత కీలకమైన అంశమని, దీని అమలులో ఇంత జాప్యం తగదని స్పష్టం చేసింది. ఈ కేసుకు సంబంధించి ఎఫ్ఎస్ఎస్ఏఐ దాఖలు చేసిన అఫిడవిట్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, తన తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. విచారణ సందర్భంగా జస్టిస్‌లు ఎఫ్ఎస్ఎస్ఏఐ వైఖరిని ప్రశ్నించారు. "ఇది ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన సున్నితమైన అంశం. దీన్ని అమలు చేయడానికి మీకెందుకు ఇంత సమయం పడుతోంది? సమయాన్ని ఎందుకు వృధా చేయాలనుకుంటున్నారు? దీనిపై మాకు ఆందోళనగా ఉంది" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అంతేకాకుండా, "అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్"కు స్పష్టమైన, కచ్చితమైన నిర్వచనం ఉండాలని ఆదేశించింది. ఈ కేసులో సంబంధిత పక్షాలన్నీ మూడు రోజుల్లోగా తమ లిఖితపూర్వక వాదనలు సమర్పించాలని ఆదేశిస్తూ తీర్పును రిజర్వ్ చేసింది.

ఏమిటీ ఫ్రంట్ ఆఫ్ ప్యాక్ లేబులింగ్?

ప్రస్తుతం, ఆహార ప్యాకెట్ల వెనుక భాగంలో పోషకాలకు సంబంధించిన సమాచార పట్టిక ఉంటుంది. అయితే, ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రతిపాదించిన కొత్త విధానం ప్రకారం, నిర్దిష్ట పరిమితికి మించి అదనపు చక్కెర (షుగర్), కొవ్వు (ఫ్యాట్) లేదా ఉప్పు (సాల్ట్) ఉన్న ప్యాకేజ్డ్ ఫుడ్స్‌పై ముందు భాగంలోనే స్పష్టంగా కనిపించేలా ఒక హెచ్చరిక ఉంటుంది.
ఈ హెచ్చరికను ప్యాకెట్ ముందు భాగంలో, ఎగువన ఎడమ వైపున, తెల్లటి చతురస్రంలో ఎర్రటి షడ్భుజి (hexagon) గుర్తుతో ముద్రిస్తారు. ఏ పోషకం పరిమితికి మించి ఉందో దాని పేరును ఆ గుర్తు లోపల పేర్కొంటారు. ఒకటి కంటే ఎక్కువ పోషకాలు అధికంగా ఉంటే, అన్నింటి పేర్లను అదే హెచ్చరిక గుర్తులో చూపిస్తారు. కేవలం ప్రాసెస్ చేసిన ఆహారం అని వర్గీకరించకుండా, అందులోని పోషకాల స్థాయిల ఆధారంగా ఈ హెచ్చరిక జారీ చేయడం ఈ విధానం ప్రత్యేకత. శీతల పానీయాల విషయంలో కూడా చక్కెర లేదా ఉప్పు పరిమితి దాటితే ఈ హెచ్చరిక తప్పనిసరి అవుతుంది.
వినియోగదారులు ఒక వస్తువును కొనుగోలు చేసే సమయంలోనే ప్యాకెట్‌పై ఉన్న హెచ్చరికను చూసి, ఆరోగ్యకరమైన నిర్ణయం తీసుకోవడానికి ఈ ఫ్రంట్ ఆఫ్ ప్యాక్ లేబుల్స్ ఎంతగానో ఉపయోగపడతాయి. అందుకే ప్రజారోగ్యం దృష్ట్యా ఈ అంశం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.



కీలక గడ్డిమందుపై కేంద్రం నిషేధం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28 (సింగిడి)

ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన కలుపు సంహారకాల్లో (హెర్బిసైడ్) ఒకటైన పారాక్వాట్ డైక్లోరైడ్‌పై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. మానవులు, మూగజీవాల ఆరోగ్యానికి ఇది తీవ్ర ముప్పుగా పరిణమిస్తోందని నిపుణుల కమిటీ నిర్ధారించడంతో ఈ కీలక నిర్ణయం వెలువడింది. ఈ మేరకు జారీ చేసిన నోటిఫికేషన్ తక్షణమే అమల్లోకి వస్తుందని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో పారాక్వాట్‌ను నియంత్రించిన సుమారు 70 దేశాల జాబితాలో భారత్ కూడా చేరినట్లయింది. ఇన్సెక్టిసైడ్స్ యాక్ట్, 1968 నిబంధనల ప్రకారం, నిపుణుల కమిటీ, రిజిస్ట్రేషన్ కమిటీల సిఫార్సుల మేరకు ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. తాజా ఆదేశాల ప్రకారం పారాక్వాట్ డైక్లోరైడ్‌కు సంబంధించిన కొత్త రిజిస్ట్రేషన్లను తక్షణమే నిలిపివేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లను కూడా రద్దు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. సదరు సర్టిఫికెట్లను వెంటనే ప్రభుత్వానికి అప్పగించాలని, ఉల్లంఘిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ నిషేధాజ్ఞలను పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు దిశానిర్దేశం చేసింది.

ఎందుకీ నిషేధం?

పారాక్వాట్ డైక్లోరైడ్ అత్యంత విషపూరితమైన రసాయనం. దీనిని స్వల్ప మోతాదులో తీసుకున్నా ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉంది. దీనికి నిర్దిష్టమైన విరుగుడు లేకపోవడం వైద్య రంగంలో పెను ఆందోళన కలిగించే అంశం. ఈ రసాయనం ప్రధానంగా ఊపిరితిత్తులు, మూత్ర పిండాలపై తీవ్ర ప్రభావం చూపి, 'పల్మనరీ ఫైబ్రోసిస్' వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తుంది.
ఈ కలుపు సంహారకంపై నిషేధం విధించాలని శాస్త్రవేత్తలు, వైద్య నిపుణులు, పర్యావరణవేత్తలు దీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాల ప్రకారం, దేశంలో 2024లో పురుగుల మందుల కారణంగా సుమారు 34,000 మంది మరణించారు (వీటిలో ఆత్మహత్యలు, ప్రమాదవశాత్తు జరిగిన మరణాలు ఉన్నాయి). ఈ తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం, ప్రజారోగ్య ప్రయోజనాల దృష్ట్యా ఈ కీలక నిర్ణయం తీసుకుంది.



బిజెపిలోకి మల్లారెడ్డి?

బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావుతో ఆస్ట్రేలియాలో మల్లారెడ్డి భేటీ

సోషల్ మీడియాలో వైరల్ గా మారిన భేటీకి సంబంధించిన ఫోటోలు

హైదరాబాద్, సెప్టెంబర్ 28 (సింగిడి)

తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందరరావుతో భేటీ అయ్యారు. ప్రస్తుతం రాంచందర్‌రావు ఆస్ట్రేలియా పర్యటనలో ఉండగా, అక్కడే ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి కూడా పాల్గొనడం గమనార్హం. ఆస్ట్రేలియాలోజరిగిన ఒక కార్యక్రమంలో ఈ ముగ్గురు నేతలు కలుసుకున్నారు. వేర్వేరు రాజకీయ పక్షాలకు చెందిన ఈ నేతలు ఒకేచోట సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ కాగా, తెలంగాణ రాజకీయ వర్గాల్లో ఈ సమావేశంపై జోరుగా చర్చ జరుగుతోంది.



నేపాల్‌లో జలవిలయం..

6 సెకన్లలో కళ్లముందే కుప్పకూలి నదిలో కలిసిపోయిన భారీ కొండ

ఈ ఘోర విపత్తుకు సంబంధించిన వీడియోలు వైరల్

వరదలు, కొండచరియల వల్ల 24 మంది మృతి, పలువురు గల్లంతు

హిమపాతంలో చిక్కుకుని మరో ఇద్దరు మృతి, 10 మంది గల్లంతు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28 (సింగిడి)

నేపాల్‌లో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ముస్తాంగ్ జిల్లాలో ఒక భారీ పర్వత భాగం కొద్ది సెకన్ల వ్యవధిలోనే కుప్పకూలి నదిలో కలిసిపోయిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ భయానక దృశ్యాలు ఆ దేశంలో నెలకొన్న విపత్కర పరిస్థితులకు అద్దం పడుతున్నాయి. ముస్తాంగ్ జిల్లాలోని లేటే సమీపంలో ఒక భారీ పర్వత భాగం కేవలం ఆరు సెకన్ల వ్యవధిలోనే కాళీ గండకి నదిలోకి జారిపడింది. చార్‌ధామ్ యాత్రికులు చిత్రీకరించిన ఈ వీడియోలో, కొండచరియలు వేగంగా కిందికి దూసుకురావడంతో స్థానికులు భయాందోళనలతో కేకలు వేయడం వినిపిస్తోంది. ఈ ఘటన కారణంగా నదీ ప్రవాహానికి తాత్కాలికంగా ఆటంకం ఏర్పడింది. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న మరో వీడియోలో, కొండచరియలు విరిగిపడటంతో చెట్లతో పాటు ఒక ఇల్లు కూడా లోయలోకి కొట్టుకుపోయింది. 'ఘర్ గయా సక్యో (ఇల్లు పోయింది) అంటూ గ్రామస్థులు భయాందోళనలతో హాహాకారాలు చేయడం, ఒక మహిళ రోదిస్తున్న దృశ్యాలు చూసేవారిని కలచివేస్తున్నాయి. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదలు, కొండచరియల విరిగిపడిన ఘటనల్లో ఇప్పటివరకు 24 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 14 మంది గల్లంతయ్యారు. ప్రతికూల వాతావరణం కారణంగా పలు జిల్లాల్లో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. మరోవైపు, మనాంగ్ జిల్లాలోని హిమ్లుంగ్ హిమాల్ బేస్ క్యాంప్ వద్ద సంభవించిన హిమపాతంలో ఇద్దరు మరణించగా, మరో 10 మంది ఆచూకీ లభ్యం కాలేదు. నెల రోజుల క్రితం సంభవించిన భోటేకోశీ వరదల విషాదం నుంచి కోలుకోకముందే నేపాల్‌ను మరో విపత్తు చుట్టుముట్టడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

నార్త్ వర్సెస్ సౌత్ కాదు...
గుజరాత్ వర్సెస్ దేశం

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) పేరుతో కేంద్ర ప్రభుత్వం పెద్ద కుట్రకు పాల్పడుతోందని రేవంత్ ఆరోపించారు. ఈ ప్రక్రియ ద్వారా పేదలు, ప్రతిపక్ష మద్దతుదారుల ఓట్లను తొలగిస్తున్నారని, ఇప్పటికే దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను తొలగించారని, భవిష్యత్తులో మరిన్ని ఓట్లు తొలగించే ప్రణాళికతో ఉన్నారని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్ గో బ్యాక్' ఉద్యమం రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్‌ను కేంద్రం తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని దుయ్యబట్టారు.

రెండుసార్లు కాంగ్రెస్ అభ్యర్థులపై గెలిచా

తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్న రేవంత్ రెడ్డి, ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపై రెండుసార్లు గెలిచానని, అయితే నాటి ప్రభుత్వంతో పోరాడేందుకు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీలో చేరానని తెలిపారు. 2014 తర్వాత తెలంగాణలో పోరాటం ప్రధానంగా కేసీఆర్‌కు, తనకు మధ్యనే జరిగిందని, తాను అసెంబ్లీలో కంటే జైలులోనే ఎక్కువ సమయం గడపాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు. 2017లో రాహుల్ గాంధీని కలిసిన తర్వాత కాంగ్రెస్‌లో చేరానని, ఆయనే తన నాయకుడని నిర్ణయించుకున్నానని చెప్పారు. రాహుల్ గాంధీకి వ్యక్తిగత ఎజెండా లేదని, ఆయన దేశ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తారని కొనియాడారు. తెలంగాణ రాజకీయాల్లో బీజేపీకి పెద్దగా ప్రాధాన్యం లేదని, రాష్ట్రంలో కాంగ్రెస్‌దే ఏకపక్ష ఆధిపత్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

ఫార్ములా-ఈ కేసులో కీలక పరిణామం

ఈ మేరకు అనిశా న్యాయస్థానం హైదరాబాద్ రీజినల్ పాస్‌పోర్టు కార్యాలయాన్ని(ఆర్పీవో) ఆదేశిస్తూ లేఖ రాసింది. కేటీఆర్‌తోపాటు మిగతా వారి పాస్‌పోర్టు ఇంపౌండ్ చేసే పక్షంలో ఫార్ములా-ఈ కేసు మరోమారు చర్చనీయాంశంగా మారనుంది. గత భారాస ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా-ఈ రేసులో అక్రమాలు జరిగాయని, నిబంధనలకు విరుద్ధంగా రూ.55 కోట్ల ప్రభుత్వ నిధులు బదిలీ అయ్యాయన్న ఆరోపణలపై కాంగ్రెస్ ప్రభుత్వం అనిశా విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. దర్యాప్తులో భాగంగా అధికారులు అప్పటి పురపాలకశాఖ మంత్రి కేటీఆర్‌తోపాటు ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించిన అర్వింద్‌కుమార్, అప్పటి హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరరావు, ఫార్ములా-ఈ ఆపరేషన్స్(ఎఫ్ఈవో) ప్రతినిధి అల్బెర్టో లోంగోతోలపై 2024 డిసెంబరులో కేసు నమోదు చేసింది. దీనికి సంబంధించి నిందితులు అందరినీ విచారించిన అధికారులు వారి వాంగ్మూలం నమోదు చేయడంతోపాటు అభియోగపత్రాలు కూడా దాఖలు చేశారు. న్యాయస్థానంలో కేసు విచారణ కొనసాగుతోంది. ఇప్పుడు ఐదుగురు నిందితుల్లో నలుగురి పాస్‌పోర్టులు ఇంపౌండ్ చేయాలంటూ అనిశా న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఐదో నిందితుడు విదేశీయుడు కావడంతో అతని పాస్‌పోర్టు జప్తు చేసే అధికారం ఇక్కడి అధికారులకు లేదు. ఏదైనా నేరం నమోదైనప్పుడు నిందితులు విదేశాలకు వెళ్లకుండా అడ్డుకునేందుకు వారి పాస్‌పోర్టులను తాత్కాలికంగా జప్తు చేయిస్తారు. ఇలా జప్తు చేసే అధికారం ఆర్పీవోకు మాత్రమే ఉంటుంది. దర్యాప్తు అధికారులు తమ వద్ద నమోదైన కేసు, అందులో నిందితుల వివరాలు, పాస్‌పోర్టు జప్తు చేయాల్సిన అవసరాన్ని వివరిస్తూ స్వయంగా ఆర్పీవోకు లేఖ రాయొచ్చు. లేదా దర్యాప్తు సంస్థ చేసిన అభ్యర్థన మేరకు న్యాయస్థానమైనా ఆర్పీవోకు ఆదేశాలు జారీ చేస్తూ లేఖ రాస్తుంది. మాజీ మంత్రి, ఐఏఎస్ అధికారి నిందితులుగా ఉన్న ఈ కేసు పరిధి దృష్ట్యా అనిశా న్యాయస్థానం ద్వారా ఆర్పీవోకు లేఖ పంపారు. దీనిపై ఆర్పీవో తదుపరి చర్యలు తీసుకోనున్నారు.



ఓటుకు నోటు కేసులో
రేవంత్ రెడ్డికి ఊరట

రూ. 50 లక్షల ఈడీ అటాచ్‌మెంట్‌ను రద్దు చేసిన అప్పిలేట్ ట్రైబ్యునల్

డబ్బు ఏసీబీ అధీనంలో ఉన్నందున జప్తు చెల్లదని తీర్పు

రేవంత్ రెడ్డి సహా మరో ముగ్గురికి అనుకూలంగా ఉత్తర్వులు

హైదరాబాద్, సెప్టెంబర్ 28 (సింగిడి)

2015 నాటి సంచలనాత్మక 'ఓటుకు నోటు' కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భారీ ఊరట లభించింది. ఈ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జారీ చేసిన రూ. 50 లక్షల ఆస్తుల జప్తు (అటాచ్‌మెంట్) ఉత్తర్వులను అప్పిలేట్ ట్రైబ్యునల్ రద్దు చేసింది. రేవంత్ రెడ్డితో పాటు ఈ కేసులోని ఇతర నిందితులకు కూడా అనుకూలంగా ఈ తీర్పు వెలువడింది. జస్టిస్ మునీశ్వర్ నాథ్ భండారీ నేతృత్వంలోని ధర్మాసనం ఈ నెల 14న ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. కేసులో స్వాధీనం చేసుకున్న రూ. 50 లక్షల నగదును ఇప్పటికే అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) సీజ్ చేసి, ట్రయల్ కోర్టులో జమ చేసిందని పిటిషనర్లు తమ వాదనలు వినిపించారు. ఈ వాదనలతో ఏకీభవించిన ట్రైబ్యునల్, వివాదాస్పద నగదు ఇప్పటికే కోర్టు అధీనంలో ఉన్నప్పుడు, దానికి సమానమైన మరో మొత్తాన్ని మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద జప్తు చేయడం చెల్లదని స్పష్టం చేసింది. నిందితులు ఆ ఆస్తులను బదిలీ చేసే అవకాశం లేనందున ఈడీ అటాచ్‌మెంట్ అవసరం లేదని ధర్మాసనం పేర్కొంది. 2015లో రేవంత్ రెడ్డి టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో, ఎమ్మెల్సీ ఎన్నికల వేళ ఈ కేసు నమోదైంది. నామినేటెడ్ ఎమ్మెల్యే ఎల్విస్ స్టీఫెన్‌సన్‌కు రూ. 5 కోట్ల ఒప్పందంలో భాగంగా రూ. 50 లక్షల అడ్వాన్స్ ఇవ్వజూపారనే ఆరోపణలపై ఈ కేసు నమోదైంది. ఆ రూ.50 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ తెలిపింది. ఈ ఏసీబీ కేసును ఆధారంగా చేసుకునే ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసి ఆస్తులను అటాచ్ చేసింది. ఈడీ అటాచ్‌మెంట్‌ను ఖరారు చేస్తూ 2022లో వెలువడిన ఉత్తర్వులను సవాలు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, వేం కృష్ణ కీర్తన్, రుద్ర శివకుమార్, ఉదయ్ సింహా, బిషప్ హ్యారీ సెబాస్టియన్ అప్పిలేట్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ అనంతరం తాజాగా వారికి అనుకూలంగా తీర్పు వెలువడింది.

టీజీపీఎస్సీ పలు ఉద్యోగ పరీక్షల
షెడ్యూల్ విడుదల

లక్షలాది మంది అభ్యర్థులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పలు కీలక పోస్టులకు సంబంధించిన పరీక్షల తేదీలను టీజీపీఎస్సీ ప్రకటించింది. విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) పరిధిలోని అసిస్టెంట్ సైంటిస్ట్ పోస్టులకు అక్టోబర్ 24న, అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టులకు అక్టోబర్ 26న పరీక్షలు నిర్వహించనున్నారు. అదేవిధంగా, ఆర్ అండ్ బీ శాఖలోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) పోస్టులకు నవంబర్ 6, 7 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. పాఠశాల విద్యాశాఖకు చెందిన డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ (డీఈవో), గెజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్-1 పోస్టుల భర్తీకి నవంబర్ 12, 13 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయని టీజీపీఎస్సీ వెల్లడించింది. ఈ షెడ్యూల్ విడుదలవడంతో అభ్యర్థులు తమ ప్రిపరేషన్‌ను వేగవంతం చేసేందుకు సిద్ధమవుతున్నారు. పూర్తి వివరాల కోసం అభ్యర్థులు టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు సూచించారు.

దేవుళ్లను కూడా విభజిస్తారా?

రేవంత్‌పై బండి సంజయ్ ఫైర్..

హైదరాబాద్, సెప్టెంబర్ 28 (సింగిడి)



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దేవుళ్లను కూడా విభజించే నీచమైన ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. రాముడు, శివుడి మధ్య రాజకీయ విభజన రేఖలు గీస్తూ, ఉత్తర, దక్షిణ భారత దేవుళ్లుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో దుయ్యబట్టారు. "కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు దేవుళ్ల మధ్య కూడా విభేదాలు సృష్టిస్తూ కొత్త హోలాహలాన్ని తయారు చేస్తోంది" అని బండి సంజయ్ విమర్శించారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ, దక్షిణ అయోధ్యగా పిలవబడే భద్రాచలం ఉన్న తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డికి ఈ విషయం తెలియదా అని ప్రశ్నించారు. "మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న మహబూబ్‌నగర్‌లోనే హరిహర క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన మన్యంకొండ ఉంది. శివుడు, విష్ణువుల ఐక్యతకు ప్రతీక అయిన ఆ క్షేత్రం గురించి మీకు తెలియదా?" అని నిలదీశారు.
ప్రధాని నరేంద్ర మోదీ కాశీ విశ్వనాథుడైన శివుడికి ప్రాతినిధ్యం వహిస్తున్నారని, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న మొట్టమొదటి ప్రధాని కూడా ఆయనేనని బండి సంజయ్ గుర్తుచేశారు. "ఎన్నికల సమయంలో దేవుళ్లపై ప్రమాణాలు చేసి ఓట్లు అడిగిన మీరు,

ఆర్‌టీసీ బస్ భవన్‌లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28(సింగిడి): టీజీఎస్ ఆర్‌టీసీ బస్ భవన్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ కారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిహెచ్. వెంకన్న బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈడీ వెంకన్న మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, ప్రజా హక్కులు, సామాజిక న్యాయం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాంతం చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగాలు, చూపిన మార్గం భావితరాలకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. బాపూజీ ఆశయాలను ఆచరణలో ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏ విజయపుష్ప, ఎస్ఎల్ఓ కిరణ్, డిప్యూటీ సీపీఎం శిరీష, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.

కొండాపూర్ మండల ఎంఆర్‌పీఎస్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

అక్టోబర్ 07న అమరావతిలో జరిగే జాతీయ సదస్సును విజయవంతం చేద్దాం

ఎంఆర్‌పీఎస్ జిల్లా ఇంచార్జ్ రామారపు శ్రీనివాస్



సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 28(సింగిడి): గౌరవ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పీఎస్) నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొండాపూర్ మండలంలో జరిగిన సమావేశానికి మండల్ ఇంచార్జ్ దేవరంపల్లి అశోక్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఆర్‌పీఎస్ జిల్లా ఇంచార్జ్ రామారపు శ్రీనివాస్ మాదిగ, జిల్లా అధ్యక్షులు బుచ్చంద్ర మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల హక్కుల సాధన కోసం ఎంఆర్‌పీఎస్ ఉద్యమాన్ని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 07న అమరావతిలో జరిగే ఎంఆర్‌పీఎస్ జాతీయ సదస్సును విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కొండాపూర్ మండలంలోని ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లాలని కోరారు.

రామరపు శ్రీనివాస్ మాదిగ..

మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ మాదిగల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని అన్నారు. బుచ్చంద్ర మాదిగ మాట్లాడుతూ.. మండలంలో ఎంఆర్‌పీఎస్‌ను మరింత బలోపేతం చేయాలని, జాతీయ సదస్సును విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. దేవరంపల్లి అశోక్ మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఎంఆర్‌పీఎస్ కార్యక్రమాలను గ్రామస్థాయికి తీసుకెళ్లాలని అన్నారు. అమరావతి జాతీయ సదస్సుకు కొండాపూర్ మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లాలని పిలుపునిచ్చారు.

ఎం ఆర్ పి ఎస్ నూతన కమిటీ:

అధ్యక్షులుగా ఎర్రోళ్ల సిమోన్, ఉపాధ్యక్షులుగా గౌడిచర్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా గారకుర్తి ప్రవీణ్, సహాయ కార్యదర్శులుగా సూర్యాపేట రాజు, లక్ష్మారెడ్డిగూడెం సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జార్జ్, శాంతయ్య, దేవిడ్, రమేష్, మాణిక్యం, రాజు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల అభివృద్ధి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ కృషి

పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి సత్యనారాయణ

సిద్దిపేట ప్రతినిధి సెప్టెంబర్ 28(సింగిడి): కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత కార్మికుల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారు పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి సత్యనారాయణ అన్నారు. సిద్దిపేట జిల్లాకేంద్రంలోని పద్మశాలి చేనేత కార్మిక సంఘం కార్యాలయంలో ఆచార్యకొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘం నాయకులు డాక్టర్ భూదయ్యతో కలిసి సత్యనారాయణ మాట్లాడుతూ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ప్రభుత్వం నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం లక్ష్మణ్ బాపూజీ ఎంతో పోరాటం చేశారని. కానీ ఆయన అనుకున్న ఆశయాలు నేటికీ సాధ్యం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ తిండికి కూడా లేని స్థితిలో ఎంతోమంది చేనేత కార్మికులు బతుకు జీవనం సాగిస్తున్నారని వారి అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలు అమలుపరచాలని కోరారు. అర్హులైన చేనేత కార్మికులందరికీ పెన్షన్లు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి చేనేత కార్మిక సంఘం నాయకులు విట్టలయ్య, విష్ణు పాల్గొన్నారు.

అయ్యప్ప కాలనీలో వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ మేయర్ మేకల కావ్య



జవహర్ నగర్, సెప్టెంబర్ 28(సింగిడి): అంబేద్కర్‌నగర్‌లోని అయ్యప్ప కాలనీలో శ్రీ సిద్ధి వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. జవహర్‌నగర్ తొలి మాజీ మేయర్ మేకల కావ్య ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. లడ్డూ వేలంలో కాలనీ వాసి రాజలింగం రూ. 12,001లకు వినాయక స్వామి లడ్డును దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మురాజుల వెంకటేష్, జి. సునీల్, పి. సిద్దులు, రాజయ్య, పి. అశోక్, నరేందర్, రాజేష్, శివరాజ్, శివ, సు. బాలసాయి, ఎ. మల్లయ్య, ఎం. పవన్, జి. నాగరాజ్, రాకేష్, ఉపేందర్ వెంకటేష్, ఎం. కవిత, జి. కళ్యాణి, సునీత, ఎం. గీత, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



మల్కాజిగిరి, సెప్టెంబర్ 28(సింగిడి): ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గం పద్మశాలి సంఘం అధ్యక్షులు పిట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్, శ్రీరామ్, మధులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన తెలంగాణ రాష్టానికి చేసిన సేవలను కొనియాడారు. సంఘ సేవలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిడి బాలచందర్ గౌడ్, ఉడుత నవీన్, బత్తిని నరసింహ గౌడ్, నాగరాజు, ఇరుక్కుల శ్రీనివాస్ నేత, మోహన్ రావు కురుమ, పిట్టల నాగరాజు, పిట్టల భాస్కర్, పిట్టల అశోక్, కిరణ్, రాజేందర్, దశరథ్, బాలరాజ్, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మంచి సమాజాన్ని నిర్మించేది గురువులే..

- కార్పొరేట్ వారితో చిన్న వ్యాపారస్తులకు ఇబ్బందులు
- ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే
- మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు





సిద్దిపేట ప్రతినిధి సెప్టెంబర్ 28(సింగిడి): ర్యాంకులు, మార్కులే కాకుండా విద్యార్థులకు సమాజం పట్ల మంచి బాధ్యతలు నేర్పించాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రవేట్ గార్డెన్‌లో తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ అసోసి యేషన్ (టిపిఎస్ఏ) ఆధ్వర్యంలో జరిగిన గురుపూ జోత్సవంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు మెగా డీఎస్సీ అని చెప్పి ఎన్నికల తర్వాత దగా డీఎస్సీ చేశాడన్నారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక మొదటి సంవత్సరమే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కేవలం 16 వేల ఉద్యోగాలు ఇచ్చి చేతులు దులుపు కున్నారన్నారు. జాబ్ క్యాలెండర్ అని దాన్ని జాబ్ లెస్ క్యాలెండర్ గా మార్చారన్నారు. మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ పై అసెంబ్లీలో గళంఎత్తుతానని స్పష్టం చేశారు. కార్పొరేట్ స్థాయి విద్యాలయాలు, వ్యాపారస్తులతో చిన్న స్థాయి వారికి ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయాన్నారు. కార్పొరేట్ విద్యాలయాలు రావడంతో ప్రైవేట్ స్కూల్స్ వారు భయాందోళన గురై ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రైవేట్ స్కూల్ పరిస్థితి చాలా కష్టంగా మారిందన్నారు. సమాజంలో ఉపాధ్యా యుల బాధ్యత ఎంతో కీలకమన్నారు. మనం ఏ ఉన్నత స్థాయి పదవుల్లో ఉన్న ఉపాధ్యాయులు ఇచ్చిన విద్యాబుద్ధులతోనే ఈ స్థాయిలో నిలుస్తామన్నారు. మంచి సమాజ నిర్మాణం గురువులతోనే సాధ్యమవు తుందన్నారు. దేశానికి మంచి పౌరులను అందించేది ఉపాధ్యాయులేనని ఉపాధ్యాయులను సైతం గౌరవించే బాధ్యత ప్రతి ఒక్కరికి ఉంటుందన్నారు. మహిళా ఉపాధ్యాయుల బాధ్యత చాలా గొప్పదని ఒకవైపు ఇంటి బాధ్యతలు చూసుకుంటూ మరోవైపు విద్యార్థులను సొంత పిల్లల చూసుకుంటూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లు వాడకం తగ్గించి పుస్తక పఠనం చేపడితే మంచి జీవిత పాఠాలు నేర్చుకోవచ్చన్నారు. విద్యార్థులకు పుస్తక పఠనం నేర్పిస్తే సమాజం గురించి ఎంతో తెలుస్తుందన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు చిన్నప్పటినుండి తెలియజేయాలన్నారు. . ప్రతిఒక్కరూ వచ్చిన మంచి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆనందంగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, నాయకులు రాజనర్సు, సాయిరాం, టీపీఎస్సీ అధ్యక్షులు భగవాన్ రెడ్డి, అసోసియేషన్ ప్రతినిధులు రజనీకాంత్ రెడ్డి, రమేష్, సంపత్ కుమార్, సంతోష్, హనుమంత రెడ్డి, సురేందర్ రెడ్డి, సంతు, లింగం, శ్రీనివాస్ తదితరులున్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు ఆదర్శనీయం

సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 28(సింగిడి): తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను సంగారెడ్డి లోని ఫ్రూట్ రీసెర్చ్ స్టేషన్ (ఎఫ్ఆర్ఎస్) వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, శాసనసభ్యులు చింతా ప్రభాకర్ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. సమాజంలోని అణగారిన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. బాపూజీ చూపిన సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాసేవ మార్గాలను నేటి తరాలు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సమాజంలోని అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కారునిర్వహణకు అధ్యక్షులు ప్రభు గౌడ్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన బాపూజీ మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలన్నారు. ఆయన చూపిన మార్గం ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, ఇది సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ పాటిల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోకుల్ కృష్ణ, నాయకులు సుధాకర్ అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



గొప్ప గాంధేయవాధి కొండా లక్ష్మణ్ బాపూజీ..

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



రామచంద్రాపురం, సెప్టెంబర్ 28(సింగిడి): తొలి, మలి దశ ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప గాంధేయవాది కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా పద్మశాలి సంఘం పటాన్చెరు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యేజిఎంఆర్ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మూడు తరాలపాటు అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. జాతికి వారు చేసిన సేవలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో పటాన్చెరులో ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన అదృష్టం తనకు దక్కిందన్నారు. బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, రామచంద్రారెడ్డి, వంగరి అశోక్, కంకర శేనయ్య, వెంకటేష్, శంకర్, పద్మశాలి సంఘం ప్రతినిధులు రఘురాములు, ధర్మచంద్, పశుపతి, గీతా వెంకట్, మధు, లక్ష్మణ్, కృష్ణ, వర ప్రసాద్, రాములు, జగదీష్, లక్ష్మణ్, నాగరాజు, సతీష్, విజయ్, పట్టణ నాయకులు, కార్యకర్తలు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

లంబోదరుడి లడ్డూకు లక్షల విలువ!

- రూ. 2.40 లక్షలు పలికిన గణనాథుడి ప్రసాదం
- వరుసగా ఆరోసారి సుజయ్ కైవసం



రామచంద్రాపురం, సెప్టెంబర్ 28(సింగిడి): రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో గత తొమ్మిది రోజులుగా అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో జరిగిన వినాయక నవరాత్రి మహోత్సవాలు అత్యంత ఘనంగా ముగిశాయి. ముగింపు వేడుకల సందర్భంగా నిర్వహించిన గణనాథుని లడ్డూ ప్రసాదం వేలంపాట స్థానికంగా తీవ్ర ఉత్కంఠను, ఆధ్యాత్మిక ఆసక్తిని రేకెత్తించింది. కాలనీవాసులు, భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చిన ఈ వేలంపాటలో స్థానిక మల్లికార్జున్ నగర్ కాలనీకి చెందిన సుజయ్ గట్టిపోటీ నడుమ అత్యధికంగా రూ. 2.40 లక్షలు పాడి లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. గత ఐదేళ్లుగా ఆయనే లడ్డూను గెలుచుకుంటూ వస్తుండగా, ఈ ఏడాదితో కలిపి వరుసగా ఆరోసారి దక్కించుకోవడం విశేషం. ఈ సందర్భంగా నిర్వాహకులు, స్థానిక ప్రముఖులు సుజయ్‌ను ఘనంగా సత్కరించి, మంగళవాయిద్యాల నడుమ లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించిన అనంతరం లడ్డూ వేలం ప్రారంభమైంది. పలువురు భక్తులు ఉత్సాహంగా వేలంలో పాల్గొనడంతో పోటీ రసవత్తరంగా సాగింది. చివరకు సుజయ్ రూ. 2.40 లక్షలకు వేలం ఖరారు చేయడంతో ప్రాంగణమంతా 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో మార్మోగి పోయింది. లడ్డూను శిరస్సున ధరించిన సుజయ్‌కు కాలనీవాసులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సుజయ్ మాట్లాడుతూ లడ్డూ ప్రసాదాన్ని వరుసగా ఆరోసారి దక్కించుకోవడం నా పూర్వజన్మ సుకృతం, ఎంతో ఆనందంగా ఉంది. ఎప్పుడైతే మొదటిసారి ఈ ప్రసాదాన్ని ఇంటికి తీసుకెళ్లానో, అప్పటినుంచి మా కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరిశాయి, వ్యాపారంలో దినదినాభివృద్ధి లభించింది. గణనాథుడి దివ్య ఆశీస్సులే మమ్మల్ని నడిపిస్తున్నాయి. అందుకే ఎంత ఖర్చయినా సరే, ఏటా స్వామివారి లడ్డూ వేలంలో పాల్గొని దక్కించుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నాను. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కొలన్ హన్మంత్ రెడ్డి





కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28(సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి 283 డివిజన్ గిరి నగర్ పరిధిలోని ఇందిరాగాంధీ నగర్, సౌభాగ్య నగర్, ఆదర్శ్ నగర్ ప్రాంతాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇందిరాగాంధీ నగర్‌లో 40 లక్షల అంచనా వ్యయంతో మంజూరైన సీసీ రోడ్ల పనులను పరిశీలించి, పనుల పురోగతిని పర్యవేక్షించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. అనంతరం సౌభాగ్య నగర్‌లో కల్వర్టు పనులను పరిశీలించారు. అలాగే ఆదర్శ్ నగర్‌లో పాత సీసీ రోడ్లు, మరమ్మతులు అవసరమైన రోడ్లు, కొత్త సీసీ రోడ్ల పనులను పరిశీలించారు. స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపట్టేందుకు కృషి చేస్తామని కొలను హనుమంత రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు బయ్యని శివ కుమార్, డివిజన్ అధ్యక్షులు కనకరావు, జలీల్ ఖాన్, సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ జైరామ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హన్మిరెడ్డి, తైలం శ్రీనివాస్, అజర్ (మైనారిటీ ప్రెసిడెంట్), శ్యామ్ (ఎస్సీ సెల్ ప్రెసిడెంట్), ప్రకాష్, చారి, మల్లారెడ్డి, మాధవి రాణి, చంద్రయ్య, చిన్నమ్మ, లక్ష్మిరెడ్డి, కె. లక్ష్మి, వరలక్ష్మి, నీలా గుప్తా, తదితరులు పాల్గొన్నారు. ఆదర్శ్ నగర్‌కు చెందిన సాంబశివరావు, సురేందర్, నాయుడు, వరలక్ష్మి, జయప్రదా రెడ్డి, రాజకుమారి, సుమిత్ర నగర్‌కు చెందిన చంద్రయ్య, శ్రీనివాస్, బ్రహ్మానందం, వెంకటేష్, సౌభాగ్య నగర్‌కు చెందిన రవీందర్ గుప్తా, సురేందర్ రెడ్డి, అఫ్సర్ ఖాన్, అమ్జద్, సమీ, షేర్ ఖాన్ తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

నాణ్యమైన ప్రభుత్వ విద్య.. ప్రతి కుటుంబం హక్కు

- మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి
- ఫీజుల భారాన్ని తగ్గించాలి.. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి
- గబ్బిలాల పేటలో ప్రభుత్వ స్కూలు నిర్మించాలి



జవహర్ నగర్, సెప్టెంబర్ 28(సింగిడి): జవహర్ నగర్ పరిధిలోని గబ్బిలాల పేటలో తెలంగాణ పీపుల్స్ ప్రంట్ ఆధ్వర్యంలో గబ్బిలాల పేట స్కూల్ నిర్మాణంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి మాట్లాడుతూ తెలంగాణలో తీవ్ర సంక్షోభంలో ఉన్న విద్యా వ్యవస్థను రక్షించు కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలంగాణ పీపుల్స్ ప్రంట్ (టీపీఫ్) డిమాండ్ చేస్తుందని. అనియంత్రిత ప్రైవేట్ పాఠశాలల ఫీజులు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత వల్ల దాదాపు 40 లక్షల కుటుంబాలు ఆర్థిక భారాన్ని మోస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 63% మంది విద్యార్థులు ప్రైవేట్, 37% మంది మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని మురళి పేర్కొన్నారు . ఉపాధ్యాయుల కొరత, వసతులు లేకపోవడం వల్ల 2,245 పాఠశాలలు మూతపడగా, 5,001 పాఠశాలలు ఒకే ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయని యూడిఐ ఎస్ఇ గణాంకాలను ఉటంకించిందని తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్ బోస్ సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ తెలంగాణ పీపుల్స్ ప్రింట్ ప్రభుత్వ పాఠశాల సాధన కోసం చేస్తున్న పోరాటంలో భాగంగా సిపిఐ పార్టీ భాగస్వామ్యం అవుతుందని సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని తెలిపారు. టీపీఫ్ ప్రధాన డిమాండ్లు ఫీజుల నియంత్రణ చట్టం ఆకునూరి మురళి నేతృత్వంలోని విద్యా కమిషన్ సిఫార్సుల మేరకు ప్రైవేట్ పాఠశాలల ఫీజులను పర్యవేక్షించేందుకు స్వతంత్ర చట్టబద్ధమైన కమిటీని ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం: 'తెలంగాణ పబ్లిక్ స్కూల్స్' నమూనా ద్వారా ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి. 18% బడ్జెట్ కేటాయింపు: రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో విద్యా రంగానికి కనీసం 18% నిధులు కేటాయించేలా చట్టపరమైన హామీ ఇవ్వాలి. విద్య వ్యాపార వస్తువు కాదని, ప్రతి బిడ్డ హక్కు అని పేర్కొంటూ.. ఈ డిమాండ్ల సాధనకు ప్రజలతో కలసి బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తామని టీపీఫ్ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో మాజీ ఐఏఎస్ ఎంవీ రెడ్డి, మాజీ ఐఏఎస్ ఎం చంపాలాల్, సృజన యాదవ్, షేక్షావలి, సిపిఐ, సిపిఎం నాయకులు గబ్బిలాల పేట కాలనీ ప్రజలు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర సమరయోధుడు... లక్ష్మణ్ బాపూజీ

- నివాళులర్పించిన డాక్టర్ యాదగిరి

జవహర్ నగర్, సెప్టెంబర్ 28(సింగిడి): జవహర్ నగర్, అంబేద్కర్ నగర్ ప్రాంతంలో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి డాక్టర్ యాదగిరి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ యాదగిరి మాట్లాడుతూ... "స్వాతంత్ర్య సమరయోధుడు, సాయుధ పోరాట స్ఫూర్తి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు దిక్సూచిగా నిలిచిన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి త్యాగం, స్థైర్యం చిరస్మరణీయం. ఆయన ప్రజాసేవకు, పోరాటాలకు గుర్తుగా ప్రభుత్వం 'శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం' ఏర్పాటు చేయడం ఆయనకు లభించిన తగిన గౌరవానికి నిదర్శనం" అని అన్నారు. పోరాట స్ఫూర్తికి, ప్రజాసేవా నిబద్ధతకు ప్రతీకగా నిలిచి, భావితరాలకు మార్గదర్శకంగా నిలిచిన ఆ మహనీయుని బాటలో నేటి యువత నడవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమం లో వెంకన్న, చంద్రమౌళి, శ్రీధర్, కటికం శ్రీనివాస్, మల్లేష్, శ్రీధర్, పవన్,భాను, కుమార్, వెంకటేష్,సీత



కాళిదాసు, తదితరులు పాల్గొన్నారు.

ఎడిటోరియల్

Editorial

గుండె ఆరోగ్యం కోసం ఉత్తమ జీవనశైలి పాటిద్దాం!

(29 సెప్టెంబర్ "ప్రపంచ గుండె దినం" సందర్భంగా)

శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాల్లో గుండె ముందు వరుసలో ఉంటుంది. గుండె సంబంధ వ్యాధులను హృదయ నాళ వ్యాధులు (కార్డియోవాస్కులార్ డిసీజెస్) గా కూడా పిలవ డం జరుగుతుంది. గుండె సంబంధ వ్యాధులను నిసడయంత్రణకు స్వల్ప జీవనశైలి మార్పులు చేసుకోవలసి ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా సాలీనా దాదాపు 18 మిలియన్ల ప్రజలు గుండె జబ్బుల బారిన పడడం, ప్రపంచ మొత్తం మరణాల్లో 31 శాతం గుండె జబ్బుల కారణంగా (గుండె పోటు, హార్ట్ స్ట్రోక్, హార్ట్ ఫెయిల్యూర్) నమోదు అవుతున్నాయి. ప్రపంచ స్థాయిలో ప్రతి లక్ష మందిలో 235 మంది గుండె జబ్బులతో మరణించగా, భారత్‌లో మాత్రం 272 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. పాశ్చాత్య దేశాల్లో సీనియర్ సిటిజెన్స్ 23 శాతం మంది గుండె జబ్బులతో ప్రాణాలు కోల్పోతుండగా, భారత్‌లో 52 శాతం మంది తుది శ్వాస విడుస్తున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలు, మహారాష్ట్ర, కర్నాటక, గుజరాత్ రాష్ట్రాల్లో జాతీయ సగటు కన్న అధికంగా గుండె జబ్బు కారణ మరణాలు సంభవించడం విచారకరం. గుండె జబ్బులు అల్పాదాయ, మధ్యాదాయ వర్గాల్లోనే అధికంగా కనిపిస్తున్నాయి. నేటి డిజిటల్ యుగంలో వయసు మళ్లిన వారిలో మాత్రమే కాకుండా యువతలో కూడా గుండె సంబంధ వ్యాధులు పెరుగుతు న్నాయి. తీసుకునే అనారోగ్యకరమైన ఆహారం, శారీరక శ్రమ కొరవడడం, అధిన ఒత్తిడికి గురి కావడం, నిద్రలేమి రుగ్మతలు, అతిగా ఆల్కహాల్ సేవనం, ధూమపాన దురలవాటు, పర్యావరణ కాలుష్యం లాంటి అలవాట్లతో హృదయ సంబంధ వ్యాధులు బయట పడుతున్నాయి.

ప్రపంచ గుండె దినం–2026 ఇతివృత్తం:

హృదయనాళ సంబంధ వ్యాధుల పట్ల అవగాహన, వ్యాధుల కట్టడికి తీసుకోవలసిన జీవనశైలి మార్పులు, గుండెను పరిరక్షించుదునే మార్గాల వివరణ లాంటివని చర్చించడానికి 2000 నుంచి ప్రతి ఏట 29 సెప్టెంబర్ రోజున "ప్రపంచ గుండె దినం (వరల్డ్ హార్ట్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ గుండె దినం–2026 నినాదంగా "ఆరోగ్యం కోసం కలిసి : సైన్స్ ఆధారంగా ఎదగడం (టుగెదర్ ఫర్ హెల్త్ : స్టాండ్ విత్ సైన్స్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం కొనసాగుతున్నది. హృదయనాళ సంబంధ వ్యాధుల నియంత్రణకు ప్రభుత్వాలు, ప్రజారోగ్య సిబ్బంది, పౌర సమాజం కలిసికట్టుగా చేయి చేయి కలిపి ముందడుగు వేయాల్సి ఉన్నది. మనం తీసుకునే అతి చిన్న జీవనశైలి మార్పు సహితం గుండెకు కొండంత రక్షణను ఇస్తుందని మరువరాదు. సానుకూల జీవనశైలి మార్పులతో ఆరోగ్య సౌభాగ్యం వర్థిల్లుతుంది. సులభంగా నియంత్రించగల గుండె జబ్బుల బారిన యువ పడడం సోచనీయం, కడు విచారకరం.

హృదయనాళ లేదా గుండె జబ్బులకు కారణాలు:

హృదయనాళ ఆరోగ్యానికి మనం పాటించే ఆధునిక ఆహార అలవాట్లు దోహదపడుతున్నా యి. అధిక ప్రమాదకర సంతృప్త కొవ్వులు, ఉప్పు, చక్కెర, శీతలపానీయాలు, ప్రా సెస్డ ప్యాకేజ్డ్ ఫుడ్స్, ఫాస్ట్ అండ జంక్ ఫుడ్స్, బేకరీ ఫుడ్స్, వేపుడు చేసిన చిరుతిండ్లు లాంటివి తీసుకోవడానికి అలవాటు పడిన వారిలో అధిక రక్తపోటు (బిపీ), మధుమేహం, స్థూలకాయం, కొలెస్టరాల్ స్థాయి పెరగడం లాంటి రుగ్మతలు కన్పిస్తాయి. నిత్యం శారీరక వ్యాయామానికి దూరంగా నిశ్చల జీవనశైలిని పాటిస్తే గుండె జబ్బుల సంభావ్యత పెరుగుతుంది. మన జీవనశైలిలో శారీరక వ్యాయామాన్ని జోడిస్తే బరువు అదుపు, కొలెస్ట రాల్ పరిమితుల్లో ఉండడం, హృదయ కండరాలు బలపడడం జరుగుతుంది. పొగ తాగడం అదుపు తప్పితే రక్తంలో ఆక్సీజన్ సరఫరా తగ్గడంతో పాటు ఆర్టరీస్‌లో కొవ్వు పెరుకుపోవ డంతో గుండె ఆరోగ్యం బలహీనపడుతుంది. పొర తాగడం అపరిమితంగా జరిగితే బిపీ పెరగడం, గుండె సవ్వడి గతి తప్పడం, హృదయ కండరాలు క్షీణించడం లాంటివి జరిగి గుండె పోటు వచ్చే అవకాశాలు పెంచడం, గుండె వైఫల్యం కూడా జరగవచ్చు. మానసిక ఒత్తిడి పెరిగితే హార్మోన్ల సమతుల్యత దెబ్బతిని బిపీ పెరుగుతుంది.

హృదయ ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవలసిన సమతుల పోషకాహారంలో తాజా పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలు, నట్స్, గింజలు, లెగ్యూమ్స్, చేపలు, తక్కువ కొనడవ్వు కలిగిన పాల ఉత్పత్తులు, ఆలివ్ ఆయిల్ లాంటివి మన జీవనశైలిలో భాగం కావాలి. ప్రతి ఏట ఒకసారి మన గుండె పరీక్షలను చేయించుకో వాలి. రోగం రాక ముందే నివారణ మార్గాలను పాటించాలి. మన గుండె ఆరోగ్యం మన చేతల్లోనే ఉందని తెలుసుకోవాలి. హృదయ సంబంధ వ్యాధుల పట్ల సాధారణ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి. మన గుండెను మన హృదయంలో పెట్టి భద్రంగా చూసుకోవాలి.

– కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

ఫాదర్ ఆఫ్ కెమటాలజీ
కొలచల సీతారామయ్య

కొలచల సీతారామయ్య (జూలై 15, 1899 – సెప్టెంబరు 29, 1977) ఆయిల్ టెక్నాలజీ పరిశోధక నిపుణులు. యంత్రాలు, వాహనాలలో యంత్ర భాగాల ఘర్షనను నిరోధించే కండెనలు (లూబ్రికెంట్స్) మీద పరిశోధనలు చేసి కెమటాలజీ (మోటారు ఆయిల్స్, కండెనలకు సంబంధించిన రసాయన శాస్త్రము) కు పునాది వేసిన రసాయన శాస్త్రవేత్త. ఆయనను ఫాదర్ ఆఫ్ కెమటాలజీ అంటారు.

ఆయన కృష్ణా జిల్లా లోని ఉయ్యూరు గ్రామంలో జన్మించారు. ఆయన జాతీయ భావాలు గల మధ్య తరగతి కుటుంబంలో జూలై 15 1899లో జన్మించారు. మదనపల్లె నేషనల్ కాలేజి (చిత్తూరు) రసాయన శాస్త్రాధ్యయనం చేశారు. 1921 లో మద్రాసు విశ్వ విద్యాలయం గ్రాడ్యుయేట్ స్కూల్ లో ప్రవేశించారు. 1924 జూన్ 10 వ తేదీన రసాయన శాస్త్రంలో ఆయనకు మాస్టర్స్ డిగ్రీ ప్రదానం జరిగింది. స్వాతంత్ర్యోద్యమం ముమ్మరంగా జరుగుతున్న కాలంలో ఆస్తినంతటినీ అమ్మివేసి అమెరికా వెళ్లారు. చికాగో యూనివర్శిటీకి వెళ్ళి ఆయిల్ టెక్నాలజీలో పరిశోధన చేశారు. అతి ప్రామాణికమైన సిద్ధాంత రూపకల్పన చేసి పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ అందుకున్నారు.

పెట్రోకెమికల్ రంగంలో ప్రైవేటు కంపెనీలో 1925 నుండి 1927 దాకా అమెరికాలో పనిచేశారు. ఆ కాలంలో న్యు హెవెన్ లో గల కంపెనీ ప్రయోగశాలకు ఆయన అధిపతిగా ఉండేవారు. అదే కాలంలో మెల్ విశ్వవిద్యాలయం నుండి డిగ్రీని పొందారు.



సానెబాల్స్ సంస్థలో పనిచేసిన కాలంలో లూబ్రికెంట్ ల నాణ్యతను పెంచే ఉత్పత్తులను కనుగొన్నారు. ఈ పరిశోధనల ఫలితాలన్నింటికి పేటెంట్ హక్కులు లభించిన ఖ్యాతి సీతారామయ్యకు దక్కింది.

1930 డిసెంబర్ 17 న కోలాచల సీతా రామయ్య సోవియట్ యోనియన్ రాజధాని మాస్కోనగరం చేశారు. అనతి కాలంలోనే భూ పరిశోధకునిగా ప్రసిద్ధి పొందిన ఒక విద్యావేత్త అయిన "గుచికిక్"తో పరిచయం యేర్పడింది. ఆయన రష్యా ప్రభుత్వ ఆయిల్ రీసెర్చి ఫౌండేషన్ డైరక్టరు. ఆ దేశంలోని వోల్గా ప్రాంతం నుంచి ఉరల్స్ ప్రాంతం వరకు గల భూగర్భంలో నూనె నిల్వలు అపరిమిత స్థాయిలో ఉన్నట్లు సీతా రామయ్యకు తెలుపుతూ పరిశోధనలలో తనకు సహకరించ వలసినదిగా పోత్సహించారు. సీతారామయ్యకు గల ఆయిల్ కెమికల్ సైన్సు రంగంలో ఉన్న పరిశోధనానుభవం, కృషి సాఫల్యతల గూర్చి తెలుసుకొన్న గుచికిక్ మరింత మద్దతునిచ్చి, దేశ పౌరసత్వాన్ని లభింపజేసి, ఆయిల్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్ లోని లూబ్రికెంట్స్ రీసెర్చి డివిజన్ కు డైరక్టరుగా నియమింప జేశారు. ఆ పరిణామం సీతారామయ్య పరిశోధనా జీవితాన్ని వ్యక్తిగత జీవితాన్ని సమూలంగా మార్చివేసింది. ఆయన పేరు "కాన్‌స్తాంతిన్ సెర్లియేవిచ్"గా రూపాంతరం చెందింది. రష్యనుగా మారి, జీవితంలో సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. సోవియట్ రష్యా దేశంలోని ఆయిల్ వనరులు ఉన్న ఆయిల్ రిఫైనరీస్ ఉన్న ప్రాంతాలలో క్షుణ్ణంగా పరిశీలించారు. ఆధునిక సాంకేతిక విధానాలను ప్రవేశపెట్టడానికి అధ్యయనాలు నిర్వహించి కృషిచేశారు. అనతి కాలంలోనే ఆ ప్రభుత్వ గుర్తింపు పొందారు. ఆటోమొబైల్, మోటార్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ లోని ఆయిల్ రీసెర్చి డివిజన్ కు హెడ్ గా నియమితులయ్యారు.

ణఖహీూవీ× అనే పేరుతో క్రొత్త పరికరాన్ని తయారు చేయడం. తర్వాత మీడియా సిద్ధాంతం ఆవిష్కరణ, తర్వాత కాలంలో సైన్స్ లో కొత్త అధ్యాయం ఆరంభమైంది.

కొంతకాలం గడిచిన తర్వాత దానికి కెమోటాలజి అనే ఒక ప్రత్యేకమైన పేరు వచ్చింది. రామయ్య పరిశోధనలతో లూబ్రికంట్ చరిత్రలో విప్లవమే వచ్చింది. అందుకే రామయ్య "కెమోటాలజీ పితామహుడు" అయ్యారు.

అన్నిరకాల శీతోష్ణస్థితిలో సమర్థవంతంగా పని చేసే ప్రత్యేక కిరోసిన్ ఇంధనాన్ని తయారు చేశారు. ఎటువంటి ప్రతికూల వాతావరణంలో నైనా యుద్ధ ట్యాంకులు నిలిచి పోకుండా ఉండేందుకు ఆయన కనుగొన్న ఇంధనం రెండవ ప్రపంచ యుద్ధంలో సోవియట్ మిత్రకూటమి విజయ పరంపరలో కీలకమైనది. టాంక్ యుద్ధాలలో విజయాలను అందుకునేలా చేసింది. అనతి కాలంలోనే ఆయన ప్రముఖ శాస్త్రవేత్తగా అఖండ కీర్తినార్జించడమే కాక ఆటోమొబైల్స్, మోటార్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ విభాగాధిపతిగా నియమింప బడ్డారు.

ఆయనకు సాహిత్యంలో కూడా ప్రవేశం ఉంది. ఏటుకూరి బలరామమూర్తి రాసిన "ఏ బ్రీఫ్ సర్వే ఆఫ్ ద హిస్టరీ ఆఫ్ ద పీపుల్ ఆఫ్ ఆంధ్ర" అనే పుస్తకాన్ని రామయ్య రష్యన్ భాషలోకి అనువదించారు. చాలా ఏళ్ళ అనంతరం 1963 లో ఏప్రిల్ 22 నుండి జూన్ 5 వరకు 42 రోజులు మాతృ దేశమైన భారత్ లో గడిపి తిరిగి రష్యా చేరుకున్నారు సీతా రామయ్య. తాను రష్యా కు, భారత దేశంకు చెందిన ఉమ్మడి పౌరుడిని అని చెప్పుకుని గర్వ పడేవారు. రష్యాలో ఆయనను ఆంధ్రా సీత రామయ్య అంటే... భారతదేశంలో ఆయన్ను రష్యా సీతా రామయ్య అనే వారు. తీవ్రమైన న్యుమో నియాతో బాధపడి 1977 సెప్టెంబర్ 29 న తన 78 వ ఏట మరణించారు.

రాము కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

అపర ధన్వంతరి దీవి గోపాలాచార్యులు

దీవి గోపాలాచార్యులు వర్ధంతి



వేదముల వలెనే ఆయుర్వేదం బ్రహ్మచే స్వయంగా తెలుసుకొనబడి, బ్రహ్మ నుండి దక్షప్రజాపతి, ఆయన నుండి అశ్వినీ దేవతలు, వారి నుండి ఇంద్రుడు ఆయుర్వేదమును నేర్చుకున్నారన్నది పురాణ వాక్యం. అనేక వ్యాధులను నయం చేయాలన్న సదుద్దేశంతో భరద్వాజ, ఆత్రేయ, కశ్యప, కాశ్యప, నిమి మొదలగు ఋషులు ఇంద్రుని వేడుకోగా, కాయ, బాల, గ్రహ, ఊర్ధ్వాంగ (శాలక్య), శల్య, దంష్ట్ర, జరా, వృష అను 8 విభాగాలతో కూడిన ఆయుర్వేదమును ఆ ఋషులకు ఇంద్రుడు ఉపదేశించగా , ఆ ఋషులు భూలోకమున శిష్యులకు ఉపదేశించారని, అగ్నివేశుడు మొదటిగా అగ్నివేశ తంత్రము అనే గ్రంథమును రచించగా, ఆయుర్వేద అవతరణ జరిగినట్లు కథనాలు.

"ఆయువిందతివేత్తివా ఆయుర్వేదః" అన్నది నానుడి. అంటే ఆయువును గూర్చిన విజ్ఞానం. ఇది భారత దేశంలో అతి పురాతనకాలం నుండి వాడుకలో ఉన్న వైద్యం. ఆధునిక వైద్యం కారణంగా, ఇది కొంచం వెనకబడినా ప్రస్తుతకాలంలో తిరిగి ప్రాచుర్యాన్ని సంతరించుకుంటున్నది. శస్త్రచికిత్స చేసే కొన్ని వైద్యరీతుల్లో ఆయుర్వేదం ఒకటి. శాఖోపశాఖలుగా విస్తరించిన ఈ వైద్య ప్రక్రియలు ఆధునిక వైద్యానికి లొంగని కొన్ని రకాలైన దీర్ఘకాలిక వ్యాధుల్ని, మొండి వ్యాధుల్ని సైతం నయం చేస్తాయని చెబుతారు.

భారత దేశంలో సహస్రాబ్దుల నుండి ఆచరణలో ఉన్న ఆయుర్వేదంను నిషేధించాలని బ్రిటిష్ ప్రభుత్వం భావించి అది అశాస్త్రీయం అని నిరూపించటానికి కి ఒక సంఘం ఏర్పరచి, దానితో అశ్వగంధ బలాతిబల మొదలైన మహా మూలికలను నిష్ప్రయోజనం అని నిరూపింప జేసి ఆయుర్వేదాన్ని భూస్థాపితం చేసే తీవ్ర ప్రయత్నం చేసింది. ప్రమాదం పసిగట్టి భారత వైద్య ప్రతినిధిగా ఎదిరించి నిలిచి "ఆయుర్వేద కాంగ్రెస్ " స్థాపించి ఆసేతు హిమగంగం, బర్మా, కాబూల్ లలో పర్యటించి, మహా పండితులను ఏకం చేసి ఉద్యమానికి బాసటగా మద్రాస్ లో ఆయుర్వేద కళాశాల స్థాపించి, అనేక ఆయుర్వేద గ్రంథాలకు సులభ వ్యాఖ్యలు రాసి ప్రచురించి ఆయుర్వేదం మహోన్నత వైద్య విధానం అని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి పండిత దీవి గోపాలాచార్యులు. ఆయన ఆనాడు అంతగా కృషి చేయక పోతే, నేడు ఆయుర్వేదం మచ్చుకైనా కనిపించేది కాదు.

దీవి గోపాలాచార్యులు (అక్టోబరు 10, 1872 – సెప్టెంబరు 29, 1920) వైద్య శాస్త్రవేత్త, హిందూ సంప్రదాయ వైద్య పరిశోధకులు, ఆయుర్వేద పండితులు, అఖిల భారత ఆయుర్వేద విద్యాపీఠానికి పూర్వాధ్యక్షులు. ఆయుర్వేద వైద్య చికిత్సకు దేశస్థాయిలో కీర్తి ప్రతిష్టలు తెచ్చిన అపర ధన్వంతరిగా పేరు సంపాదించారు. ఆధునిక కాలంలో ఆయుర్వేద వైద్య చికిత్సకు పునరుజ్జీవం కల్పించారు. దక్షిణా పథంలో ఆయుర్వేద వైద్యానికి పునఃప్రాణ ప్రతిష్ఠ చేసి, యావద్భారత ఖ్యాతి గాంచిన ఏకైక ఆంధ్రుడు.

ఆయన స్వగ్రామం. కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం (దివిసీమ) లోని భావదేవరపల్లి గ్రామం . అయితే బందరులో 1872, అక్టోబరు 10 న జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసానంతరం 1886 లో తిరుపతి వెళ్ళి మహంతు పాఠశాలలో కొంతకాలం చదివారు. సంస్కృత భాషాధ్యయనం పూర్తి చేసిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేశారు. సామాజిక సేవకు ప్రాచీన హిందూ సంప్రదాయ వైద్య విధానమే ఉత్తమమని నిర్ధారణకు వచ్చారు.

కర్ణాటక రాష్ట్రం చేరి, మైసూరులోని సంస్కృత కళాశాలలో చేరి, ఆయుర్వేద వైద్య విద్యార్థిగా విద్యాభ్యాసం చేశారు. ప్రాచీన హిందూ వైద్య శాస్త్రాలలో ప్రధాన విభాగంగా రూపొందిన ఆయుర్వేద వైద్య చికిత్సా శాస్త్రమును ఔపోసన పట్టారు. 1893 లో వైద్య విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకొని రెండేళ్ళపాటు విస్తృతంగా దేశ పర్యటనలు చేశారు. నగరాలలోని, కుగ్రామాల లోని భిషగ్వర్యులను శుశ్రూషతో సేవించి, వైద్య పరిశోధనలు చేశారు.

ఆయా ప్రాంతములలోని ప్రకృతి వనరులను, మూలికలను క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ఆ సమయంలో (1894-95) కలరా, ప్లేగు వ్యాధులు దేశమంతా వ్యాపించి ఉన్నాయి. సరైన చికిత్స, ప్రామాణిక మందులు లేక వందలాది మంది మృత్యువాత పడటం చూసిన ఈయన మనసు తల్లడిల్లి పోయింది.

బెంగళూరు లోని థియోసాఫికల్ సొసైటీ వారి ఆసుపత్రిలో వైద్యులుగా చేరి చాలాకాలం వైద్య సేవలు అందిస్తూ, ప్రత్యక్ష శాస్త్రానుభవాన్ని సంపాదించారు. 1898-99 లో బెంగళూరు నగరాన్ని కూడా గొప్ప భయంకర ప్లేగు వ్యాధి చుట్టు ముట్టింది. ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. మైసూరు మహారాజు ఈయనను రాష్ట్ర ఆస్థాన చికిత్సకులుగా నియమించారు. ప్లేగు, కలరా వ్యాధుల నిరోధానికి ప్రాచీన హిందూ సంప్రదాయ వైద్యాన్ని ఉపయోగించుకొని "శతధౌత ఘృతం" "హైమాది పంక్రమ్ (పానకం)" అనే రసాయ నాలను సృష్టించి ఔషధ రూపంలో వ్యాధిగ్రస్తులకు అందించారు. ఆ విధంగా ప్రజలకు ఎంతో మేలు ఒన కూర్చారు.

తర్వాత చెన్నపట్టణం చేరి, శ్రీకన్యకా పరమేశ్వరి ఆయుర్వేద కాలేజి అండ్ హాస్పిటల్ లో ప్రొఫెసర్ గా, వైద్యులుగా పనిచేశారు. ఇంగ్లీషు రాకున్నా ఎనిమిది భారతీయ భాషలు మీద సాధికారత సంపాదించు కున్నారు. వైద్యులుగా పనిచేస్తున్న సమయం లోనే మద్రాసులోనే ఆయుర్వేదా శ్రమమును నెలకొల్పి, మరణించే వరకు అక్కడే ఉన్నారు. మద్రాసు ఆయుర్వేద కాలేజీకి కొంతకాలం ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఆయుర్వేదాంగ శల్యతంత్రము అనే గ్రంథం రచించారు.

దేశీయ ఆయుర్వేద వైద్యానికి ప్రాచుర్యం తీసుకు రావాలనే మహదాశయంతో "ఆయుర్వేదా శ్రమ గ్రంథమాల"ను ఏర్పాటు చేసి వివిధ భారతీయ భాషలలోని ప్రాచీన గ్రంథాలను సేకరించి, ఎంతో అరుదైన వాటిని అనువదింప జేశారు. ఈ గ్రంథమాల నుంచి దాదాపు 22 అతి ముఖ్యమైన వైద్య శాస్త్ర గ్రంథాలు వెలువడినాయి. వాటిలో మాధవ నిదానం, అర్క ప్రణాళిక, ఆయుర్వేద వైద్య పరిభాష, రస ప్రదీపిక, భేషకల్పం మొదలైన శీర్షికలతో ప్రాచీన హిందు వైద్య గ్రంథాలకు తెలుగులో చక్కని వ్యాఖ్యానాలు జోడించి, వివరించారు. ఆయన వైద్య సేవలు గుర్తింపుగా, నాసిక్ (ప్లేగు వ్యాధితో అట్టుడికి పోయిన పట్టణం) లో "ఆయుర్వేద మార్తాండ", కలకత్తాలో "భిషజ్ఞణి" బిరుదులు అందుకున్నారు (1907), అయిదవ జార్జి బ్రిటిష్ పాలక ప్రభుత్వం తరపున "వైద్యరత్న" బిరుదును అందించి (1913) ప్రతిష్ఠాత్మక గౌరవ మన్ననలు అందించారు.

ఆయుర్వేద వైద్య జగత్తుకు ప్రచారం కల్పించటానికి అహరహం కష్టించారు. ఆయన జీవితమే భారతదేశ ఆయుర్వేద చరిత్రగా భాసిల్లింది. 1901లో మద్రాసు ఉమ్మడి రాష్ట్రంలో తొలి ఆయుర్వేద కళాశాలను స్థాపించారు. 1902లో చెన్నపురి ఆయుర్వేద ప్రచారిణి సభ ప్రారంభించారు. 1905 లో ఆయుర్వేద కళాశాల తొలి పట్ట భద్రుల బృందం బయటికి వచ్చింది. 1917లో ఆయన అఖిల భారతా యుర్వేద విద్యాపీఠానికి అధ్యక్షత వహించి దేశ వ్యాప్తంగా ఆయుర్వేద అభివృద్ధికి కృషిచేశారు. వైద్యరత్న, ఆయుర్వేద మార్తాండ భిషఙ్మణి బిరుదు పొంది ప్రఖ్యాతిచెందారు. దేశవ్యాప్తంగా ఆయుర్వేదాన్ని ప్రచారం చేయడంలో, విస్తృతమైన వ్యాప్తికి కృషిచేయడంలోనూ ప్రశస్తిపొందారు. పలు జాతీయ సదస్సుల్లో, కార్యకలాపాల్లో ప్రసంగాలు చేశారు. 1919 లో "శ్రీ ధన్వంతరి" పక్ష పత్రికను స్థాపించి ఆంధ్ర దేశమంతటా వ్యాపింప జేశారు. ఆయుర్వేద వైద్య ప్రచారానికి తమ సంపాదనంతటినీ ఖర్చు చేశారు. "ఆల్ ఇండియా ఆయుర్వేదిక్ కాంగ్రెస్"కు అధ్యక్షులుగా కొద్దికాలం ఉన్నారు.

ఆయుర్వేద వైద్య ప్రక్రియలో నూతన ఆవిష్కారాలు చేసిన ఈయన 1920, సెప్టెంబరు 29 న మృతి చెందారు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ పోరుబాట!



● రామగుండం పట్టణ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నికల కమిషనర్ దిష్టిబొమ్మ దహనం

రామగుండం, సెప్టెంబర్ 28 (సింగిడి): ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించే అవకాశం ఉందంటూ కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు రామగుండంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్ ఆధ్వర్యంలో మజీద్ కార్నర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ నిరసనలో ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ ముస్తఫా ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ శ్రేణులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు "అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించొద్దు.. ఓటు హక్కును కాపాడాలి.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి" అంటూ నినాదాలు చేశారు. ముస్తఫా, హరిప్రసాద్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించేందుకు ఎలాంటి అవకాశం ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పేదలు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజల ఓటు హక్కుకు ఇబ్బంది కలగకుండా ఎన్నికల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఓటరు తమ ఓటు వివరాలను పరిశీలించుకుని, జాబితాలో పేరు ఉందో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఈసంపెల్లి అంజుల్, సిరిశెట్టి సతీష్, దారంగుల కుమార్‌తో పాటు డివిజన్ అధ్యక్షులు, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలు పెండింగ్‌లో ఉండకూడదు!

- ప్రతి ఫిర్యాదుపై సత్వర స్పందన.. నిర్ణీత గడువులో పరిష్కారం
- అధికారులకు అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు స్పష్టమైన ఆదేశాలు



పెద్దపల్లి, సెప్టెంబర్ 28 (సింగిడి): ప్రజల నుంచి ప్రజావాణి ద్వారా అందుతున్న అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా, ప్రతి సమస్యకు వేగంగా పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని, దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత శాఖలు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, ఆయా దరఖాస్తులను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించారు. సమస్య స్వభావాన్ని బట్టి నిబంధనల మేరకు చర్యలు తీసుకుని పరిష్కరించాలని ఆదేశించారు.

ఉద్యోగం కల్పించాలని దివ్యాంగుడి విజ్ఞప్తి

రామగుండం నగరంలోని కేసీఆర్ కాలనీకి చెందిన ఎం.డి. అహ్మదొద్దీన్ తాను దివ్యాంగుడినని, బీకాం విద్యను పూర్తి చేశానని పేర్కొంటూ తన అర్హతలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. స్పందించిన అదనపు కలెక్టర్ వారధి సొసైటీకి లేఖ రాసి, ఉద్యోగ అవకాశంపై అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇంటి కోసం అర్జీ, పెద్దపల్లి పట్టణానికి చెందిన అజిమా బేగం డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించారు. అర్జీని పరిశీలించిన అదనపు కలెక్టర్, అర్హతలు మరియు నిబంధనలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని పీడీ హౌసింగ్ అధికారిని ఆదేశించారు.

సాదాబైనామా భూమికి పట్టా కోసం వినతి

సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లికి చెందిన దాసరి రాజారెడ్డి గ్రామ శివారులోని సర్వే నంబర్లు 290, 291లో ఉన్న 8 గుంటల భూమిని సాదాబైనామా ద్వారా కొనుగోలు చేశామని తెలిపారు. తమ పేరుపై పట్టా చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. ఈ వ్యవహారాన్ని పరిశీలించి, నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని పెద్దపల్లి రెవెన్యూ అధికారికి దరఖాస్తును పంపించారు.

అద్దె, విద్యుత్ బకాయిలు చెల్లించాలని వినతి

పాలకుర్తి మండలానికి చెందిన మాదాసు అమృత తనకు చెందిన షెడ్డును తహసీల్దార్ కార్యాలయ అవసరాల కోసం వినియోగిస్తున్నారని తెలిపారు. సెప్టెంబర్ నెలకు సంబంధించిన రూ. 72,590 అద్దెతో పాటు రూ. 2,69,547 విద్యుత్ బకాయిలు చెల్లించాల్సి ఉందని పేర్కొంటూ, బకాయిలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై పాలకుర్తి తహసీల్దార్‌కు తగిన చర్యల కోసం ఆదేశాలు జారీ చేశారు.

అర్జీ స్వీకరణతో బాధ్యత ముగియదు

ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరించడం మాత్రమే కాకుండా, వాటి పరిష్కారం జరిగే వరకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని బాధ్యతగా పరిగణించి, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కరీంనగర్‌లో ఘనంగా 'శాతవాహన గ్రామీణ సంత' ప్రారంభం

స్వదేశీ ఉత్పత్తులకు ప్రోత్సాహం

పర్యావరణ, ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా 40 ప్రదర్శన శాలలు



కరీంనగర్, సెప్టెంబర్28(సింగిడి): స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా కరీంనగర్ రెవెన్యూ గార్డెన్స్‌లో సోమవారం 'శాతవాహన గ్రామీణ సంత' ప్రారంభమైంది. గ్రామభారతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సంతలో గ్రామీణ ఉత్పత్తులతో 40 ప్రదర్శన శాలలను ఏర్పాటు చేశారు. చేనేత వస్త్రాలు, సేంద్రియ ఆహార పదార్థాలు, మట్టి పాత్రలు, హస్తకళలు, మూలికా ఆరోగ్య ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా సీనియర్ సిటిజన్స్ ప్రధాన కార్యదర్శి పెండ్యాల కేశవరెడ్డి, ప్రముఖ నాడీ వైద్య నిపుణుడు డా. విక్రమ్‌సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా స్థానిక చేతివృత్తుల వారికి, గ్రామీణ కళాకారులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. రసాయనాలకు దూరంగా ప్రకృతి సిద్ధమైన ఉత్పత్తులను వినియోగించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమం లో తెలంగాణ ప్రాంత గ్రామ వికాస సంయోజక్ జిన్నా సత్యనారాయణరెడ్డి, సహకార భారతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్. శంకరయ్య, గ్రామభారతి జిల్లా అధ్యక్షుడు డా. గాలిపెల్లి నాగేశ్వర్, ప్రధాన కార్యదర్శి కూర్మాచలం మునిందర్, ఉపాధ్యక్షుడు క్యాస మధు, కార్యదర్శి గొల్లె తిరుపతి, శివనాథుల స్వప్న, గ్రామ వికాస జిల్లా సంయోజక్ నరసింగరావు పాల్గొన్నారు.

దృష్టిలోపం ఉన్న విద్యార్థుల కోసం 'జీవవైవిధ్య సెన్సరీ గార్డెన్'



కరీంనగర్, సెప్టెంబర్ 28 (సింగిడి): సామాజిక బాధ్యత, సేవాభావం, పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా పారమిత ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులు దృష్టిలోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రభుత్వ పాఠశాలలో 'జీవవైవిధ్య సెన్సరీ గార్డెన్'ను ఏర్పాటు చేశారు. ప్రాజెక్ట్ హెడ్, పర్యావరణ క్లబ్ మార్గదర్శకులు లలిత్ మోహన్ సాహు, అనిల్ పర్యవేక్షణలో విద్యార్థులు కె. ఆరుష్, ఎం. ఆదిష్, ఈ. రితీష్, ఏ. శ్రీ వర్ధన్, జె. సాయి సన్నిత్ నిధులు సమీకరించి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గార్డెన్‌లో సుమారు 200 మొక్కలను నాటారు. తులసి, నిమ్మగడ్డి, మల్లె, గులాబీ, పుదీనా, కరివేపాకు, వేప, తెల్లకలువ వంటి ఔషధ, సుగంధ, ఇంద్రియ అనుభూతిని కలిగించే మొక్కలను ఎంపిక చేశారు. దృష్టిలోపం ఉన్న విద్యార్థులు మొక్కలను తాకడం, వాటి వాసనను ఆస్వాదించడం, ప్రకృతి శబ్దాలను వినడం ద్వారా ప్రకృతిని అనుభవించేలా గార్డెన్‌ను రూపొందించారు. పక్షులు, సీతాకోకచిలుకలను ఆకర్షించే మొక్కలను కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన 'తాకి తెలుసు కుందాం' కార్యక్రమంలో విద్యార్థులు మొక్కల ఆకులను తాకి వాటి లక్షణాలను తెలుసుకున్నారు. ప్రకృతి గీతాల ద్వారా మొక్కలు, పక్షులు, కీటకాలు పర్యావరణ సమతుల్యతలో పోషించే పాత్రను వివరించారు. అనంతరం విద్యార్థులతో మొక్కలు నాటించారు. పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ, విద్య అనేది కేవలం పోటీల్లో విజయం సాధించడమే కాకుండా కరుణ, మానవత్వం, సామాజిక బాధ్యతలను, పెంపొందించడమని అన్నారు. దృష్టిలోపం ఉన్న విద్యార్థులు తమ ఇంద్రియాల ద్వారా ప్రకృతిని అనుభవించేందుకు ఈ సెన్సరీ గార్డెన్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్‌రావు, వినోదరావు, వి. యు. యం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, సమన్వయకర్తలు శ్రీనాథ్, చంద్రసేన, లలిత్ మోహన్ సాహు, అనిల్, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

కిలోకు పైగా గంజాయి పట్టివేత

ముగ్దంపూర్‌లో నిందితుడి అరెస్టు, 1.140 కిలోల గంజాయి, మొబైల్ ఫోన్ స్వాధీనం

రూరల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి



కరీంనగర్, సెప్టెంబర్28(సింగిడి): గంజాయి అక్రమ రవాణా, విక్రయానికి పాల్పడుతున్న ఓ వ్యక్తిని కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి 1 కిలో 140 గ్రాముల గంజాయి, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు రూరల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్‌రెడ్డి, ఎస్ఐ ఏ. లక్ష్మారెడ్డి సిబ్బందితో కలిసి ముగ్దంపూర్‌లోని మైత్రి కుటుంబ దాబా సమీపంలో నిఘా ఏర్పాటు చేశారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తి పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా వెంబడించి పట్టుకున్నారు. అతడి వద్ద ఉన్న సంచిని తనిఖీ చేయగా గంజాయి లభించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని ముగ్దంపూర్‌కు చెందిన బుర్రవ వంశీ (24)గా గుర్తించారు. ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకువచ్చి కరీంనగర్ పరిసర ప్రాంతాల్లో యువతకు, జాతీయ రహదారి పక్కన ఉన్న దాబాల్లో లారీ డ్రైవర్లకు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు పేర్కొన్నారు. వంశీపై గతంలో రామగిరి, కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్లతో పాటు ఒడిశాలోనూ గంజాయి సంబంధిత కేసులు ఉన్నట్లు తెలిపారు. పలుమార్లు జైలుకు వెళ్లిన అతడిపై రూరల్ పోలీస్ స్టేషన్‌లో చరిత్ర పత్రం కూడా తెరిచినట్లు పేర్కొన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచేందుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని పట్టుకున్న ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్‌రెడ్డి, ఎస్ఐ ఏ. లక్ష్మారెడ్డి, పోలీసు సిబ్బందిని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, రూరల్ ఏసీపీ విజయ్‌కుమార్ అభినందించారు.

గోదావరి కోసం కలం పక్కనపెట్టి.. చీపురుపట్టిన జర్నలిస్టులు!

నదితీరంలో డబ్ల్యూజేఐ శ్రమదానం.. చెత్త తొలగింపులో ప్రత్యక్ష భాగస్వామ్యం

'గోదావరి పరిశుభ్రత మనందరి బాధ్యత' అంటూ ప్రజలకు అవగాహన



గోదావరిఖని, సెప్టెంబర్ 28 (సింగిడి): సమాజ సమస్యలను అక్షరాల రూపంలో ప్రజల ముందుకు తీసుకెళ్లే జర్నలిస్టులు.. ఈసారి గోదావరి పరిరక్షణ కోసం ప్రత్యక్షంగా రంగంలోకి దిగారు. పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యతగా గోదావరి నదీ తీరాన్ని శుభ్రం చేస్తూ సామాజిక బాధ్యతకు కొత్త అర్థం చెప్పారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ పుష్కరఘాట్ వద్ద ఎన్టీపీసీ రామగుండం ఆధ్వర్యంలో చేపట్టిన గోదావరి రివర్ బ్యాంక్ క్లీన్లీనెస్ డ్రైవ్‌లో వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) సభ్యులు, అంతర్గాం--రామగుండం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు పాల్గొని శ్రమదానం చేశారు. నిమజ్జన వ్యర్థాలకు చెక్.. గోదావరి తీరానికి కొత్త రూపం వినాయక నిమజ్జనాల అనంతరం నదీతీరం వెంట పేరుకుపోయిన ప్లాస్టిక్ కవర్లు, పూజా సామగ్రి, ఇతర వ్యర్థాలను జర్నలిస్టులు స్వయంగా సేకరించారు. చెత్తను క్రమబద్ధంగా ఒకచోట చేర్చి ట్రాక్టర్ల ద్వారా తరలించారు. ఎన్టీపీసీ అధికారులు, ఉద్యోగులు, గ్రామస్థులతో కలిసి పాత్రికేయులు పనిచేయడంతో కార్యక్రమం సామూహిక శ్రమదానంగా మారింది.

కలం మాత్రమే కాదు.. కర్తవ్యమూ మాది!

ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించే జర్నలిస్టులు తామే ముందడుగు వేసి గోదావరి తీరాన్ని శుభ్రం చేయడం ద్వారా ఆదర్శంగా నిలిచారు. నదిని కలుషితం చేయకుండా చూడటం ఒక్క ప్రభుత్వ శాఖ బాధ్యత కాదని.. గోదావరి పరివాహక ప్రాంత ప్రజలందరి సామూహిక బాధ్యత అని కార్యక్రమం చాటిచెప్పింది. నదిలో ప్లాస్టిక్, పూజా సామగ్రి, ఇతర వ్యర్థాలను వేయవద్దని డబ్ల్యూజేఐ ప్రతినిధులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గోదావరి తీరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



జర్నలిస్టుల సేవలకు ఎన్టీపీసీ ఈడీ ప్రశంస

స్వచ్ఛత కార్యక్రమంలో పాత్రికేయులు పాల్గొనడాన్ని ఎన్టీపీసీ ఈడీ (ఆర్&ఎండ్‌టీ) చందన్ కుమార్ సమంత అభినందించారు. అధికారులు, ఉద్యోగులు, స్థానిక గ్రామాల ప్రజలతో కలిసి జర్నలిస్టులు శ్రమదానం చేయడం సామాజిక బాధ్యతకు నిదర్శనమన్నారు. స్వచ్ఛ గోదావరి కోసం నిరంతర అవగాహన ఒక్కరోజు శుభ్రత కార్యక్రమంతోనే నది పరిశుభ్రత సాధ్యం కాదని, నిరంతర ప్రజా చైతన్యం అవసరమని డబ్ల్యూజేఐ ప్రతినిధులు పేర్కొన్నారు. గోదావరి తీరానికి వచ్చే ప్రతి ఒక్కరూ చెత్తను అక్కడ పడేయకుండా, నిర్దేశిత ప్రాంతాల్లో మాత్రమే వేయాలని సూచించారు. 'గోదావరి మన జీవనాధారం.. దాని పరిరక్షణ మన బాధ్యత' అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికంగా అందరి దృష్టిని ఆకర్షించింది. కార్యక్రమంలో అంతర్గాం, రామగుండం ప్రెస్ క్లబ్‌ల అధ్యక్షుడు పంజాల రాధాస్వామిగౌడ్, కాంపెల్లి మల్లికార్జునస్వామి, దాసరి విష్ణుకుమార్, పల్లికొండ మధూకర్, తగురం కరుణాకర్, పూసాల రవికుమార్, తూండ్ల శ్రీనివాస్ పటేల్, నగునూరి రాజయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరి ఒడిని శుభ్రం చేసిన ఎన్టీపీసీ బృందం

నిమజ్జన వ్యర్థాల తొలగింపుతో నదీ తీరానికి కొత్త రూపు

పర్యావరణ పరిరక్షణలో ఉద్యోగులు, గ్రామస్తుల సమిష్టి భాగస్వామ్యం

పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన.. డస్ట్‌బిన్ల పంపిణీ



గోదావరిఖని సెప్టెంబర్ 28: (సింగిడి): గణేష్ నిమజ్జనాల అనంతరం గోదావరి నదీ తీరంలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి పరిశుభ్రతను పునరుద్ధరించేందుకు ఎన్టీపీసీ రామగుండం ముందడుగు వేసింది. సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా అంతర్గాం మండలం గోలివాడ గ్రామంలోని గోదావరి తీరంలో సోమవారం ప్రత్యేక శుభ్రతా కార్యక్రమాన్ని నిర్వహించారు. నిమజ్జనాల కారణంగా నదీ తీరం, నది పరివాహక ప్రాంతంలో పేరుకుపోయిన పూజా సామగ్రి, విగ్రహాల అవశేషాలు, ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను ఎన్టీపీసీ సిబ్బంది, కార్మిక సంఘాల ప్రతినిధులు, వివిధ అసోసియేషన్ల సభ్యులు, అంతర్గాం--గోలివాడ గ్రామస్తులు కలిసి తొలగించారు. నదీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు గోదావరి పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు.

చెత్త నిర్వహణపై ప్రత్యేక దృష్టి

పరిశుభ్రత కార్యక్రమంతో పాటు భవిష్యత్‌లో నదీ తీరంలో చెత్త పేరుకుపోకుండా ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా స్థానిక గ్రామస్తులకు డస్ట్‌బిన్లను అందజేసి వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతను కాపాడటంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని నిర్వాహకులు తెలిపారు.

సమిష్టి భాగస్వామ్యంతో విజయవంతం

ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ రామగుండం హెడ్ ఆఫ్ ప్రాజెక్ట్ (ఆర్&ఎండ్‌టీ) చందన్ కుమార్ సమంతతో పాటు జనరల్ మేనేజర్లు, హెచ్ఆర్ విభాగం అధికారులు, ఈటీలు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. అంతర్గాం, గోలివాడ గ్రామాలకు చెందిన ప్రజలు కూడా ఉత్సాహంగా పాల్గొని శ్రమదానం చేశారు. గోదావరి నదిని పరిశుభ్రంగా, సురక్షితంగా కాపాడుకోవడం అందరి బాధ్యత అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా ఎన్టీపీసీ చాటిచెప్పింది. పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానిక ప్రజల సంక్షేమానికి భవిష్యత్‌లోనూ సీఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు ఎన్టీపీసీ కృషి చేస్తుందని అధికారులు తెలిపారు.





ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతకు గుడ్‌న్యూస్!

- అక్టోబర్ 1న పెద్దపల్లిలో మెగా జాబ్ డ్రైవ్
- ప్రముఖ కంపెనీల్లో కొలువుల భర్తీ



పెద్దపల్లి, సెప్టెంబర్ 28 (సింగిడి): ఉద్యోగాన్వేషణలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను అందించేందుకు పెద్దపల్లిలో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నారు. జిల్లా ఉపాధి శాఖ, టాస్క్ రీజినల్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబర్ 1న ఈ నియామక కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు బస్‌స్టాండ్ సమీపంలోని టాస్క్ రీజినల్ సెంటర్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జాబ్ డ్రైవ్ కొనసాగనుంది. ఈ జాబ్ డ్రైవ్‌లో ఎల్.ఎన్. గ్రూప్, రేడియంట్, ఐసీఐసీఐ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, డీ-మార్ట్, నీమ్యాన్స్, టెక్ మహీంద్రా తదితర ప్రముఖ సంస్థలు పాల్గొనున్నాయి. ఆయా సంస్థల్లో వివిధ ఉద్యోగ ఖాళీలకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు.

రూ. 45 వేల వరకు వేతనం.. యువతకు మంచి అవకాశం

ఎంపికయ్యే అభ్యర్థులకు ఉద్యోగాన్ని బట్టి నెలకు రూ. 13 వేల నుంచి రూ. 45 వేల వరకు వేతనం లభించే అవకాశముంది. కొన్ని పోస్టులకు వార్షికంగా రూ. 3.1 లక్షల నుంచి రూ. 4.1 లక్షల వరకు ప్యాకేజీలు ఉన్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రాజశేఖర్ తెలిపారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ, బీజీ విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు సంస్థల పోస్టుల అర్హతలకు అనుగుణంగా జాబ్ డ్రైవ్‌లో పాల్గొనవచ్చు. విద్యార్హత, ఇతర నిబంధనలకు అనుగుణంగా ఆయా సంస్థలు అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయి.

అర్హత ఉన్న ప్రతిఒక్కరూ అవకాశాన్ని వినియోగించుకోవాలి

ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న పెద్దపల్లి జిల్లా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. నిరుద్యోగ యువత తమ విద్యార్హతలకు సరిపడే ఉద్యోగాల కోసం అక్టోబర్ 1న నిర్ణీత సమయానికి టాస్క్ రీజినల్ సెంటర్‌కు హాజరై జాబ్ డ్రైవ్‌లో పాల్గొనాలని జిల్లా ఉపాధి శాఖ కోరింది.

ఎంబీబీఎస్ విద్యార్థి ఆత్మహత్య

పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేక మానసిక వేదన, కుటుంబ సభ్యులకు అనుమానం లేదని పోలీసులకు వెల్లడి

కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి



కరీంనగర్, సెప్టెంబర్28(సింగిడి): ఎంబీబీఎస్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేక మానసిక వేదనకు గురైన ఓ వైద్య విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కరీంనగర్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం. కృష్ణా జిల్లా తాడిగడపకు చెందిన నాగడి పునీత్ వర్మ (28) 2019లో కౌన్సెలింగ్ ద్వారా ఎంబీబీఎస్‌లో ఉచిత సీటు పొంది బొమ్మకల్‌లోని చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థలో చేరాడు. 2025లో కోర్సు పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ, మానసిక ఆరోగ్య సమస్యల కారణంగా కొన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయాడు. ప్రస్తుతం పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. కుమారుడి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు కరీంనగర్‌కు వచ్చి గుంటూరుపల్లిలో అద్దెకు ఉంటున్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేక మానసిక వేదనకు గురైన పునీత్ వర్మ ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పంచనామా, పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు మృతదేహాన్ని తండ్రి శంకర్‌బాబుకు అప్పగించారు. తమ కుమారుడి మృతిపై ఎవరిపైనా అనుమానం లేదని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. ఘటనపై కరీంనగర్ రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పోలీస్ స్టిక్కర్లతో బైక్ చర్యలకు ప్రజల డిమాండ్

పచ్చునూర్‌లో నిబంధనలకు విరుద్ధంగా 'పోలీస్', 'సీఐఎస్ఎఫ్' స్టిక్కర్ల వినియోగం



మానకొండూర్, సెప్టెంబర్28 (సింగిడి): కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం పచ్చునూర్ గ్రామంలో ఓ పల్సర్ బైక్‌పై నిబంధనలకు విరుద్ధంగా 'పోలీస్', 'సీఐఎస్ఎఫ్' స్టిక్కర్లు ఉపయోగిస్తూ, కొందరు తిరుగుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వాహనం తరచూ పోలీస్ స్టేషన్‌కు వచ్చి వెళుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. బైక్ యజమాని ప్రస్తుతం శిక్షణలో ఉన్నట్లు ప్రచారం జరుగుతుండగా, అతని కుటుంబ సభ్యులు వాహనంపై పోలీస్, సీఐఎస్ఎఫ్ స్టిక్కర్లను ఉపయోగిస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. సాధారణ వాహనాలపై చిన్న నిబంధన ఉల్లంఘనలకే జరిమానాలు విధించే అధికారులు, పోలీస్ స్టేషన్ సమీపంలోనే తిరుగుతున్న ఈ వాహనంపై చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అనధికారికంగా ప్రభుత్వ శాఖల పేర్లు, గుర్తులను వాహనాలపై వినియోగించడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ, ఉన్నతాధికారులు స్పందించి వాహనాన్ని పరిశీలించి,నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

ఎన్నికల సంఘం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

- కరీంనగర్‌లో కాంగ్రెస్ భారీ నిరసన
- ఓటు హక్కును కాలరాసుతున్న కేంద్రం
- ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్
- మోదీ, అమిత్ షా దిష్టిబొమ్మల దహనం
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం,ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ



కరీంనగర్, సెప్టెంబర్ 28(సింగిడి): ఓట్ల అక్రమ తొలగింపును అరికట్టి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం నేతృత్వంలో ఇందిరాచౌక్ నుంచి కలెక్టరేట్ వం-కు కార్యకర్తలు ర్యాలీ చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, డా. బీఆర్ అంబేద్కర్ అందించిన ఓటు హక్కును కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని ఆరోపించారు. ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాలని, జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘంలోని ఇద్దరు కమిషనర్లు ఆయన నిర్ణయాలను పలుమార్లు వ్యతిరేకించినట్లు వచ్చిన వార్తలను ఆయన ప్రస్తావించారు.మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తమైనప్పటికీ వాటిని పట్టించుకోలేదని ఆరోపించారు. ఎన్నికల సంఘం పారదర్శకంగా, స్వతంత్రంగా వ్యవహరించాలని కోరారు.కరీంనగర్ అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు మాట్లాడుతూ, ఓట్ల అక్రమ తొలగింపుపై కాంగ్రెస్ గతంలో చేసిన ఆరోపణలకు తాజాగా వెలుగులోకి వచ్చిన అంశాలు బలం చేకూరుస్తున్నాయని అన్నారు. తొలగించిన ఓట్లను పునరుద్ధరించి ఓటర్ల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు.మాజీ సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, కరీంనగర్‌లో ఒక చిన్న రేకుల షెడ్డులోనే పెద్ద సంఖ్యలో ఓట్లు నమోదైనట్లు ఆరోపించారు. ఓటర్ల జాబితాను సమగ్రంగా పరిశీలించి అక్రమాలను తొలగించాలని కోరారు.కాంగ్రెస్ నేతలు ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి, పురుమల్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ, ఓటు హక్కు పరిరక్షణకు ఎన్నికల సంఘం బాధ్యతా యుతంగా వ్యవహరించాలని కోరారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు పారదర్శక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఒడితెల ప్రణవ్‌బాబు,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య, మైనారిటీ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ తాజోద్దీన్,పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సిరిసిల్ల సభకు కరీంనగర్ నుంచి భారీగా తరలివెళ్తాం



- సీఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేస్తాం
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు

కరీంనగర్, సెప్టెంబర్ 28(సింగిడి): ఈనెల 30న సిరిసిల్లలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పాల్గొనే బహిరంగ సభకు కరీంనగర్ నియోజకవర్గం నుంచి వేలాదిమందితో తరలివెళ్ల నున్నట్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, రైతులను పెద్దఎత్తున సమీకరించి సభను విజయవంతం చేస్తామని చెప్పారు.సభ ఏర్పాట్ల నేపథ్యంలో సోమవారం సాయంత్రం సిరిసిల్లలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిని రాజేందర్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. సభ నిర్వహణ, ప్రజల తరలింపు తదితర అంశాలపై చర్చించారు. కరీంనగర్ నుంచి భారీ సంఖ్యలో ప్రజలను తరలించి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు రాజేందర్‌రావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా 'ప్రజావాణి' దరఖాస్తుల స్వీకరణ



మానకొండూరు, సెప్టెంబర్ 28(సింగిడి): మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారిణి, జిల్లా సంక్షేమ అధికారిణి సరస్వతి మండల తహసిల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీవో వి.వి. వరలక్ష్మిలతో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజావాణి కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై అధికారులకు వినతి పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల గళమే.. లేబర్ సెల్ బలం!

- హక్కుల పరిరక్షణకు నిరంతర పోరాటాలు
- క్షేత్రస్థాయిలో పార్టీ విభాగాన్ని మరింత బలోపేతం చేయాలి
- నూతన జిల్లా, మండల బాధ్యులకు నియామక పత్రాలు అందజేత
- నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి కందుల సంధ్యారాణి



గోదావరిఖని, సెప్టెంబర్ 28 (సింగిడి): కార్మికుల సమస్యలను గుర్తించి, వారి హక్కులు మరియు సంక్షేమం కోసం నిరంతరం పనిచేయడమే బీజేపీ లేబర్ సెల్ ప్రధాన లక్ష్యమని రామగుండం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి కందుల సంధ్యారాణి అన్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వాలు, సంబంధిత యాజమాన్యాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే దిశగా లేబర్ సెల్ కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. బీజేపీ లేబర్ సెల్ రాష్ట్ర కన్వీనర్ అందె శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి సూచనల మేరకు పెద్దపల్లి జిల్లా లేబర్ సెల్ నూతన బాధ్యుల నియామక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కన్వీనర్ తడగొండ నర్సయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

కొత్త బాధ్యతలు.. కొత్త కార్యాచరణ

జిల్లా లేబర్ సెల్ కో-కన్వీనర్‌గా ఎల్తూరి రాజయ్యను నియమించడంతో పాటు పలు మండలాలకు నూతన కన్వీనర్లను నియమించారు. జనగామ మండలానికి బియ్యాల మహేందర్, లక్ష్మీనగర్ మండలానికి వీరబోయిన శ్రీనివాస్ యాదవ్, తిలక్‌నగర్ మండలానికి జక్కుల ప్రవీణ్, కో-కన్వీనర్‌గా సుమలత, ఎన్‌టీపీసీ మండలానికి ఎరుకొండ తిరుపతి, 8వ కాలనీ మండలానికి కంచర్ల రాజేశం, పాలకుర్తి మండలానికి బైరి తిరుపతిగౌడ్, అంతర్గాం మండలానికి గోలివాడ శ్రీనివాస్లను నియమించారు. నూతనంగా నియమితులైన బాధ్యులకు కందుల సంధ్యారాణి, జిల్లా లేబర్ సెల్ కన్వీనర్ తడగొండ నర్సయ్యలు నియామక పత్రాలను అందజేశారు.కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను మండలాల వారీగా గుర్తించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని నాయకులు సూచించారు. కార్మికులకు అందాల్సిన హక్కులు, సంక్షేమ పథకాలు, ఇతర ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తూ వారి తరఫున బలంగా గొంతుక వినిపించాలని పేర్కొన్నారు. పార్టీ నాయకత్వం తమపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తామని నూతన బాధ్యులు తెలిపారు. కార్మిక వర్గానికి అండగా నిలిచి, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో బీజేపీ లేబర్ సెల్ నాయకులు, పార్టీ శ్రేణులు, నూతనంగా నియమితులైన మండల కన్వీనర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను భావితరాలకు అందించాలి

- ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మేయర్ చైతన్య శ్రీనివాస్ రెడ్డి



నల్లగొండ ప్రతినిధి, సెప్టెంబర్ 28 (సింగిడి): నీతి, నిజాయితీగా ముక్కుసూటిగా వ్యవహరిస్తూ న్యాయం, ధర్మం కోసం పోరాడిన గొప్ప పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 111 వ జయంతి సందర్భంగా ఆదివారం ఆయన నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో పాల కేంద్రం వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ 1942 లో మహాత్మా గాంధీ స్ఫూర్తితో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న కొండా లక్ష్మణ్ బాపూజీ, అనంతరం తెలంగాణ ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారని,స్వాతంత్ర్యానంతరం ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేశారని, కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలోఆర్డిఓ వై. అశోక్ రెడ్డి,జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , కార్పొరేటర్ మామిడి కార్తీక్, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పొట్టబోతుల సత్యనారాయణ, బిసిజాతీయ నాయకుడు మిర్యాల యాదగిరి, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు దూకుడు సత్యనారాయణ, పున్నాకైలాస్ నేత, ఎంబీసీ జాతీయ నాయకులు కొండూరు సత్యనారాయణ, ఎన్సిపి నాయకులు రషీద్, అధికారులు, బిసి సంగం నాయకులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో విద్యార్థుల హక్కుల కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తాం

- ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రజనీకాంత్



సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 28(సింగిడి): సంగారెడ్డి జిల్లాలో స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించడం జరిగింది. రేపు భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ సమావేశంలో విద్యార్థుల సమస్యలు, ప్రభుత్వ విద్యారంగంలో చోటుచేసుకుంటున్న మార్పులు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ప్రభుత్వ పాఠశాలలు, పాలిటెక్నిక్ విద్య తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రజనీకాంత్ మాట్లాడుతూ, భగత్‌సింగ్ కేవలం స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాదని, శాస్త్రీయ ఆలోచన, సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప యువకుడని అన్నారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో విద్యార్థుల హక్కుల కోసంఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన సమయంలో పాఠశాలల ఏకీకరణ పేరుతో ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను భారీగా తగ్గించే చర్యలు విద్యార్థుల్లో ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. 27 వేల ప్రభుత్వ పాఠశాలలను సుమారు 4 వేల పాఠశాలలకు పరిమితం చేసే ప్రతిపాదనపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు సమీపంలోనే నాణ్యమైన ప్రభుత్వ విద్య అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు.స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సకాలంలో విడుదల చేయాలని, విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకుండా పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ఫీజులు చెల్లించలేక విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి రాకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని నాయకులు అన్నారు.అదేవిధంగా పాలిటెక్నిక్ విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వపాలిటెక్నిక్ కళాశాలలను నిర్వీర్యం చేసే లేదా ప్రైవేటీకరణకు దారితీసే విధానాలను విద్యార్థి సంఘాలు వ్యతిరేకిస్తాయని తెలిపారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు డిప్లొమా ద్వారా సాంకేతిక విద్య మరియు ఉన్నత విద్యకు లభిస్తున్న అవకాశాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీఎస్ఎఫ్ఐ నాయకులు జయరాజు మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలపై ఉద్యమాలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ విద్య, విద్యార్థుల హక్కులు, సామాజిక న్యాయం కోసం ఎల్లప్పుడూ ముందుండాలని, భగత్‌సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కృపసాగర్, ప్రేమ్‌దాస్, ముస్కాన్, మహేశ్వరి తదితరులతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడు బాపూజీ

- ఆలేరు హ్యాండ్లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీలో ఘనంగా 111వ జయంతి వేడుకలు



ఆలేరు, సెప్టెంబర్ 28 (సింగిడి): స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు, చేనేత వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఆలేరు హ్యాండ్లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ దాసి శంకర్ అన్నారు. తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం బాపూజీ జీవితాంతం పోరాడారని పేర్కొన్నారు. ఆలేరు పట్టణంలోని హ్యాండ్లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం, కొండా ప్రాంగణంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసి శంకర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన బాపూజీ, అనంతరం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం ఆయన నిరంతరం పోరాటం సాగించారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన వివిధ దశల ఉద్యమాల్లో పట్టుదల, నిబద్ధత, త్యాగం నేటితరానికి స్ఫూర్తిదాయకమన్నారు.

చేనేత రంగానికి విశేష సేవలు

చేనేత కార్మికులు, పద్మశాలి సమాజం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని దాసి శంకర్ పేర్కొన్నారు. చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన నిరంతరం కృషి చేశారని తెలిపారు. చేనేత రంగ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం ప్రస్తుతం మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వంటి మూడు కీలక దశల్లో ప్రజల కోసం పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరని అన్నారు. ఆయన ఆశయాల సాధనకు చేనేత కార్మికులు, ప్రజలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు చింతకింది మురళి, హ్యాండ్లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షుడు చింతకింది రంగ, కార్యదర్శి గాడిపల్లి రమేష్, కోశాధికారి ఎలగందుల ఉమారుషి, డైరెక్టర్లు అంకం మల్లేశం, అందె రాములు, మాజీ కార్యదర్శి ఎలగందుల రామారుషి, చేనేత నాయకులు గుజ్జ అశోక్, చింతకింది సత్యనారాయణ, ఎలగందుల శివ, రచ్చ హనుమంతు, రేగోటి వెంకటేష్, గొట్టిపాముల నరసింహులు, చింతకింది సిద్ధులు, బిర్రు వెంకటేష్, బేతి సత్యం, చిట్టిమిల్ల కృష్ణ, బేతి వెంకటేష్, చంద్రశేఖర్, బేతి రవి, చింతకింది గిరిప్రసాద్, ఆంజనేయులు, ఎలగందుల బాలకృష్ణ, నాగరాజు, గుజ్జ మనోహర్, బింగి శీను, గుజ్జ పాండు, బిర్రు నాగులు, ఎలగందుల యాదగిరి, గణపురం మధు, చింతకింది వెంకటేశం, చెన్నూరి నాగయ్య, బేతి ఉప్పలయ్య, చింతకింది వేణు, బండ లక్ష్మీనారాయణ, అల్లి సత్యనారాయణ, రచ్చ లక్ష్మీనారాయణ, బిర్రు చందు, వల్లాల పాండు, చింతకింది కృష్ణారెడ్డి, అమృతం సోమయ్య, చింతకింది వెంకటయ్య, చింతకింది పెంటయ్య, చింతకింది మార్కండయ్య, చింతకింది సిద్ధేశ్వర్, గుండ్ల శ్రీనివాస్, కూడికాల సత్యనారాయణ, పసునూరి యాదగిరి, చింతకింది ఉమేష్, ఎలగందుల కుమార్, ముసునూరి శ్రీనివాస్, పసునూరి సత్యనారాయణ, ఎల అంబదాస్, సుల్తాన్ రాజు, చింతకింది ఆంజనేయులు, రచ్చ వెంకటేష్, మెరుగు శ్రీనివాస్ తదితర చేనేత కళాకారులు, పద్మశాలి కులబాంధవులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమ ఎజెండాతో ప్రజాప్రభుత్వానికి పెరుగుతున్న ఆదరణ

- కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం
- ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి
- ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆంబోత్ తండా సర్పంచ్ రాణి శ్రీనివాస్



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 28(సింగిడి): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజాప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ ఎజెండాతో చేస్తున్న కార్యక్రమాల వల్ల కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఆదరణ లభిస్తుందని నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.ఆదివారం రోజున మంచాల మండలం ఆంబోత్ తండా సర్పంచ్ రాణి శ్రీనివాస్ మరియు మాజీ సర్పంచ్ రఘునాయక్ తో 150మంది కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని గ్రామాల్లో గతంలో ఏనాడు జరగని అభివృద్ధి రెండున్నర సంవత్సరాల్లో జరిగిందని మారుమూల ప్రాంతాల్లోని తండాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతీ ఒక్క కార్యకర్తకు అండగా ఉంటామని తగిన గౌరవం కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాజీ ఎంపీపీ కొర్ర శ్రీనివాస్ నాయక్ మంచాల్మూజా చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి డిసిసి అధికార ప్రతినిధి బైరిక రమాకాంత్ రెడ్డి,చీమల జంగయ్య యాదవ్,మంగశ్రీనివాస్ నాయక్, గోరె వీరేష్ గౌడ్ లింగంపల్లి సర్పంచ్ సంజీవరెడ్డి, పెర్క మూర్తి,బద్దుల కుమార్,లక్ష్మా నాయక్, బద్దుల బాలయ్య,గుడిమల్ల చంద్రయ్య,వట్టి యాదయ్య,ఏర్పుల సంజీవ లాలూ నాయక్ బూరుగు ఐలేష్ యాదవ్,మిద్దె రమేష్,కసరమోని రాజేష్ యాదవ్,చిందం ఐలయ్య, రాజు నాయక్,బద్దు నాయక్,ఫకీరా తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో ఆంబోత్ తండా సర్పంచ్ రాణి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ రఘు నాయక్ తో పాటు వార్డు సభ్యులు హరి మౌనిక చందర్ సీనియర్ నాయకులు బిచ్య నాయక్, రాములు,భాను, హరిలాల్,హనుమంతు, కుమార్, శ్రీరాములు, నంద, దేవదర్,గోపాల్,చిన్నా, రవి, రాజు,కిషన్,సాలా జిన్ను,విజయా, జ్యోతి,బుజ్జి,సునీత, రజిత, సురేష్,రఘు, పండు,శంకర్,నాగరాజు, జబ్బర్,శ్యామల,భిక్షపతి, దుధ్య, భీమ,కిరణ్,నితిన్,మహేష్, ప్రవీణ్, విజయ్, కిషోర్, తరుణ్,రాజు తదితర 150 మంది కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం మహాసభలను జయప్రదం చేయాలి

- ఖమ్మం ఏఐకేఎంఎస్ మహాసభలను జయప్రదం చేయాలి
- కంది గడ్డ తండా, సిల్క్‌నగర్‌లో విస్తృత ప్రచారం నిర్వహించిన నాయకులు



ఆలేరు, సెప్టెంబర్ 28(సింగిడి): ఖమ్మంలో ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జాతీయ 4వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మహాసభల ప్రాధాన్యతను వివరిస్తూ ఆలేరు మండల పరిధిలోని కంది గడ్డ తండా, సిల్క్‌నగర్ ప్రాంతాల్లో ఏఐకేఎంఎస్, పీఓడబ్ల్యూ నాయకులు కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా నాయకుడు మాలోత్ మోతీలాల్ మాట్లాడుతూ.. రైతులు, వ్యవసాయ కూలీలు నిరంతరం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తమ సంఘం పోరాటాలు కొనసాగిస్తోందన్నారు. రైతులకు కనీస గిట్టుబాటు ధర కల్పించడం, వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడం తదితర అంశాలపై మహాసభల్లో చర్చిస్తామని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్నట్లు తాము పేర్కొంటున్న రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ పోరాటాలను మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికాతో కుదుర్చుకున్నట్లు వారు పేర్కొంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం నుంచి కేంద్ర ప్రభుత్వం వెనక్కి రావాలని డిమాండ్ చేశారు.

రైతు సమస్యలపై సమగ్ర చర్చ

దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభల్లో సమగ్రంగా చర్చించనున్నట్లు నాయకులు తెలిపారు. ముఖ్యంగా ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల ధరలు, నాణ్యత, కల్తీ మార్కెట్, వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చ జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాల కారణంగా రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు మార్కెట్‌లో మధ్యవర్తుల పాత్ర, రైతులకు గిట్టుబాటు ధర లభించకపోవడం వంటి అంశాలను కూడా మహాసభల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.

భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం

కేంద్రంతో పాటు వివిధ రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు రైతాంగ సమస్యలపై అనుసరిస్తున్న విధానాలను మహాసభల్లో సమీక్షించనున్నట్లు నాయకులు తెలిపారు. రైతులు, కూలీల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్‌లో చేపట్టాల్సిన ఉద్యమాలపై చర్చించి కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు. రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఖమ్మంలో నిర్వహించనున్న ఏఐకేఎంఎస్ జాతీయ 4వ మహాసభలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆర్.సీత, జిల్లా కార్యదర్శిమాలోత్ సుగుణ, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఇక్కిరి సహదేవ్, మామిడాల బాలమల్లేష్, అరుణోదయ జిల్లా నాయకులు ఎక్కిరి శ్రీనివాస్, శాంతి, ఎం.రాజు, కేతావత్ లక్ష్మి, కేతావత్ అంజలి, చింతకింది సత్యనారాయణ, చింతకిం

తొక్కలను పారేస్తున్నారా?

బంగాళాదుంప తొక్కలు కేవలం వ్యర్థం కాదు, ఇవి విటమిన్ సి, బి-కాంప్లెక్స్, ఐరన్, కాల్షియం, పొటాషియంలకు నిలయాలు. బంగాళాదుంప తొక్కల్లో పొటాషియం అధికంగా ఉంటుంది.ఇది రక్తనాళాల్లో ఒత్తిడిని తగ్గించి, రక్తపోటును అదుపులో ఉంచుతుంది. తద్వారా హార్ట్ ఎటాక్ వంటి గుండె సంబంధిత సమస్యల ముప్పు తగ్గుతుంది. ఎముకలను బలోపేతం చేయడానికి కూడా చాలా ప్రభావవంతంగా ఉంటాయి. వాటిలో కాల్షియం, ఎముక సాంద్రతను పెంచే అనేక ఖనిజాలు ఉంటాయి. వయసు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనపడకుండా నిరోధించడానికి, తొక్కలను తినడం లేదా తగిన విధంగా ఉపయోగించడం ఒక సహజ నివారణగా పనిచేస్తుంది.



బరువు తగ్గడం:
మీరు బరువు తగ్గాలని ప్రయత్నిస్తుంటే, బంగాళాదుంప తొక్కలు సహాయపడతాయి. ఇందులో ఉండే పీచు పదార్థం (ఖఅఎవతీ) మెటబాలిజంను వేగవంతం చేస్తుంది. ఇది తిన్న తర్వాత కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. దీనివల్ల అతిగా తినడం తగ్గి బరువు సులభంగా తగ్గుతారు. బంగాళాదుంప తొక్కలలోని ఫైబర్ మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండినట్లుగా ఉంచడంలో సహాయపడుతుంది. తద్వారా ఆకలి బాధలను నివారించి, అధిక కేలరీల తీసుకోవడాన్ని అరికడుతుంది. ఇది మీ బరువును సులభంగా అదుపులో ఉంచుకోవడానికి సహాయపడుతుంది.

చర్మ సౌందర్యం:
బంగాళాదుంప తొక్కలు చర్మ సమస్యలకు ఒక అద్భుతమైన సహజ నివారణ. వాటిని ముఖానికి రుద్దడం వల్ల మొటిమలు, మచ్చలు, ఇతర చర్మపు మచ్చల నుండి ఉపశమనం లభిస్తుంది. చర్మంపై ట్యాన్ లేదా నల్లని మచ్చలు ఉన్నచోట బంగాళాదుంప తొక్కలతో రుద్దడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు ముడతలను తగ్గించి చర్మాన్ని యవ్వనంగా ఉంచుతాయి. తొక్కలోని యాంటీ బాక్టీరియల్ గుణాలు చర్మాన్ని లోతుగా శుభ్రపరిచి, సహజమైన మెరుపును అందిస్తాయి. ఇది ముడతలను తగ్గించడంలో కూడా



సహాయపడుతుంది.

తెల్ల జుట్టుకు చెక్:
బంగాళాదుంప తొక్కలు జుట్టుకు ఒక వరం. వాటి రసాన్ని క్రమం తప్పకుండా తలకు పట్టించడం వల్ల జుట్టు రాలడం తగ్గి, కుదుళ్లు బలపడతాయి. ఇది జుట్టుకు సహజమైన మెరుపును కూడా ఇస్తుంది. అన్నింటికన్నా ముఖ్యంగా, మీ జుట్టు చిన్న వయసులోనే నెరసిపోతుంటే, తొక్కలను మరిగించి మరిగించిన నీటితో తలస్నానం చేయడం వల్ల అది క్రమంగా సహజంగా నల్లబడుతుంది. బంగాళాదుంప తొక్కలను నీటిలో మరిగించి, ఆ నీటితో జుట్టును కడగడం వల్ల జుట్టుకు సహజమైన నలుపు రంగు వస్తుంది. ఇది జుట్టు కుదుళ్లను కూడా దృఢపరుస్తుంది.

క్యాన్సర్ నిరోధక గుణాలు:
బంగాళాదుంప తొక్కలు క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయని కూడా నమ్ముతారు. వాటిలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేసే ఫైటోకెమికల్స్, క్లోరోజెనిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటాయి. ఈ సమ్మేళనాలు శరీర కణాలను దెబ్బతినకుండా కాపాడి, క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. ఇందులో ఉండే ఫైటోకెమికల్స్ శరీరంలోని ఫ్రీ రాడికల్స్ నుండి కణాలను రక్షిస్తాయి. ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా నిరోధించడంలో సహాయపడుతుంది.

ఎలా ఉపయోగించాలి?:

బంగాళాదుంపలను వండే ముందు ఉప్పు నీటితో శుభ్రంగా కడగాలి. తొక్కతో సహా కూరలు వండుకోవడం లేదా తొక్కలను ఓవెన్‌లో కాల్చి స్నాక్స్‌లా తీసుకోవడం వల్ల అందులోని విటమిన్లు వృథా కాకుండా ఉంటాయి. ప్రకృతి ప్రసాదించిన ప్రతి వస్తువులోనూ ఏదో ఒక గుణం ఉంటుంది. ఇకపై బంగాళాదుంప తొక్కలను పారేయకుండా మీ డైట్‌లో లేదా బ్యూటీ కేర్‌లో భాగం చేసుకోండి

వార్ ఎఫెక్ట్
ఆరునెలల గరిష్ఠస్థాయికి
ఆహార ధరలు

స్టాక్ మార్కెట్ Stock Market

హెచ్ఎస్‌బీసీ



ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం అంతర్జాతీయ ఆహార మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. చమురు ధరల పెరుగుదల, ఇంధన కొరత ప్రపంచ మార్కెట్లను ఒత్తిళ్లకు గురిచే స్తున్నాయి. ఈ ప్రభావంతో అంతర్జాతీయ ఆహార ధరల సూచీ ఆరునెలల గరిష్ఠ స్థాయికి చేరింది. దీనిపై ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఉద్రిక్తతలు ఇలానే కొనసాగితే ఆహార ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు ఓ నివేదికను విడుదల చేసింది.

నివేదిక ప్రకారం.. అంతర్జాతీయ ఆహార ధరలు ఫిబ్రవరితో పోలిస్తే మార్చిలో 2.4 శాతం పెరిగి, 128.5 పాయింట్ల గరిష్ఠ స్థాయికి చేరాయి. గతేడాదితో పోలిస్తే 1 శాతం అధికం. నెలవారీ ప్రాతిపదికన వంట నూనెల ధరలు 5.1 శాతం, చక్కెర ధరలు 7.2 శాతం పెరి గాయి. గోధుమల ధరలు కూడా 4.3 శాతం మేర పెరిగాయి. ఎరువులు, మొక్కజొన్న ధరలు భారమ య్యాయి. ఇథనాల్‌కు డిమాండ్ పెరిగింది. యుద్ధం ప్రభావంతో సామాన్యులకు ఊరటనిచ్చేలా బియ్యం ధరలు మాత్రం తగ్గుముఖం పట్టడం విశేషం.
పశ్చిమాసియా సంక్షోభం వల్ల చమురు ధరలు పెరగడం, రవాణా వ్యవస్థలో అంతరాయం ఏర్పడటమే ఇందుకు ప్రధాన కారణమని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తు న్నారు. ఉత్పత్తిపై ప్రభావం పడుతోందన్నారు. దీని వల్ల అంతర్జాతీయ మార్కెట్లు ద్రవ్యోల్బణం ఒత్తిళ్లకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యుద్ధం ఇలాగే కొనసాగితే సరఫరా గొలుసు దెబ్బతిని, ద్రవ్యోల్బ ణం మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు.



ముడిచమురు ధర బ్యారెల్‌కు 100 డాలర్ల పైన ఎక్కువకాలం కొనసా గితే, దేశంలో రిటెయిల్ ద్రవ్యోల్బ ణం భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గరిష్ఠ లక్ష్య పరిమితి 6 శాతాన్ని దాటుతుం దని, ఫలితంగా వడ్డీ రేట్ల పెంపు అనివార్యమవుతుం దని విదేశీ బ్రోకరేజీ సంస్థ హెచ్ ఎస్‌బీసీ అంచనా వేసింది. ముడి చమురు ధరల సగటు బ్యారెల్‌కు 100 డాలర్ల దిగువన ఉంటే, భార త్‌లో వినియోగదారుల ధరల సూచీ(సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బ ణం 6% లోపే ఉంటుందని హెచ్ఎన్ బీసీ ఆర్థికవేత్తలు తమ గణాంకాల ఆధారంగా పేర్కొన్నా రు. ముడిచమురు ధర దీర్ఘకాలం పాటు 100 డాలర్లపైనే కొనసాగితే మాత్రం ద్రవ్యోల్బణం 6 శాతాన్ని అధిగమించి, కచ్చితంగా వడ్డీ రేట్ల పెంపునకు దారితీస్తుందని వారు విశ్లేషించారు. మార్చి నెలలో బ్రెంట్ ముడిచమురు సగటు ధర 100 డాలర్లుగా నమోదు కావడం తో ప్రస్తుతం మనం ఒక 'కూడలి' వద్ద ఉన్నా మని వారు అభిప్రా యం వ్యక్తం చేశారు.

ఈనెల 6-8 వరకు ఆర్‌బీఐ పరపతి విధాన సమీక్ష జరగనుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరీ క్షీణించకుండా కాపాడేం దుకు.. వడ్డీ రేట్లను ఆర్‌బీఐ ఒక సాధనంగా వినియోగిస్తుందా అన్న ఊహాగానాల మధ్య హెచ్ఎస్‌బీసీ నివేదిక ప్రాధాన్యం సంతరించు కుంది. 'చమురు ధరల పెరుగు దల వల్ల, వృద్ధిపై ప్రతికూల ప్రభావం అధికంగా ఉన్నప్పుడు, రూపాయి రక్షణ కోసం వడ్డీ రేట్లను పెంచడం చాలా ఖరీదైన వ్యవహా రంగా మారుతుంది' అని నివేదిక స్పష్టం చేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో ద్రవ్య పరపతి, ఆర్థిక విధానాల పరంగా తటస్థ వైఖరి అవలంబిం చడమే మేలని హెచ్ఎస్‌బీసీ ఆర్థిక వేత్తలు సూచించారు. మార్కెట్లో సరఫరా వ్యవస్థలు ఇంకా పూర్తిగా మెరు గుపడనందున, డిమాండ ఎనుపెంచే ప్రయత్నాలు చేస్తే, అది మళ్లీ ద్రవ్యోల్బణానికే దారి తీస్తుం దని పేర్కొన్నారు. ఆర్థిక లోటును 2025-26 ఆర్థిక సంవత్సరం స్థాయిలకు దగ్గరగా ఉంచాలని, లోటును కట్టడి చేసేందుకు పెట్రోలు, డీజిల్ ధరలు పెంచాలని సూచించారు. ద్రవ్యవిధానం వైపు చూస్తే, ప్రస్తు తం ఉన్న సరళమైన విధానం.. ద్రవ్యోల్బణాన్ని 2 నుంచి 6 శాతం పరిధిలో ఉండేలా అనుమతిస్తుం దని వివరించారు. అయితే ఇంధన సంక్షోభం మరి కొన్ని వారాల పాటు కొనసాగితే, ద్రవ్యోల్బణాన్ని మించి, వృద్ధి క్షీణత ముప్పు తీవ్రంగా మారొచ్చని హెచ్ఎస్‌బీసీ అంచనా వేసింది.

రిటైర్మెంట్ టైమ్‌లో రూ.2 కోట్లు
పొందాలనుకుంటున్నారా?
రిటైర్మెంట్ టైమ్



పదవీ విరమణ తర్వాత ప్రశాంతమైన జీవితం గడపాలని ప్రతి ఉద్యోగి కలగంటాడు. ఈ నేపథ్యంలో రూ. 2 కోట్ల రిటైర్మెంట్ నిధి అనేది చాలా మందికి సాధారణ లక్ష్యంగా మారింది.

అయితే కేవలం బ్యాంకులో డబ్బు పొదుపు చేయడం ద్వారా ఈ లక్ష్యం సాధ్యం కాదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలిక ప్రణాళిక, క్రమబద్ధమైన పెట్టుబడులు, ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకున్న వ్యూహం అవసరం. ప్రస్తుతం నెలకు రూ. 50,000తో కుటుంబ ఖర్చులు నిర్వహించగలిగినా, వచ్చే 20 సంవత్సరాల్లో అదే జీవనశైలి కొనసాగించాలంటే మరింత పెద్ద నిధి అవసరం అవుతుంది. ద్రవ్యోల్బణం కారణంగా వస్తువుల ధరలు పెరుగుతుండటంతో, ఈ రోజు సరిపడే మొత్తం భవిష్యత్తులో తక్కువగా మారే అవకాశం ఉంది. అందుకే త్వరగా పెట్టుబడులు ప్రారంభించడం కీలకం.

ముఖ్యంగా సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌లు (ఎస్ఐపీలు) దీర్ఘకాలంలో కాంపౌండింగ్ ద్వారా పెద్ద మొత్తాన్ని సృష్టించడంలో సహాయపడతాయి. పెట్టుబడుల విషయంలో ఒకే మార్గాన్ని ఎంచుకోవడం ప్రమాదకరం. కేవలం సురక్షిత మార్గాలైన ఫిక్స్‌డ్ డిపాజిట్లు లేదా పూర్తిగా స్టాక్ మార్కెట్‌పై ఆధారపడటం రెండూ రిస్క్‌ను పెంచుతాయి. అందుకే పెట్టుబడులను విభజించడం ముఖ్యమైనది. ఈక్విటీ, డెట్, ఇతర సురక్షిత ఆస్తుల మధ్య సమతుల్యత ఉండేలా పోర్ట్‌ఫోలియోను రూపొందించుకోవాలి. ఇది మార్కెట్ హెచ్చుతగ్గుల ప్రభావాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

మరోవైపు స్టాక్ మార్కెట్ స్థిరంగా ఉండదు. పదవీ విరమణకు సమీపంలో మార్కెట్ పడిపోతే, పెద్ద నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఉదాహరణకు 30 శాతం పతనం జరిగితే రూ. 2 కోట్ల నిధి రూ. 1.6 కోట్లకు తగ్గిపోవచ్చు. ఈ రిస్క్‌ను తగ్గించేందుకు వయసు పెరుగుతున్న కొద్దీ ఈక్విటీ పెట్టుబడులను తగ్గించి, డెట్ ఫండ్‌లు లేదా ఫిక్స్‌డ్ డిపాజిట్ల వాటాను పెంచడం అవసరం. నిపుణుల ప్రకారం ద్రవ్యోల్బణాన్ని పట్టించుకోకపోవడం, మొత్తం డబ్బును ఒకే ఆస్తి వర్గంలో పెట్టడం, పెట్టుబడులను సమీక్షించకపోవడం వంటి పొరపాట్లు రిటైర్మెంట్ ప్రణాళికను దెబ్బతీస్తాయి. సరైన క్రమశిక్షణతో, ముందస్తు ప్రణాళికతో పెట్టుబడులు కొనసాగిస్తే, 20 ఏళ్లలో రూ. 2 కోట్ల నిధి నిర్మించడం సాధ్యమేనని వారు సూచిస్తున్నారు.

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం

సింగిడి

ఆర్మూర్‌లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్



నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి): ఆర్మూర్ పట్టణంలోని నారాయణ స్కూల్ లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్-1 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రిన్సిపాల్ రజనీ కుమారి మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యా పురోగతి, ప్రతిభలు, సాధనలను తల్లిదండ్రులకు ఆత్మవిశ్వాసంగా ప్రదర్శించారని తెలిపారు. ఈ కార్యక్రమం ఎస్ఎల్ సీ ప్రాముఖ్యతను స్పష్టంగా ప్రతిబింబించిందన్నారు. విద్యార్థుల్లో బాధ్యతాభావం, స్వీయ మూల్యాంకనాన్ని ప్రోత్సహిస్తుందని,సంభాషణ ప్రజెంటేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుందని, అభ్యాస ప్రక్రియలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను ఆవిష్కరించేందుకు సముచిత వేదికను ఎస్ఎల్ సీ తోడ్పడుతుందని, మెరుగుదలకు అవసరమైన అంశాలను గుర్తించేందుకు దోహదపడు తుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకట రమణ రెడ్డి, ఏజీఎం శివాజీ హాజరై కార్యక్రమాన్ని మరింత విశిష్టంగా తీర్చిదిద్దారు. జెడ్ సీవో లు అజీమా, కల్పన, వైస్ ప్రిన్సిపల్ శైలజ, ప్రవంతి, ఏవో నవీన్, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు సమగ్ర సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో, సమగ్ర విలువల ఆధారిత విద్య అందించాలనే నారాయణ స్కూల్ కట్టుబాటు మరోసారి ప్రతిఫలించిందన్నారు.

ప్రజావాణికి ఆలస్యంగా వస్తున్న అధికారులు

సమయపాలన పాటించని అధికారులపై ప్రజల అసంతృప్తి



గద్వాల ప్రతినిధి (సింగిడి): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండల కేంద్రంలో ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి కొన్ని శాఖల అధికారులు సమయపాలన పాటించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపించేందుకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అధికారులు ఆలస్యంగా, ఇష్టానుసారంగా, నిర్లక్ష్యంగా, హాజరవుతున్నా రని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాల్సి ఉండగా, ప్రారంభ సమయానికి కొందరు అధికారులు అందుబాటులో ఉండకపోవడంతో తమ సమస్యలను చెప్పుకునేందుకు వచ్చిన ప్రజలు నిరీక్షించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన ప్రజావాణిలో అధికారుల కుర్చీలు ఖాళీగా దర్శనమివ్వడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వివిధ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించేందుకు మండలంలోని మారుమూల గ్రామాల నుంచి ప్రజలు ఉదయాన్నే కార్యాలయానికి చేరుకుంటున్నప్పటికీ, సంబంధిత అధికారులు సమయానికి అందుబాటులో లేకపోవడంతో వారి సమయం వృథా అవుతోందని పేర్కొంటున్నారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాల్సిన అధికారులు ప్రజావాణి సమయానికే హాజరై ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖల ద్వారా పరిష్కారం చూపాలని కోరుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రజావాణి కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, నిర్ణీత సమయానికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి.

-ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిలి.



ఖమ్మం, (సింగిడి): ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివా కర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశిం చారు. కలెక్టరేట్ సమావేశ మంది రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. సింగరేణి మండలం పేరుపల్లి గ్రామానికి చెందిన 8వ వార్డు సభ్యులు బి. రమేష్ గ్రామంలో 6 లక్షల అక్రమ బిల్లుల చెల్లింపులు జరుగుతున్నా యని దీనికి సంబంధించి విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన రైతులు తమ గ్రామంలో అధికంగా పెసర పంట సాగు చేశామని మార్క్ ఫెడ్ సంస్థ ద్వారా పెసలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరగా, డిఎం మార్క్ ఫెడ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. -కల్లూరు మండలం పేరుపంచ గ్రామానికి చెందిన సత్యం సర్వే నెంబర్ 92/1/2 లోని ఎకరం పట్టా భూమి ఆక్రమణకు గురైందని దీనిపై విచారణ చేసి తన భూమి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కూసుమంచి మండలం తురకగూడెం గ్రామానికి చెందిన కొమ్ము భాగ్యలక్ష్మి తనకు ఫైలేరియా పెన్షన్ 2022 లో మంజూరు అయిందని, తనకు ఈమధ్య పెన్షన్ నిలిపి వేయడం జరిగిందని ఈ పెన్షన్ పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అవస రమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు.

ప్రభుత్వ కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్



బోధన్ ప్రతినిధి, (సింగిడి): బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సోమవారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్య మరియు సామాజిక సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్--1, 2 కోఆర్డినేటర్లు పి. శ్రీనివాస్, ఎస్. శ్వేత విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ నిక్కత్ కౌసర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో 60 మంది కూలీలు ఉండాలి:ఎంపీడీవో

కోడేరు (సింగిడి): కోడేరు మండలంలోని ఆయా గ్రామాలలో వి బి జి రాంజీ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో విజయ లక్ష్మి సోమవారం క్షేత్రస్థాయి అధికా రులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు 16 గ్రామపంచాయతీల్లో సోమవా రం నుంచి పనులు ముమ్మరం చేయాల న్నారు. ప్రగతిలో ఉన్న పనులకు 100 డిమాండ్లు నమోదు చేసి, ప్రతి గ్రామంలో 60 మంది కూలీలను విధుల్లోకి తీసుకురావాల న్నారు. నిర్లక్ష్యం వహిస్తే ఏపీవో ఈసీ చర్యలు తీసుకుంటామని ఆమె ఆదేశించారు.



పాఠశాల, ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విద్యార్థులకు నాణ్యమైన బోధన.. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి: కలెక్టర్ అంకిత్



చుంచుపల్లి, (సింగిడి): చుంచుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పాత కొత్తగూడెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్)ను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యాబో ధన, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల అభ్యసన స్థాయి, పారి శుద్ధ్యాన్ని పరిశీలించగా.. ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు, మం దుల నిల్వలు, సిబ్బంది హాజరు, ల్యాబొరేటరీ సేవలను తనిఖీ చేశారు.ముందుగా చుంచుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సం దర్శించిన కలెక్టర్ ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలిం చారు. అనంతరం వివిధ తరగతి గదులను సందర్శించి విద్యార్థు లతో నేరుగా మాట్లాడి పాఠ్యాంశాలపై వారి అవగాహనను తెలుసుకున్నారు. పదో తరగతి గదిలో ఉపాధ్యాయుడు అందుబాటులో లేకపోవడంపై ఆరా తీసి, సరైన సమాధానం లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధా నోపా ధ్యాయుడు రవికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల విద్యాభ్యాసా నికి ఆటంకం కలగ కుండా ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిం చాలని సూచించారు. పదో తరగతి ఫలితాలు, విద్యార్థుల ప్రస్తుత ప్రగతిపై వివరాలు తెలుసుకున్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

ఆరోగ్య కేంద్రంలో మందుల నిల్వల పరిశీలన

అనంతరం పాత కొత్తగూడెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్.. రోజువారీ ఓపీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ సుమారు 50 నుంచి 60 మంది వరకు ఓపీకి వస్తున్నట్లు అధికారులు వివరించారు. రోగుల సంఖ్యకు అనుగుణంగా వైద్య సేవలు, మందులు అందుబా టు లో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇన్‌పేషెంట్ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్ రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం మందుల స్టోర్‌ను తనిఖీ చేసి అవసరమైన



మందుల నిల్వలు, గడువు తేదీ లను పరిశీలించారు. గడువు ముగిసిన మందులను నిబంధనల ప్రకారం తొలగించాలని, అవసరమైన మందులు, వైద్య పరిక రాల కోసం ముందుగానే ఇండెంట్ పెట్టి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ల్యాబొరేటరీని పరిశీలిం చిన కలెక్టర్ రక్త పరీక్షలు, డెంగ్యూ, మలేరియా నిర్ధారణ పరీక్షల వివరాలను తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో అవ సరమైన పరీక్షా కిట్లు, మందులను ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పాఠశాలలు, ఆరోగ్యకేంద్రాల్లో ప్రజలకు అందుతున్న సేవలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందేలా అధి కారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో తహసీల్దార్ నాగరాజు, ఎంఈఓ నీరజ, పట్టణ ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్, నర్సులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొండ్రావుపల్లి గ్రామానికి సబ్‌స్టేషన్ కోసం స్థల పరిశీలన



కోడేరు (సింగిడి):కోడేరు మండల పరిధిలోని కొండరావుపల్లి గ్రామానికి విద్యుత్తు సబ్ స్టేషన్ మంజూరు కావడంతో సోమవారం నాడు సర్పంచ్ కొమ్ము కురుమయ్య యాదవ్ విద్యుత్ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలిం చారు. గతంలో ఎవరు కూడా సబ్‌స్టేషన్ గురించి మాట్లాడలేదని గ్రామస్తులు విద్యుత్ సబ్ స్టేషన్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని చెప్పడం తో వెంటనే సర్పంచ్ ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లారు స్పందిం చిన మంత్రి తక్షణమే కోండ్రావుపల్లి గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగిందని ఆయ న అన్నారు. మంజూరు కావడంతో విద్యుత్తు అధి కారులను పిలిపించుకొని స్థలాన్ని పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు. కొనరావుపల్లి గ్రామ ప్రజల చిరకాల కోరిక నెరవేరడంతో గ్రామస్తులు రైతులు సబ్ స్టేషన్ మంజూరు చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు ,మాజీ ఎంపీపీ కొత్త రామ్మో హన్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో సర్పంచ్తో పాటు వార్డు మెంబర్లు విద్యుత్తు అధికారి నరసింహ తదితరులు పాల్గొన్నారు .

స్వచ్ఛత హీ సేవాలో భాగంగా విద్యార్థులతో అవగాహన ర్యాలీ



గద్వాల బ్యూరో (సింగిడి): వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత హీ సేవా--2026 కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపల్ సిబ్బంది,్లానూ పాఠశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, చెత్తను రోడ్లపై మరియు బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిశుభ్రమైన వాతావరణాన్ని కాపాడడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు తమ ఇళ్లలోనే కాకుండా పాఠశాలలు, వీధులు, బహిరంగ ప్రదేశాల్లో కూడా పరిశుభ్రతను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఈ కార్యక్రమం ద్వారా సందేశాన్ని అందించారు. స్వచ్ఛమైన వడ్డేపల్లి నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పరిశుభ్రతను రోజువారీ జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మున్సిపల్ సిబ్బంది,్లానూ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంపై కార్పొరేట్ పంజా...

ఏఐకెఎంఎస్ జాతీయ మహాసభల్లో వక్తల ధ్వజం



ఖమ్మం ప్రతినిధి, (సింగిడి): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలు రైతులు, వ్యవసాయ కార్మికుల ప్రయో జనాలకు విరుద్ధంగా ఉన్నాయని ఏఐకెఎంఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అశీష్ మిట్టల్ విమర్శిం చారు. ఖమ్మంలో జరుగుతున్న ఏఐకెఎంఎస్ జాతీయ మహాసభల్లో భాగంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.రైతు ఉద్యమా నికి తలొగ్గి మూడు వ్యవసాయ చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకున్నప్ప టికీ, స్వేచ్ఛా వాణిజ్యం పేరుతో మళ్లీ రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేసేందుకు ప్రయ త్నిస్తోందని ఆరోపించారు. వ్యవసా య రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయ త్నాలను ఐక్య రైతు ఉద్య మాల ద్వారా ఎదుర్కొంటామని తెలిపారు. ఉత్తర భారతదేశంతో పాటు దక్షిణ భారతదేశంలోనూ రైతు ఉద్యమాలు బలోపేతం కావాల్సిన అవసరం ఉంద న్నారు. తెలంగాణలో భూస్వామ్య వ్యతిరేక పోరాటాల చరిత్ర ఏఐకెఎం ఎస్‌కు ఉందని, ప్రస్తుతం రాష్ట్రంలో భూ సమస్య లు, భూ మాఫియాకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. రైతులకు అధిక ధరలకు విద్యుత్ అందిస్తూ, కార్పొరేట్ సంస్థలకు తక్కువ ధరలకు విద్యుత్ అం దిస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలు వ్యవసా య రంగంలో ఆధునిక అభివృద్ధి నమూనా పేరుతో భూములను తీసుకుని యూకలిప్టస్ వంటి పంటలు సాగు చేయడం రైతులకు ఉపయోగపడే నమూనా కాదని పేర్కొన్నారు. కంపెనీ కాంట్రాక్ట్ మోడల్, జీరో బడ్జెట్ మోడల్ వంటి విధానాలు విఫల ప్రయోగాలేనని అన్నారు. ఢిల్లీలో రైతులు నెలల తరబడి శాంతియు తంగా ఉద్యమించి మూ డు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకునేలా చేసిన ట్లుగానే, స్వేచ్ఛా వాణిజ్య, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా మరోసారి ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.ఏఐకె ఎంఎస్ ఉపాధ్యక్షుడు నిర్భయ్ సింగ్ మాట్లాడు తూ... స్వేచ్ఛా వాణిజ్య విధానాల కారణంగా విదేశాల నుంచి పాలు, మొక్కజొన్న వంటి ఉత్పత్తులను దిగుమతి చేసుకునే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు వ్యవసాయ విధానాల్లో మార్పులు అవసర మని పేర్కొన్నారు.మహాసభల్లో రైతులు, వ్యవసాయ కార్మికులు, గిరిజనులు, ఆదివాసీల భూసమ స్యలు, పంటలకు గిట్టుబాటు ధరలు, రైతాంగ ఐక్య ఉద్యమాల భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తున్నట్లు వక్తలు తెలిపారు. ఈ బహిరంగసభలో ఏఐకెఎంఎస్ జాతీయ కార్యదర్శి బాల చంద్రషడంగి, కేదార్ సబల్, జెబజీత్, స్టాలిన్ బాబు, సెల్వరాజ్, రాబిన్ ఝా, ఐఎఫ్‌టీయూ జాతీయ నేత టి.శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం నేత చిట్టిపాటి వెంకటేశ్వ ర్లు, తెలంగాణ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న, గౌని ఐలయ్య, మామిడాల భిక్షపతి, వి.కోటేశ్వరరావు, బండారు ఐలయ్య, పీఓడబ్ల్యూ జాతీయ నేత గాదె ఝాన్సీ, ఏఐకెఎంఎస్ ఆహ్వాన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎంఎఫ్ గోపినాథ్, టి.వేణు తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

వైద్యరంగంలో పేదలకు సేవ చేయాలి: వక్తలు



గద్వాల ప్రతినిధి (సింగిడి): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకత్వంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శాలువాలు, పూలమా లలతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. అయిజకు చెందిన గీతిక, కళ్యాణ్ రాజ్, కంసలి హాసిని, నఫీస్, రాహిల్‌తో పాటు ఈడుగొన్పల్లికి చెందిన అశోక్, ఏక్లాస్‌పురానికి చెందిన శాంతికుమారి సీట్లు సాధించారు. కార్యక్రమానికి సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర నాయకులు ఎండి తాహెర్, బేడ బుడగ జంగం జిల్లా అధ్యక్షుడు అశ్వ మారెప్ప ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వైద్యరంగంలో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలకు వైద్య సేవలు అందించి వారి ఆరోగ్యానికి అండగా నిలవాలని సూచించారు. విద్యార్థుల విజయానికి తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులు అందించిన సహకారం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అయిజ ఆంజనేయులు మాదిగ, ఎస్పీ హనుమంతు మాదిగ, ఉప్పల దేవన్న మాదిగ, ఆర్‌అండ్‌బీ ఉద్యోగి క్రిస్టఫర్, ఎం ఎస్ ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి దేవరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



కపిల్ చిట్‌ఫండ్‌లో అంతా మోసం.?

చిట్టీ కట్టినా.. చెల్లింపు కోసం కన్నీళ్లే!

పాట పాడి 16 నెలలు గడిచినా రూ.7 లక్షలు అందని వేదన..

అధిక పెనాల్టీలు, కొర్రీల పేరుతో కాలయాపన చేస్తున్నారంటూ

బాధితుడు అర్వపల్లి రామ్మోహన్ రావు అండ్ రేవంత్ ఆరోపణ



ఖమ్మం, (సింగిడి): అవసరానికి ఆదుకుంటుంది. కష్టకాలం లో ఆసరాగా నిలుస్తుంది" అనే నమ్మకంతో చెమటోడ్చి సంపాదించిన కష్టార్జితాన్ని కపిల్ చిట్‌ఫండ్ లో దాచుకుంటే, చివరకు ఆ కుటుంబానికి గుండెకోతే మిగిలింది. ఆపదలో ఆదుకోవాల్సిన డబ్బుల కోసం నెలల తరబడి కాళ్ళరిగేలా తిరిగినా ఫలితం లేకపోవడమే కాకుండా, రకరకాల కొర్రీలు పెడుతూ మానసిక వేదనకు గురిచేస్తున్నారని ఇల్లందుకు చెందిన అర్వపల్లి రామ్మోహన్‌రావు, రేవంత్ కన్నీటి పర్యంతమయ్యారు.సోమవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితుడు రామ్మోహన్‌రావు తన ఆవేదనను వెలిబుచ్చారు. కపిల్ చిట్ ఫండ్ ఇల్లందు బ్రాంచ్ లో రూ. 15 లక్షల విలువైన రెండు చిట్టీలు వేసి, క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లిస్తూ వచ్చామని తెలిపారు. అయితే, ఒకసారి బ్రాంచ్ మేనేజర్ కి కట్టిన డబ్బులను సంస్థ ఖాతాలో జమ చేయకుండా కాలయాపన చేసి, తిరిగి తనపైనే భారీగా పెనాల్టీ విధించారని వాపోయారు. ఈ అన్యాయాన్ని గట్టిగా నిలదీసినందుకు, తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఇల్లందు బ్రాంచ్ నుండి ఖమ్మం బ్రాంచ్ కు మార్చేసి, తనకు తెలియకుండానే మరో ఇద్దరిని షూరిటీలుగా చేర్చు కున్నారని ఆరోపించారు. ?అంతటితో ఆగకుండా, తను పాడని మరో చిట్టీ నుండి పాడిన చిట్టీకి డబ్బును అనధికారికంగా బదిలీ చేశారని, ఖాళీ కాగితా లపై నోటీసుల పేరుతో నాటకమాడుతూ మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. చిట్టీ పాడి 16 నెలలు గడుస్తున్నా, రావాల్సిన రూ. 7 లక్షల పైకాన్ని (వడ్డీతో సహా) చెల్లించకుండా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని కన్నీరు మున్నీరయ్యారు. ?కపిల్ చిట్ ఫండ్ యాజమాన్యం తీరుపై ఇప్పటికే చిట్ రిజిస్ట్రార్, జిల్లా రిజిస్ట్రార్, ఐజీ, డిఐజీ లకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి, తనకు రావాల్సిన డబ్బులను వడ్డీతో సహా ఇప్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు. తక్షణమే న్యాయం జరగకపోతే, కపిల్ చిట్ ఫండ్ వల్ల నష్టపోయిన మిగతా బాధితులను, తమ కుటుంబ సభ్యులను కలుపుకొని ఖమ్మం చిట్ ఫండ్ కార్యాలయం ఎదుట మహా ధర్నా చేపడతామని హెచ్చరించారు.

ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ నర్సింగరావు



గద్వాల బ్యూరో (సింగిడి): ప్రజావాణికి వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నర్సింగ రావు అన్నారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా ఐడిఓసి సమావేశపు మందిరంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్‌కుమార్‌రెడ్డి, రాజ్ కుమార్ తో కలిసి అదనపు కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ వారం మొత్తం 65 ఫిర్యాదులు వచ్చాయ న్నారు. సీఎం ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి బుధవారం అన్ని శాఖల అధికారులు తమ సిబ్బందితో సమావేశాలు నిర్వహించి, ప్రజావాణి ఆర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులందరూ సకాలంలో హాజరు కావాలని, నిర్లక్ష్యం చూపే వారికి మెమోలు జారీ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. దివ్యాంగులకు సంబంధించిన పోస్టుల ఖాళీల వివరాలు, రోస్టర్ పాయింట్స్ రిజిస్టర్ లను ఆయా శాఖల వారీగా ఈనెల 30వ తేదీలోగా సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వివిధ వస్తువులతో ప్రతి సోమవారం కలెక్టరేట్లో స్టాల్ ఏర్పాటు చేస్తుండడంతో అధికారులు, ప్రజలు, కలెక్టరేట్ సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ఆర్మూర్, (సింగిడి): బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామంలో సోమవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కురి ఆనంద్ సి ఎంఆర్ఎఫ్ చెక్కులను తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాలెం గ్రామంలో లబ్ధిదారులకు 1, 34 వేల రూపాయలను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. ఆర్థిక సహాయం నిధుల మంజూరు కి బాల్కొండ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. ఆయన ప్రతి సంక్షేమ పథకాన్ని ఎలాంటి పైరవులకు తావు లేకుండా, నేరుగా దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారులకు ఆర్థిక సాయం నిధులు అందించేలా కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారుల తరపున సీఎం రేవంత్ రెడ్డికి, ఇన్చార్జ్ నాయకులు సునీల్ అన్నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ప

ప్రభాతనవ సింగిడి తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం
సింగిడి

సీఎం పర్యటనలో లోపాలకు తావివ్వొద్దు

అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలి.. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు: కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్, (సింగిడి): ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ఈ నెల 30న కరీంనగర్‌లో నూతన కలెక్ట రేట్ భవనాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో అధికా రులు సమన్వయంతో విధులు నిర్వహించి ఎలాంటి లోపాలకు తావివ్వొద్దని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ముఖ్యమంత్రి కార్యాలయ భద్రతా అధికారులు హెలి ప్యాడ్, నూతన కలెక్టరేట్ భవనం, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ శాఖలకు కేటాయించిన విధులను అధికారులు సమన్వయంతో, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండా లని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. రహదారులు--భవనాలు, అటవీ, విద్యుత్, ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.
పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, ముఖ్య మంత్రి పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. హెలిప్యాడ్, ముఖ్యమంత్రి కాన్వాయ్, గౌరవ వందనం, భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రాక నుంచి తిరుగు ప్రయాణం వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో భారీ కంచెలు ఏర్పాటు చేసి, వాహనాల నిలుపుదల ఏర్పాట్లను పర్య వేక్షించాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. సమా వేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, అద నపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీవో షర్మిల, ముఖ్యమంత్రి కార్యాలయ భద్రతా విభాగం అధికారులు ఎస్పీ రామ చందర్‌రావు, డీఎస్పీ శ్యామ్‌తో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగం ఆశ చూపి రూ.50 వేలు స్వాహా? ఎస్పీని ఆశ్రయించిన మహిళా..



జగిత్యాల ప్రతినిధి,(సింగిడి): మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌లో టీచర్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ. 50 వేలు తీసుకుని నాలుగేళ్లుగా కాలయాపన చేస్తున్నా రని ఆరోపిస్తూ ఓ మహిళ జగిత్యాల జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసింది. డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొంది. గొల్లపెల్లి మండలం చిల్వాకో డూర్ గ్రామానికి చెందిన ఆలియా ఫాతిమా అనే మహిళ ఈ మేరకు ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు ప్రకటనలో తెలిపింది. తనకు ఉర్దూ మీడియంలో పీజీ, బీఈడీ విద్యార్హతలు ఉన్నాయని, ఉద్యోగ నియామకాలు లేక చాలాకాలంగా ఉపాధి లేకుండా ఉన్నానని పేర్కొంది. ఈ క్రమంలో తన భర్త స్నేహితుడి ద్వారా జగిత్యాల జిల్లా మైనారిటీ వెల్ఫేర్ కార్యాలయంలో కాంట్రాక్టు పద్ధతిలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న మహమూద్ అలీ, తండ్రి జాఫర్ అనే వ్యక్తి పరిచయమయ్యాడని ఫిర్యాదులో తెలిపింది. తన విద్యార్హతలను పరిశీలించిన అనంతరం మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌లో టీచర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పాడని పేర్కొంది. ఉద్యోగం కోసం మొత్తం రూ.లక్ష ఖర్చవుతుందని, ముందుగా రూ. 50 వేలు చెల్లించాలని, ఉద్యోగం వచ్చిన తర్వాత మిగిలిన రూ. 50 వేలు ఇవ్వాలని చెప్పడంతో అతడిని నమ్మి, తాను తన భర్త కలిసి రూ. 50 వేలు చెల్లించినట్లు ఫిర్యాదుదారు తెలిపింది. అయితే డబ్బులు తీసుకున్నప్పటికీ నాలుగేళ్లు గడిచినా ఉద్యోగం ఇప్పించలేదని, ప్రతిసారీ ఏవేవో కారణాలు చెబుతూ కాలయాపన చేస్తున్నాడని ఆరోపించింది. ప్రస్తుతం తమకు డబ్బులు అవసరమై నగదు తిరిగి ఇవ్వాలని కోరుతున్నా ఇవ్వడం లేదని పేర్కొంది. తనపై ఎవరికైనా ఫిర్యాదు చేసినా, ఈ విషయం ఎక్కడైనా చెప్పినా డబ్బులు తిరిగి ఇవ్వనంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఫిర్యాదులో ఆరోపించింది. ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకుని నాలుగేళ్లుగా మోసం చేస్తున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తనకు రావాల్సిన రూ. 50 వేలు తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని ఎస్పీని కోరింది.

ఫోన్ సంభాషణ రికార్డు ఆధారం..

డబ్బులు తీసుకున్న విషయానికి సంబంధించి సదరు వ్యక్తితో జరిగిన ఫోన్ సంభాషణకు సంబంధించిన రికార్డు తన వద్ద ఉందని ఫిర్యాదుదారు పేర్కొంది. ఈ వ్యవహారంపై పోలీసులు విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని ఆమె కోరింది.

భగత్‌సింగ్ ఆశయాలు యువతకు మార్గదర్శకం

నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్,(సింగిడి): స్వాతంత్ర్య సమరయోధుడు షహీద్ భగత్‌సింగ్ ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకమని నగర మేయర్ కొల గాని శ్రీనివాస్ అన్నారు. భగత్‌సింగ్ జయంతి సందర్భంగా తీగలగుట్ట పల్లిలోని మేయర్ శిబిర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన భగత్‌సింగ్ త్యాగం, దేశభక్తి చిరస్మరణీయమన్నారు. 'ఇంక్విలాబ్ జిందాబాద్' నినాదంతో యువతలో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన మహనీయుడని కొనియాడారు. 23 ఏళ్ల వయసులోనే మాతృభూమి కోసం ఆయన చేసిన త్యాగం తరతరాలకు స్ఫూర్తిదాయకమన్నారు.భగత్‌సింగ్ చూపిన మార్గంలో నేటి యువత పయనిస్తూ దేశాభివృద్ధి, సమాజ సేవకు కృషి చేయాలని మేయర్ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నిఫా రాష్ట్ర సమన్వయకర్త కే. యాదవరాజు, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

అధికారులకు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ ఆదేశం



కరీంనగర్, (సింగిడి): కరీంనగర నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ డివిజన్ల నుంచి 21 దరఖాస్తులు అందాయి. నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ ఖాదర్ మొహియుద్దీన్, సహాయ కమిషనర్ రాజమనోహర్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధిత విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజావాణిలో పట్టణ ప్రణాళిక విభాగానికి 10, ఇంజనీరింగ్‌కు 5, పించన్లకు 4, రెవెన్యూకు 1, పారిశుధ్య విభాగానికి 1 చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ప్రధానంగా డివిజన్లలో అభివృద్ధి పనులు, ఆక్రమణల తొలగింపు, అనుమతులు లేని నిర్మాణాలు, ఆస్తి పన్ను సవరణ, నూతన ఆస్తుల నమోదు, ఇందిరమ్మ పథకం, పించన్లు, పారిశుధ్య సమస్యలపై ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వేగవంతంగా చర్యలు చేపట్టాలని సూచించారు.
కార్యక్రమంలో డీసీపీ బషీరొద్దీన్, ఏసీపీ వేణు, శ్రీధర్, డీఈ ఓం ప్రకాశ్, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయాలతో యువత ముందుకు సాగాలి



మల్లాపూర్, (సింగిడి): శివసేన యూత్ ఆధ్వర్యంలో విప్లవ వీరుడు భగత్‌సింగ్ జయంతి వేడుకలను కోత్త దాంరాజ్ పల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎగ్గరపు లింబాద్రి, ఉపసర్పంచ్ బద్దం హరీష్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం యువతతో కలిసి భగత్‌సింగ్ దేశానికి చేసిన సేవలు, త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భగత్‌సింగ్ దేశభక్తి, ధైర్యం, త్యాగ స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ దేశభక్తి, క్రమశిక్షణ, సమాజ సేవా భావంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వంశీధర్ రెడ్డి, వార్డు సభ్యులు బద్దం రామ్‌చందర్, సంతోష్, కాంతయ్య, శివసేన యూత్ సభ్యులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి రెండే రెండు దరఖాస్తులు



మల్యాల, (సింగిడి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తారు. అయితే సోమవారం మాత్రం ప్రజావాణి కార్యక్రమానికి రెండే రెండు దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. ప్రజావాణి కి 22 డిపార్ట్మెంట్ల కు గాను 13 డిపార్ట్మెంట్ల అధికారులు పాల్గొన్నరని అధికారులు వివరించారు.

ఘనంగా డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు జన్మదిన వేడుకలు

తెలంగాణ చౌక్‌లో కేక్ కట్ చేసి సంబరాలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు



కరీంనగర్, (సింగిడి): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగర డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావు జన్మదిన వేడుకలను నగరంలో ఘనంగా నిర్వహించారు. భగత్‌నగర్‌లోని ఆయన శిబిర కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. సునీల్‌రావు సమక్షంలో కేక్ కట్ చేసి, శాలువాలు కప్పి సత్కరించారు. అభిమానుల నినాదాలతో కార్యాలయ ప్రాంగణం సందడిగా మారింది.తెలంగాణ చౌక్‌లో ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి భారీ కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి, జిలేబీలు పంపిణీ చేశారు. సునీల్‌రావు ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండి ప్రజలకు మరింత సేవ చేయాలని అభిమానులు ఆకాంక్షించారు. జన్మదినం సందర్భంగా



భగత్‌నగర్‌లోని శ్రీ హరిహర క్షేత్రం అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జమ్మి, రామసీతా ఫలం, ఏకబిల్వం మొక్కలను నాటారు. శ్రీ మరకత భవానీ శంకర ఆలయం లోనూ నవగ్రహ పూజ, మృత్యుంజయ హోమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సునీల్‌రావు మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తల ప్రోత్సాహం, ప్రజల ఆశీస్సులే తనకు బలమని అన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా నగర సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, దాసరి రాజ్ ప్రభాకర్, ఆలయ అర్చకులు, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సంఘాల ప్రతినిధులు, కాలనీ వాసులు, అభిమానులు పాల్గొన్నారు.

ఓటు హక్కును కాలరాసుతున్న కేంద్ర ప్రభుత్వం

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం,ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ కరీంనగర్‌లో కాంగ్రెస్ భారీ నిరసన, ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్, మోదీ, అమిత్ షా దిష్టిబొమ్మల దహనం



కరీంనగర్, (సింగిడి): ఓట్ల అక్రమ తొలగింపును అరికట్టి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం నేతృత్వంలో ఇందిరాచౌక్ నుంచి కలెక్టరేట్ వం-కు కార్యకర్తలు ర్యాలీ చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సంద ర్భంగా డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, డా. బీఆర్ అంబేద్కర్ అందించిన ఓటు హక్కును కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని ఆరోపించారు. ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాలని, జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘంలోని ఇద్దరు కమిషనర్లు ఆయన నిర్ణయాలను పలుమార్లు వ్యతిరేకించినట్లు వచ్చిన వార్తలను ఆయన ప్రస్తావించారు.మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వం పల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తమైనప్పటికీ వాటిని పట్టించుకోలేదని ఆరోపిం చారు. ఎన్నికల సంఘం పారదర్శకంగా, స్వతంత్రంగా వ్యవహరిం చాలని కోరారు.కరీంనగర్ అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు మాట్లాడుతూ, ఓట్ల అక్రమ తొలగింపుపై కాంగ్రెస్ గతంలో చేసిన ఆరోపణలకు తాజాగా వెలుగులోకి వచ్చిన అంశాలు బలం చేకూరుస్తు న్నాయని అన్నారు. తొలగించిన ఓట్లను పునరుద్ధరించి ఓటర్ల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు.మాజీ సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ,



కరీంనగర్‌లో ఒక చిన్న రేకుల షెడ్డులోనే పెద్ద సంఖ్యలో ఓట్లు నమోదైనట్లు ఆరోపించారు. ఓటర్ల జాబితాను సమగ్రం గా పరిశీలించి అక్రమాలను తొలగించాలని కోరారు. కాంగ్రెస్ నేతలు ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి, పురు మల్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్‌కు మార్ తదితరులు మాట్లాడుతూ, ఓటు హక్కు పరిరక్ష ణకు ఎన్నికల సంఘం బాధ్యతా యుతంగా వ్యవహరిం చాలని కోరారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు పారదర్శక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఒడితెల ప్రణవ్‌బాబు,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య, మైనారిటీ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ తాజోద్దీన్,పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకులు, అనుబంధ సం ఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు

కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులు



కరీంనగర్, (సింగిడి): బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు భగత్‌సింగ్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి న్యాయవాదులు నివాళు లర్పించారు.అసోసియేషన్ అధ్యక్షుడు గద్దం లక్ష్మణ్ మాట్లాడుతూ, చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమం పట్ల ఆకర్షితుడై, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి భగత్‌సింగ్ అని కొనియాడారు.కార్యక్రమంలో న్యాయవాదులు కుసుంబ కృష్ణారావు, శ్రవణ్‌కుమార్, మహేందర్‌రెడ్డి, బీమా సాహెబ్, ప్రధాన కార్యదర్శి సీహెచ్ కిరణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి సుంకె దేవకిషన్, సాంస్కృతిక, క్రీడల కార్యదర్శి బెజ్జంకి శ్రీకాంత్, సీనియర్ కార్యవర్గ సభ్యులు చెల్లోజు భూమాచారి, మదన్‌మోహన్, అనురాధ, జూనియర్ కార్యవర్గ సభ్యుడు శాంతికుమార్‌తో పాటు పలువురు సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

బెజ్జంకి మండలంలోని కల్లేపల్లిలో ఘనంగా పోషకాహార మహోత్సవం



బెజ్జంకి, (సింగిడి): కల్లేపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం పోషకాహార మహోత్సవం ఘనంగా నిర్వహించారు.అన్నప్రాసన కార్యక్రమం అలాగే బేబీ కిట్స్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బిగుల్ల మోహన్ ఉపసర్పంచ్ వినీత్ గౌడ్, అంగన్వాడీ మండల సూపర్వైజర్ నాగరాని హాజరయ్యారు.గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల తల్లులకు పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.అయన మాట్లాడుతూ బయట దొరికే కుర్ కురేలు,బిస్కెట్ల కంటే మన ఇంట్లో పండించే ఆకుకూరలు,పప్పులు,చిరుధాన్యాలలో, పప్పు ధాన్యాలు,గుడ్డు, పాలు ఎక్కువ బలం ఉంది.అనంతరం చిన్నారులకు బరువు, ఎత్తు పరీక్షలు నిర్వహించి, గుడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులుభారతి, ప్రైమరీ ప్రధానోపాధ్యాయులునజీర్ ఉపాధ్యాయులు భూలక్ష్మి,అనురాధ, కవిత,ఆశా వర్కర్లు, ఏఎన్ఎం, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తిప్పారపు సురేష్ మృతి



బెజ్జంకి, (సింగిడి): బెజ్జంకి మండలం గుగ్గిళ్ల చౌరస్తా సమీపంలోని రాజీవ్ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తిప్పారపు సురేష్ (45) మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.తిప్పరాపు సురేష్ తన ద్విచక్ర వాహనంపై కరీంనగర్ నుంచి సిద్దిపేట వైపు వెళ్తుండగా రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన సురేష్‌ను 108 అంబులెన్స్‌లో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అనంతరం మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున 3:01 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య రజిత ఫిర్యాదు మేరకు బెజ్జంకి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.సీసీ కెమెరా దృశ్యాలు,ఇతర ఆధారాలను పరిశీలిస్తూ ప్రమాదానికి కారణమైన వాహనం, డ్రైవర్‌ను గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారు.

నర్సింగిలో సెక్యూరిటీ వ్యవస్థ పటిష్టం..

పోలీసుల సమావేశం, ఏజెన్సీలకు కఠిన మార్గదర్శకాలు

రాజేంద్రనగర్, (సింగిడి): నివాస సముదాయాలు, గేటెడ్ కమ్యూనిటీలు, విల్లాల్లో భద్రతా ప్రమాణాలను మరింత పటిష్టం చేయాలని నర్సింగి పోలీసులు స్పష్టం చేశారు. నర్సింగి పోలీస్ స్టేషన్‌లో అడిషనల్ డీసీపీ ఉదయ్ కుమార్ రెడ్డి సమక్షంలో, ఎస్‌హెచ్ఓ, డీఐ ఆధ్వర్యంలో సెక్యూరి టీ ఏజెన్సీల ప్రతినిధులు, సెక్యూరిటీ గార్డులు, ఫెసి లిటీ మేనేజర్లు, గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్ ప్రతినిధులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వ హించారు. అధికారులు మాట్లాడుతూ ప్రజల భద్రతలో సెక్యూరిటీ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని, విధుల నిర్వహణలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని హెచ్చరించారు. భద్రతా పరమైన పర్యవేక్షణలో భాగంగా సెక్యూరిటీ ఏజెన్సీల సర్టిఫికెట్లు, (పసారా) రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలించి కీలక ఆదేశాలు జారీ చేశారు.విధి నిర్వహణలో నిద్రించడం, విధుల్లో ఉండగా అనవసరంగా మొబైల్ ఫోన్లు వాడటం నిషిద్ధం. గార్డులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలన్నారు. విల్లాలు, అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీల్లోకి ప్రవేశించే ప్రతి వ్యక్తి, వాహనం వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లు, పార్కింగ్ ప్రాంతాలు ఇతర కీలక ప్రదేశాల్లో జజుఎ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలి. అవసరమైన ప్పుడు సీసీటీవీ ఫుటేజీని పోలీసులకు అందజేసేలా భద్రపరచాలి. సెక్యూరిటీ ఏజెన్సీలు చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్ తగిన ధృవీకరణ పత్రాలు ఉన్న సిబ్బందినే నియమిం చాలి. ప్రైవేట్ గార్డుల గుర్తింపు, చిరునామా వివరాలను ముందే ధృవీకరిం చుకోవాలి. ఫైర్ సేఫ్టీ సాధనాలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు సిద్ధంగా ఉంచుకో వాలి. అత్యవసర పరిస్థితుల్లో గార్డులు, ఫెసిలిటీ మేనేజర్లు పోలీసులు తక్షణమే స్పందించేలా సమన్వయ వ్యవస్థ ఉండాలి. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు,వాహనాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ విషయంలో నిబంధనలు ఉల్లం ఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని నర్సింగి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి. విష్ణువర్ధన్ రెడ్డి హెచ్చరించారు. నర్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని విల్లాలు, అపార్ట్‌మెంట్లు, సెక్యూరిటీ ఏజెన్సీలు తమ పరిధిలోని భద్రతా ఏర్పాట్లను నిరంతరం సమీక్షించుకోవాలని సూచించారు.

రాష్ట్రస్థాయి వుషూ పోటీలకు మానేరు విద్యార్థిని ఎంపిక

అండర్-17 విభాగంలో ప్రతిభ.. ఎన్.అక్షితను అభినందించిన,విద్యాసంస్థల డైరెక్టర్ సునీతారెడ్డి



కరీంనగర్, (సింగిడి) హైదరా బాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించనున్న 70వ రాష్ట్ర స్థాయి పాఠశా లల అండర్-17 వుషూ ఛాం పియన్‌షిప్ పోటీలకు కరీం నగర్ మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థిని ఎన్. అక్షిత ఎంపికైంది. కరీంనగర్‌లో ఆది వారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి వుషూ పోటీల్లో అక్షిత 56 కిలోల లోపు విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ సంద ర్భంగా సోమవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మానేరు విద్యాసం స్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి అక్షితను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ రాణించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.విద్యార్థిని అక్షితను మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, ప్రిన్సిపాల్ జి. సరితారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు మహేం దర్, అఖిల, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో అల్ఫోర్స్ విద్యార్థి ప్రతిభ

అండర్-15 బాలుర విభాగంలో రజత పతకం.. అభినందించిన,విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి



కరీంనగర్, (సింగిడి): రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి జి. శివాస్ ద్వితీయ స్థానం సాధించి రజత పతకంతో పాటు రన్నరప్ ట్రోఫీని కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్‌రెడ్డి విద్యార్థిని సన్మానిం చి అభినందిం చారు. హైదరాబాద్‌లో ఈ నెల 18 నుంచి 20 వరకు తెలంగాణ రాష్ట్ర చెస్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్-15 బాలుర విభాగంలో శివాస్ ఈ ఘనత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డా. నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, చెస్ విద్యార్థుల్లో ఏకాగ్రత, సృజనాత్మకత, తార్కిక ఆలోచనా శక్తిని పెంపొందిస్తుందని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించడంతో పాటు స్నేహభావం, క్రమశిక్షణ, సమన్వయాన్ని పెంపొందించేందుకు దోహదపడ తాయని తెలిపారు. విద్యార్థులకు నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వివిధ క్రీడల్లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు.రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన శివాస్‌ను అభినందిస్తూ భవ

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం

సింగిడి

ఇల్లందకుంట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా గూడెపు ఓదేలు



జమ్మికుంట, (సింగిడి): ఇల్లంతకుంట మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మల్యాల గ్రామానికి చెందిన గూడెపు ఓదెలు ను రాష్ట్ర చైర్మన్ మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియమిం చారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు చేతుల మీదుగా అందజేశారు. అనం తరం ఈ విషయంపై ఓదెలు మాట్లాడుతూ టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు గూడెపు ఓదేలు కు హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ నియామక పత్రం అందించడం జరిగిందని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ అవకాశాన్నికల్పించిన టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణకి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ హుజురాబా ద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిత్యం కృషి చేస్తానని గూడెపు ఓదెలు తెలిపారు.

దళిత ద్రోహి.. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

దళితుల అకౌంట్లో నే దళిత బంధు నిధులు దళిత బంధు ఆత్మగౌరవ సభలో ప్రణవ్



జమ్మికుంట,(సింగిడి):దళిత బంధు నిధుల విషయంలో దళితులను మోసం చేసి వారికి నిధులు రాకుండా అడ్డుకున్న దళిత ద్రోహి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు ధ్వజ మెత్తారు. జమ్మికుంట పట్టణంలో దళిత బంధు ఆత్మ గౌరవ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడే ప్రతి మాట అబద్ధమని సోషల్ మీడియా వేదికగా కొత్త డ్రామాకు తెరతీస్తూ లబ్ధిదారుల అకౌంట్లో ఉన్న డబ్బులు 50 కోట్ల రూపాయలు వెనుకకు తీసుకున్నారని చెప్పడంలో నిజం లేదని మండిపడ్డారు. అసత్యపు మాటలతో దళితులను మోసం చేస్తూ నిధులు వెనుకకు వెళ్లాలని నిరూపించాలని లేకపోతే ముక్కు నేలకు రాసి దళితులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దళిత సామాజిక వర్గాన్ని ఎన్నికల సమయంలో వాడుకోవడమే తప్ప వారి సంక్షేమం కోసం ఆలోచించిన వాడైతే ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో నిధులు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. మొదటినుండి దళిత సమాజానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యతిరేకమని దళితులు ఆయన మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని నిధులు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేసేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మండలాధ్యక్షుడు పరశురామారావు కాంగ్రెస్ నాయకులు సాయిని రవి పర్లపల్లి నాగరాజు రాచపల్లి సాగర్ మొలుగూరి సదయ్య గూడెపు సారంగపాణి దొడ్డే సదానందం కౌన్సిలర్లు చందా రాజు పాతకాల అనిల్ యాట్ల అశోక్ పొనగంటి విష్ణు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నో కుటుంబాలకు ఆపన్నహస్తం సిఏం సహాయనిధి

26 మందికి రూ.12 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేసిన, సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి



కరీంనగర్, (సింగిడి): వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. ముకరంపురలోని తన కార్యాలయంలో బుధవారం 26 మంది లబ్ధిదారు లకు మొత్తం రూ. 12 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, 30 నెలల క్రితం ఏర్పాటు చేసిన సహాయ కేంద్రం ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, ఇప్పటివరకు దాదాపు వెయ్యి మందికి పైగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశామని తెలిపారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చెక్కులు పొందిన వారిలో ముప్పిడి స్వప్న, గట్టు కమల, ఎండీ కలీమొద్దీన్, పెనుకుల సాయికిరణ్, తాటికొండ రాజిరెడ్డి, చిప్ప శంకరమ్మ, షమీద్ బేగం, షేక్ షకీల్ అహ్మద్, పెరుక రాజేందర్, బి. కుమారస్వామి, చిప్ప రవీందర్ తదితరులు ఉన్నారు.

మాచనపల్లి వాసుకి దక్కిన అరుదైన గౌరవం

గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా పొందిన లింగారెడ్డి

జమ్మికుంట, (సింగిడి):జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ కాటిపల్లి లింగారెడ్డి, ఉస్మానియా విశ్వ విద్యాలయం కామర్స్ విభాగం లో కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార సంస్థలలో ఆర్థిక సాంకేతిక సేవలు అనే అంశం పై ఆచార్య కనుకుంట్ల శంకరయ్య ఆధ్వర్యంలో చేసిన పరిశోధనకు గాను విశ్వ విద్యాలయం ప్రకటించిన డాక్టరేట్ పట్టా ను హైదరాబాదులో జరిగిన85 వ స్నాతకోత్సవం లో విద్యాలయం ఛాన్సలర్ రాష్ట్ర గవర్నర్ శివప్రసాద్ శుక్ల చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందు కున్నారు. ఈ కార్యక్రమంలో, భారత్ బయోటెక్ డైరెక్టర్(ప్రముఖ శాస్త్ర వేత్త డాక్టర్ కృష్ణా ఎల్లా, ఉస్మానియా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి , ప్రొఫెసర్ పాట్రిక్ అంటోని, ప్రొఫెసర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ ప్రభుత్వ పాఠశాలలో క్రీడా పోటీలను ప్రారంభించిన చైర్మన్



జమ్మికుంట,(సింగిడి): జమ్మికుంట ప్రభుత్వ బాలుర పాఠశాలలో క్రీడా పోటీలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ జమ్మికుంట పట్టణ పరిధిలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలను మండల విద్యాధికారి హేమలత పట్టణ ఎస్సై రమేష్ తో కలిసి ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని క్రీడలతో మానసిక శారీరక ప్రశాంతత లభిస్తుందని చాలామంది పిల్లలు ఈ రోజుల్లో మైదానంలో ఆడకుండా కేవలం మొబైల్ ఫోన్లో ఎక్కువసేపు గడుపుతున్నారని అది మంచి అలవాటు కాదని కచ్చితంగా క్రీడా మైదానంలో ఆటలు ఆడుకోవాలని సూచించారు. క్రీడలలో పాల్గొనబోతున్న విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థిని విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో పాల్గొని గెలుపొందిన తర్వాత వచ్చే సర్టిఫికెట్ తో భవిష్యత్తులో స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు లభిస్తాయని మెరుగైన విద్యా కు అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు సంపాదించి వివిధ శాఖల్లో స్థిరపడ్డారని భవిష్యత్తులో మీరు కూడా ఆటల పోటీల్లో గెలిచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హేమలత అతను ఎస్సై రమేశ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు ఉపాధ్యాయులు. ప్రేమలత,శ్రీలత,రేణుకా, ప్రవీణ్,శ్రీను,భగత్,తదితరులు పాల్గొన్నారు..

కాళోజీ జయంతి సందర్భంగా ఘన నివాళి

తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ కమిషనరేట్‌లో కార్యక్రమం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



కరీంనగర్, (సింగిడి):ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి, తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సమాజానికి, తెలుగు సాహిత్యానికి కాళోజీ అందించిన సేవలను కొనియాడారు. "అన్యాయాన్ని ఎదిరిస్తేనే మనిషి" అనే సందేశంతో ప్రజల్లో చైతన్యం నింపిన మహనీయుడు కాళోజీ అని పేర్కొన్నారు. ఆయన రచనలు, ఆలోచనలు సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ భాష, యాసకు కాళోజీ విశేష గుర్తింపు తీసుకొచ్చారని, ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని కాళోజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

పంట మార్పిడి పై రైతులకు క్షేత్ర ప్రదర్శన

ఆరుతడి పంటల సాగు వైపు రైతులు దృష్టి సారించాలి మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్



జమ్మికుంట, (సింగిడి): అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ సంస్థ కరీంనగర్ వారి సౌజన్యంతో జమ్మికుంట మండలంలోని మడిపల్లి, తనుగుల, వావిలాల గ్రామాలలో క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ తెలిపారు.మడిపల్లి గ్రామంలో పంట మార్పిడి పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించి ప్రస్తుత ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల్లో పంటల మార్పిడి, ఆరుతడి పంటల సాగు చేయాలని సూచించారు.వావిలాల గ్రామంలో వరి పంటలో జీవ ఎరువుల వాడకం పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించి భూమిలో అందుబాటులో లేని రూపంలో ఉన్న భాస్వరం, పొటాష్ ఎరువులను మొక్కలకు అందే విధంగా చేస్తాయని తెలిపారు.తనుగుల గ్రామంలో వరి పంటలో నానో ఎరువుల వాడకం పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించి రసాయన ఎరువుల వాడకాన్ని పంట అవసరం మేరకే వాడుకుంటూ నానో ఎరువులను స్ప్రే రూపంలో ఉపయోగించుకోవడం వలన నేల ఆరోగ్యం, పంట ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు.పంటల సాగు లో ఎదురయ్యే సమస్యలపై సలహాలు కొరకు స్థానిక కెవికె శాస్త్రవేత్తలను కానీ, వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

ఎన్‌హెచ్-563 ప్రయాణానికి సిద్ధం

రూ.1,641 కోట్లతో నిర్మించిన హనుమకొండ, కరీంనగర్ జాతీయ రహదారి పై ట్రయల్ రన్ కొనసాగుతోంది. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డిప్యూటీ మేయర్ సునీల్‌రావు



కరీంనగర్, (సింగిడి):భారత్‌మాల పరియోజన పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం రూ. 1,641 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన హనుమకొండ-కరీంనగర్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-563) ప్రయాణానికి పూర్తిగా సిద్ధమైందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు తెలిపారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు వాహనాల ప్రయోగాత్మక ప్రయాణాన్ని నిర్వహిస్తున్నారని, త్వరలోనే రహదారిని అధికారికం గా ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. 68 కిలోమీటర్ల మేర నాలుగు వరుసలుగా నిర్మించిన ఈ రహదారిపై గంటకు 100 కిలోమీటర్ల వేగంతో వాహనాలు ప్రయాణించేలా రూపకల్పన చేశారని పేర్కొన్నారు. రహదారిలో 9 భారీ వంతెనలు, వంతెనలు, 23 చిన్న వంతెనలు, 25 అండర్‌పాస్‌లు, అలాగే శంకరపట్నం, మానకొండూర్, హుజూరాబాద్ తదితర ప్రాంతాల్లో బైపాస్ రహదారులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధునాతన రవాణా నిర్వహణ వ్యవస్థ, నిఘా కెమెరాలు, సౌర విద్యుత్ దీపాలు, ప్రమాదాల సమయంలో తక్షణ స్పందనకు ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. హనుమకొండ, వరంగల్ నుంచి కరీంనగర్‌కు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుందని, సుమారు 45 నిమిషాల్లో చేరుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఈ రహదారి కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ కృషితో సాకారమైందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు, జరుగుతున్నాయని పేర్కొన్నారు.కరీంనగర్, జగిత్యాల జాతీయ రహదారి అభివృద్ధికి దాదాపు రూ. 2 వేల కోట్లతో టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, రానున్న రెండేళ్లలో ఆ రహదారిని కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు సునీల్‌రావు తెలిపారు. కరీంనగర్ నగర అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా నిధులు సమకూరుతున్నాయని, నగర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు.కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ నాయకత్వంలో రాబోయే రోజుల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని సునీల్‌రావు పేర్కొన్నారు.

పారమిత పాఠశాలలో ప్రతిభకు ప్రోత్సాహం

46 మంది విద్యార్థులకు రూ.6.05 లక్షల నగదు పురస్కారాలు



కరీంనగర్, (సింగిడి): విద్యార్థుల్లో విద్యాపరమైన ప్రతిభతో పాటు క్రీడా, సాంస్కృతిక రంగాల్లోని నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు పారమిత ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలను అందజేశారు. 2025--26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థుల ప్రతిభను పరిగణనలోకి తీసుకుని 46 మందిని ఎంపిక చేశారు.ప్రతి తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ. 25 వేలు, రెండో స్థానానికి రూ. 20 వేలు, మూడో స్థానానికి రూ. 15 వేలు, నాలుగో స్థానానికి రూ. 10 వేలు, ఐదో స్థానానికి రూ. 5 వేల చొప్పున నగదు పురస్కారాలు అందజేశారు. మొత్తం రూ. 6. 05 లక్షల నగదు బహుమతులను విద్యార్థులకు అందించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా పాఠశాల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ, విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి సరైన సమయంలో ప్రోత్సహించడమే తమ లక్ష్యమన్నారు. 'ప్రతిభను గుర్తిద్దాం--ప్రోత్సహిద్దాం--భవిష్యత్తును నిర్మిద్దాం' అనే లక్ష్యంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంపొందించడంతో పాటు ఉన్నత విద్య వైపు అడుగులు వేయడానికి ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు.విజేత విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఆయన అభినందించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన ప్రసాదరావు, రశ్మిత, రాకేశ్, ప్రాచీ, అనుకర్‌రావు, వినోదరావు, యు.వి. ఎం. ప్రసాద్, హనుమంత రావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, శ్రీకర్, గోపీకృష్ణ, శర్మిష్ఠ, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో ఘనంగా అస్మిత ఖేలో ఇండియా రగ్బీ పోటీలు

క్రీడలతో యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందుతాయి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్, (సింగిడి): యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు బాలిక లను క్రీడల వైపు ప్రోత్సహించాలనే లక్ష్యంతో నిర్వహిం చిన అస్మిత ఖేలో ఇండియా నగరస్థాయి రగ్బీ పోటీలు కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా జరిగాయి. నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు ఉన్నత స్థాయిలో మంచి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియా–అస్మిత వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని యువత, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తోందన్నారు. ప్రతిభావంతులకు జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు కల్పించడమే వీటి లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా బాలికలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లాలో రగ్బీ క్రీడ అభివృద్ధికి కృషి చేస్తున్న రగ్బీ సంఘం ప్రతినిధులను మేయర్ అభినందించారు. ఇటువంటి పోటీలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల క్రీడాకారులకు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు చక్కని వేదికగా నిలుస్తాయని అన్నారు.

పర్యాటక అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

ప్రతి జిల్లాకు ప్రత్యేక నోడల్ అధికారి. ప్రాచీన గ్రంథాల డిజిటలీకరణకు చర్యలు, రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఏ. వాణి ప్రసాద్



కరీంనగర్, (సింగిడి): ప్రతి జిల్లాలోని ప్రత్యేక పర్యాటక సామర్థ్యాన్ని గుర్తించి, మూడేళ్ల సమగ్ర పర్యాటక కార్యాచ రణ ప్రణాళికను రూపొందించి పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్రపర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఏ. వాణి ప్రసాద్ జిల్లా కలె క్టర్లను ఆదేశించారు.బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో పర్యాటక అభివృద్ధి, జ్ఞాన భారతం మిషన్ అమలుపై ఆమె వీడియో సమావేశం నిర్వహించారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రతి జిల్లాలో పర్యాటక కార్యక్రమాల సమన్వయానికి ప్రత్యేక నోడల్ అధికారిని నియమించాలని వాణి ప్రసాద్ సూచించారు. సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 142 వారాంతపు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, పెట్టుబడి అవకాశాలు, ప్రచార కార్యక్రమాలను రూపొందించాలని సూచించారు. పర్యాటక ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానంలో చేపట్టగల ప్రాజెక్టులను గుర్తించి, ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రాజె క్టు ప్రతిపాదనలు, సాధ్యాసాధ్యాల నివేదికలు, అవసరమైన పత్రాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు, అందుబా టులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించడంతో పాటు, సామాజిక బాధ్యత నిధులు, వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా వనరులను సమీకరించాలని తెలిపారు. జ్ఞాన భారతం మిషన్‌లో భాగంగా చారిత్రక ప్రదేశాలు, దేవాలయాలు, ఇతర ప్రాంతాల్లో ఉన్న ప్రాచీన గ్రంథాలు, శాసనాలు, తాళపత్ర గ్రంథాలను గుర్తించి సంరక్షించాలని సూచించారు. ప్రతి జిల్లాలో సమగ్ర సర్వే నిర్వహించి, వాటిని డిజిటలీకరించి భవిష్యత్ తరాలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లను నోడల్ అధికారులుగా నియమించాలని సూచించారు.పర్యాటక ప్రాంతాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, భద్రతా కెమెరాలు, సూచిక బోర్డులు, సమాచార కేంద్రాలు, స్థానిక మార్గదర్శకులు, ఆహార కేంద్రాలు, దివ్యాంగులకు అనుకూల మార్గాలు, రహదారి సౌకర్యాలు వంటి ప్రాథమిక వసతులను ప్రాధాన్యతా క్రమంలో కల్పించాలని అన్నారు. రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో 16 వారసత్వ ప్రదేశాలను గుర్తించి, వాటి అభివృద్ధికి రూ. 8. 45 కోట్లతో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రతి జిల్లాకు ప్రత్యేక పర్యాటక గుర్తింపు, ప్రచార వ్యూహాన్ని రూపొందించి, ముఖ్య పర్యాటక ప్రాంతాలను ప్రధాన ఆకర్షణలుగా అభివృద్ధి చేయాలని వాణి ప్రసాద్ సూచించారు. చలనచిత్ర పర్యాటకం, ప్రపంచ పర్యాటక దినోత్సవం వంటి కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు పర్యాటక అభివృద్ధి సంస్థ సహాయ కార్యనిర్వహణ ఇంజనీర్ జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నిర్వహించాలి

పీస్ కమిటీ సమావేశంలో రూరల్ సీఐ పులి వెంకట్



జమ్మికుంట(సింగిడి): ఇల్లంద కుంట పోలీస్ స్టేషన్ పరిధిలో సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి వెంకట్ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి వివిధ వర్గాల ప్రతినిధు లు, మత పెద్దలు,స్థానిక ప్రముఖులు హాజర య్యారు. ఈ సందర్భంగా రాబోయే వినాయక చవితి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడంపై చర్చించారు. సమాజంలో మత సామరస్యాన్ని, శాంతిభద్రతలను కాపాడటంలో పీస్ కమిటీ సభ్యుల పాత్ర ఎంతో కీలకమని సీఐ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సభ్యులకు సిఐ కొన్ని సూచనలు చేశారు. సామాజిక మాధ్యమాలపై నిఘా సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు, రెచ్చగొట్టే సందేశాలు వదంతులను ఎవరూ నమ్మవద్దని, ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని స్పష్టం చేశారు. ఏ ప్రాంతంలోనైనా చిన్నపాటి వివాదాలు లేదా అనుమానాస్పద వ్యక్తుల కదలికలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సామరస్య పూర్వక అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో, సంప్రదాయబద్ధంగా పండుగలను జరుపుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించడానికి ప్రయత్నించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పీస్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

జమ్మికుంట, (సింగిడి):జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ .బీ రమేష్ అధ్యక్షతన ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. అధ్యాపకఅధ్యాపకేతర సిబ్బంది కలసి కాళోజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కాళోజీ మహోన్నత వ్యక్తిత్వం కలవాడని, తెలంగాణ భాష, యాస, సంస్కృతి కోసం నిరంతరం పాటు పడ్డారని అన్నారు. తెలంగాణ వాడుక భాష పదాల ప్రత్యేకత గురించి వివరించారు. కాళోజీ జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని దేశ అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ మురాడి శ్యామల మాట్లాడుతూ తెలంగాణ భాషా, సాహిత్యం ప్రాముఖ్యతను గురించి వివరించారు.కాళోజీ కవితలను ఉదహరిస్తూ కాళోజీ వ్యక్తిత్వాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఓదెలు కుమా ర్ , అకడమిక్ కో-ఆర్డినేటర్ డా, కే. రాజేంద్రం ,స్టాఫ్ క్లబ్ సెక్రెటరి డా, కే.గణేష్ , ఉమా కిరణ్ , డాక్టర్ కే. మాధవి , డాక్టర్ రాజ కుమార్ , కిరణ్ కుమార్ , డాక్టర్ పీ.స్వప్న, డాక్టర్ ఎంబాడి రవి, పీ.శ్రీనివాస్ రెడ్డి , ఎల్. రవీందర్ , డాక్టర్ ఎన్ శ్రీనివ

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం

సింగిడి

గురుకులానికి సొంత భవనం ఎప్పుడొస్తుంది

కేటాయించిన భూమిని కాపాడండి విద్యార్థుల ఇబ్బందులు తీర్చండి



సుల్తానాబాద్, (సింగిడి): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురు కుల బాలుర పాఠశాల, కళాశాలకు సొంత భవనంమంజూరు చేయ డంతోపాటు,కే టాయించి నభూమిని పరిరక్షించాలని కోరుతూ తల్లిదం డ్రుల కమిటీ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావుకు వినతిప త్రం అందజేసింది.ఆది వారం పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం శివపల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలిసిన కమిటీ సభ్యులు, భూప తిపూర్‌లో 2017లో భవన నిర్మాణానికి భూమి కేటా యించినా ఇప్ప టివరకు నిర్మాణం ప్రారంభం కాలేద ని తెలిపారు. అద్దె భవనం లో కొన సాగుతున్న పాఠశాలలో విద్యార్థ లు కనీస సౌకర్యాల కొరతతో ఇబ్బందులు పడుతు న్నారని, కేటాయించిన భూమి అన్యా క్రాంతమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లి సొంత భవనంమంజూ రుకు కృషి చేస్తానని విజయ రమణారావుహామీఇచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం ఇటీవల మంత్రి హోదా లభించిన సందర్భంగా ఆ యనను శాలువా తో సత్కరించారు. ఈకార్య క్రమంలోకమిటీ చైర్మన్నందెలరాజ శేఖర్, ఉపాధ్యక్షుడులంక దాసరి భాస్కర్, ప్రధా నకార్యదర్శిగుం డేటిశ్రీనివాస్పాల్గొన్నారు.

పీఆర్‌టీయూటీఎస్ మండల పగ్గాలు మహేశ్వర్‌కు

ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక ప్రధాన కార్యదర్శిగా గాదె కోటేశ్వరరావు





సుల్తానాబాద్, (సింగిడి): ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలం గాణ స్టేట్ (పీఆర్‌టీయూ టీఎస్) సుల్తానాబాద్ మండ ల శాఖ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. మండల శాఖ అధ్యక్షుడిగా ఎన్.రెడ్డి మహేశ్వర్, ప్రధానకార్యదర్శిగా గాదెకోటేశ్వరరావు ఎన్నిక య్యారు. సు ల్తానాబాద్‌లోని మండల పరిషత్ బాలుర పాఠశాల లో నిర్వహించిన మండల శాఖ సర్వ సభ్య సమావేశం లో 2026-2028 సంవ త్సరాలకు సంబంధించి నూతన కార్యవర్గ ఎన్ని కల ప్రక్రియ చేపట్టారు. సభ్యుల ఏకా భిప్రాయంతో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు.

నూతన కార్యవర్గం వివరాలు..

అధ్యక్షుడు: ఎన్.రెడ్డి మహేశ్వర్.. ప్రధాన కార్యదర్శి: గాదె కోటేశ్వరరావు ,సహాధ్యక్షుడు: పి.ఎల్లయ్య ,మహిళా సహాధ్యక్షురాలు: ఎన్.ఆశాలత ,ఉపాధ్యక్షుడు: శివశరణం ,మహిళా ఉపాధ్యక్షురాలు: శెట్టి ప్రసన్నరాణి ,కార్యదర్శి: ఉమాశంకర్ ,మహిళా కార్యదర్శి: సమత.. ఎన్నికల అధికారిగా ఎలిగేడు మండ ల శాఖ అధ్యక్షుడు మిట్టపల్లి యు గంధర్ వ్యవహరించి ఎన్నికల ప్రక్రియను నిర్వహిం చారు. నూతన కా ర్యవర్గ ఎన్నిక అనంత రం సభ్యులు బాధ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథు లుగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గండు కృష్ణమూ ర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలి పారు. ఉపాధ్యాయుల సమస్యలను సంబ ంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారా నికి కృషి చేయాలని, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు సంఘం తరఫున నిరంతరం పోరాడాలని సూచిం చారు. ఈ సమావేశంలో రాష్ట్ర బాధ్యులు పెద్దపల్లి లచ్చయ్య, పిట్టల రవీందర్, జిల్లా బాధ్యులు దూడం సురేష్, రాజేంద్రప్రసాద్, వెంకట మాధవ రావు, పల్లెర్ల సురేందర్‌తో పాటు పలువురు ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్.. ఉపాధికి శ్రీకారం

మంచిర్యాల, (సింగిడి): మంచిర్యాల నియోజకవర్గం లోని ముస్లిం మహిళలకు 375 కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని షాదీఖానా మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అధికారులతో కలిసి మహిళలకు కుట్టుమిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం అందిస్తున్న ఈ సహకారం ఉపయోగపడుతుందని తెలిపారు. కుట్టుమిషన్ ద్వారా ఆదాయ మార్గాన్ని ఏర్పరచుకోవడంతోపాటు మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరిగి, కుటుంబ ఆర్థిక స్థిరత్వానికి తోడ్పడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కుట్టుమిషన్ అందుకోవడం ఒక సాధనం మాత్రమే కాకుండా.. దానిని ఉపాధి మార్గంగా మలచుకోవడ మే పథకం అసలు లక్ష్యం. ఇంటి వద్దేదుస్తుల కుట్టు, చిన్నస్థాయితైలరింగ్ పనులు చేపట్టడం ద్వారా మహిళలు ఆదాయం పొందే అవకా శం ఉంటుంది. దీంతో కుటుంబ అవసరాలకు ఆర్థికంగా చేయూతని వ్వడంతోపాటు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేసే అవకాశం ఏర్పడుతుంది. కుట్టుమిషన్ల పంపిణీ అనంతరం కొక్కిరాల సురేఖను మైనారిటీ జిల్లా అధ్యక్షుడు, కార్పొరేటర్ ఖలీద్‌తోపాటు ముస్లిం మహిళ లు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య-మహేష్, లక్షెట్టిపేట్ మున్సిపల్ చైర్మన్ దొంత అంజలి-నర్సయ్య, మంచిర్యాల జిల్లా ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, మంచిర్యాల జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు పూదరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

వార్డు సభ్యుల సంఘం పగ్గాలు గుర్రం రమేష్‌గౌడ్‌కు

ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక



సుల్తానాబాద్, (సింగిడి): సుల్తానాబాద్ మండల వార్డు సభ్యుల సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. జిల్లా ఇన్‌చార్జి తపట్ల మోహన్, నియో జకవర్గ ఇన్‌చార్జి తీగల అశోక్ ఆధ్వర్యంలో జరిగి నఎన్నికల్లోనూతన కార్యవర్గాన్ని ఎంపికచేశారు.నూతన కమిటీ అధ్యక్షుడిగా గుర్రం రమేష్‌గౌడ్, ఉపాధ్యక్షు డిగా కల్లేపల్లి దేవేందర్, ప్రధాన కార్య దర్శిగా తిప్పారపు లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శిగా మేకలశ్రీకాంత్‌ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగాఎన్నికైన కార్యవర్గసభ్యులకుపలువురుఅభినందనలుతెలిపారు.వార్డుసభ్యులస మస్యలపరిష్కారానికి, సంఘం అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని ఆకాంక్షించారు.

సమస్య చెప్పిన వెంటనే స్పందించిన

మున్సిపల్ వైస్ చైర్మన్ వినయ్ కుమార్

సొంత ఖర్చులతో ట్రాక్టర్ ద్వారా రోడ్డు సమస్యలను తీర్చిన మున్సిపల్ వైస్ చైర్మన్



చెన్నూరు, (సింగిడి): చెన్నూరు పట్టణంలోని పద్మనగర్ కాలనీవాసుల సమస్యలపై చెన్నూరు మున్సిపల్ వైస్ చైర్మన్ వినయ్ కుమార్ తక్షణమే స్పందించారు. పద్మానగర్ బజాజ్ షోరూమ్ లైన్‌లోని ఒకటి, రెండు, మూడు లైన్ల రోడ్లు గత కొన్ని రోజులుగా బురదమయంగా మారి, కాలనీ ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఈ విషయాన్ని కాలనీవాసులు వైస్ చైర్మన్ గారి దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను గుర్తించిన వినయ్ కుమార్ గారు ఏమాత్రం ఆలస్యం చేయకుండా, తన సొంత ఖర్చులతో బురద రోడ్లుపై మట్టి పోయించారు. అనంతరం ట్రాక్టర్ల సహాయంతో రోడ్డంతా క్లీన్ చేయిం చి, రాకపోకలకు వీలుగా మార్చారు. తమ సమస్యను తక్షణమే పరిష్కరి ంచి, పెద్ద ఉపశమనం కలిగించినందుకు పద్మానగర్ బజాజ్ షోరూమ్ లైన్ 1, 2, 3 4 లైన్ కాలనీ వాసులు మున్సిపల్ వైస్ చైర్మన్ వినయ్ కుమా ర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.

డాక్టర్ మహమ్మద్ జోహాన్‌కు ఘన సన్మానం

చెన్నూర్ విద్యార్థి ఘనత: నీట్ పీజీలో జాతీయ స్థాయి ర్యాంక్



చెన్నూరు, (సింగిడి): చెన్నూర్ పట్టణానికి చెందిన విద్యార్థి జాతీయ స్థాయిలో నిర్వహించిన నీట్ పీజీ (నీట్ పీజీ 2026) ఫలితాల్లో 570 మార్కులతో 941వ ర్యాంక్ సాధించి ప్రతిభ చాటిన పట్టణానికి చెందిన డాక్టర్ మహమ్మద్ జోహాన్‌ను ఆదివారం చెన్నూరులో ఘనంగా సన్మానించారు. స్థానిక భక్తావర్ మసీదులో జోహర్ నమాజ్ అనంతరం వహాజుద్దీన్ కుమారుడైన డాక్టర్ జోహాన్‌కు శ్రేయోభిలాషులు, పట్టణ ప్రముఖులు



ప్రత్యేక అభినందన సభను ఏర్పాటు చేశారు

ఈ సందర్భంగా విచ్చేసిన పెద్దలు, ప్రముఖులు డాక్టర్ జోహాన్‌ను శాలువాలు, పూలమాలలతో సత్కరించి, ఆయన సాధించిన విజయాన్ని కొనియాడారు.జాతీయ స్థాయిలో చెన్నూర్ ఖ్యాతిని చాటిన డాక్టర్ మహమ్మద్ జోహాన్ పట్టణంలో ఘన సన్మానం భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమాజానికి ఉత్తమ సేవలు అందించాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, మిత్రులు, కుటుంబ సభ్యులు మరియు శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఖాకీ కదనరంగంలోనే కాదు..

పరుగులోనూ సింహగర్జన

21.1 కిలోమీటర్ల హాఫ్ మారథాన్‌లో సుల్తానాబాద్ పోలీసుల సత్తా బృందాన్ని ముందుండి నడిపించిన ఎస్సై చంద్రకుమార్ క్రమశిక్షణకు మారు పేరు ఖాకీ పట్టుదలకు ప్రతిరూపం చంద్రకుమార్ నాయకత్వం





సుల్తానాబాద్, (సింగిడి): పోలీసు విధుల్లోనే కాదు.. క్రీడా మైదానం లోనూ సత్తా చాటుతూ సుల్తానాబాద్ పోలీసులు తమ ప్ర త్యేకతను చాటుకు న్నారు. కరీంనగర్‌లో ఆది వారం నిర్వహించిన 21.1 కిలోమీటర్ల హాఫ్మార థా న్‌లో సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్సై చంద్రకు మార్‌తో పాటు 12 మంది పోలీసు సిబ్బందిఉత్సా హంగా పాల్గొని పరుగును విజయ వంతంగా పూ ర్తి చేశారు. సుదీర్ఘ పరుగులో ఎస్సై చంద్ర కుమార్ ముందుండి బృందాన్ని నడిపిం చగా, సిబ్బంది క్ర మశిక్షణ, పట్టుద లతో లక్ష్యాన్ని చేరుకున్నారు. పో లీసు బృందా నికి నాయకత్వం వహిస్తూ ఎస్సై చం ద్రకుమార్ చూపిన ఉత్సాహం, సిబ్బంది లో నింపి న స్ఫూర్తి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

నాయకత్వంలో పరుగుల పండుగ..క్రమశిక్షణలో ఖాకీ దర్పం..

ప్రజా రక్షణే లక్ష్యంగా నిత్యం విధు లు నిర్వహించే పోలీసులు..ఆరోగ్య పరిరక్షణ లోనూ ముందుండా లనే సందేశాన్ని సుల్తానాబాద్ పోలీసుబృందం చా టిచెప్పింది. శారీరక దృఢత్వం, మానసిక సంసిద్ధ త పో లీసు విధుల్లో కీలకమని భావిస్తూ హాఫ్ మా రథాన్‌లో పాల్గొన్న సిబ్బంది తమ పట్టుదలను ని రూపించు కున్నారు. ఎస్సై చంద్రకుమార్ నాయ కత్వంలో 21.1కిలోమీటర్లపరుగునుపూ ర్తిచేయడం పోలీసు బృందం అంకితభావా నికి, సమష్టి కృ షికి నిదర్శనంగా నిలిచింది.

ఆరోగ్యమే ఆయుధం.. విధులతో పాటు వ్యాయామం....

పోలీసుసిబ్బందిఆరోగ్యంగా,దృఢంగా ఉండేందుకు పరుగు, క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఎ స్సై చంద్రకుమార్ పేర్కొన్నారు. విధులతో పాటు ఆరోగ్యానిక ప్రాధాన్యతఇవ్వాలని,నిత్యంవ్యాయామం చేయడం ద్వారాశారీరకసామర్థ్యాన్ని పెంపొందిం చుకోవచ్చని సూచించారు. పోలీసు విధులు సమర్థవంతంగా నిర్వహి ంచేందుకు శారీరక దృఢ త్వం ఎంతో అవసరమని తెలిపారు.ఈ హాఫ్ మా రథాన్‌లో ఎస్సై చంద్రకుమార్‌తో పాటు హెడ్ కా నిస్టేబుల్ మ హేందర్, కానిస్టేబు ళ్లు దేవరాజు, స దానందం, గణేష్, వెంక టేష్, రమేష్, అరుణ్, హరీ ష్, యుగం ధర్, చక్రవర్తి, వినుస్టర్, అశోక్ పా ల్గొని పరుగును పూర్తి చేశారు. 21. 1 కిలో మీటర్ల సుదీర్ఘ పరుగును విజయవంతం గా పూర్తి చేసిన సుల్తా నాబాద్ పోలీసు బృందం పట్టుదల, క్రమశిక్షణ పలువురిని ఆకట్టుకున్నాయి. పోలీసు విధుల్లోనే కా కుండా ఆరోగ్య పరిరక్షణలోనూ ఆదర్శం గా నిలు స్తూ ఎస్సై చంద్ర కుమార్నేతృత్వం లోని బృందం అందరి ప్రశంసలు అందుకుంది.

కోతులే రాజ్యం.. జనం బందీలు

కోతుల బెడదతో బెంబేలెత్తుతున్న మంచిర్యాల ఎమ్మెల్యే సార్..కాపాడండి



మంచిర్యాల, (సింగిడి): ఒకప్పుడు ఇంటి పరిసరాల్లో కనిపించే కోతులను చూసి సరదాగా గడిపిన ప్రజలు.. ఇప్పుడు వాటిని చూస్తేనే భయపడుతున్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతుండటంతో కాలనీవా సులు ఆందోళనకు గురవుతున్నారు. గుంపులుగా ఇళ్ల మధ్యకు, వీధుల్లోకి వస్తున్న కోతులు ఆహారం కోసం ఇళ్లలోకి చొరబడటమే కాకుండా.. అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న వారిపై దాడులకు దిగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఉదయం పూట పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, పనులకు వెళ్లే మహిళలు, వృద్ధులు కోతుల గుంపులను చూసి వెనక్కి తగ్గాల్సిన పరిస్థితి నెలకొంది. ద్విచక్రవాహనాలపై వెళ్తున్న వారిని వెంబడించడం, చేతుల్లోని సంచులను లాక్కోవడం, ఇళ్ల మేడలు, ప్రహరీలపైకి ఎక్కి హడావుడి చేయడం వంటి ఘటనలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఎప్పుడు ఏ వైపు నుంచి కోతి దూసుకొస్తుందో తెలియక పిల్లలను ఒంటరిగా బయటకు పంపేందుకు తల్లిదండ్రులు సైతం భయపడుతున్నారు. కోతుల బెడదతో వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి ముందు కాసేపు కూర్చోవాలన్నా.. వీధిలోకి రావాలన్నా భయపడాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతుల నుంచి తప్పించుకునే క్రమంలో జారి పడినా, రోడ్డుపై వాహనాల మధ్యకు వెళ్లినా ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇళ్ల తలుపులు, కిటికీలు మూసుకున్నా కోతుల బెడద తప్పడం లేదని ప్రజలు అంటున్నారు. మేడలపైకి చేరి ఆరబెట్టిన బట్టలను చిందరవందర చేయడం, ఇంటి ఆవరణలోని వస్తువుల ను కింద పడేయడం, ఆహార పదార్థాల కోసం ఇళ్లలోకి చొరబడేందుకు ప్రయత్నించడం వంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని చెబుతున్నారు. దీంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇళ్ల తలుపులు, కిటికీలు మూసుకోవాల్సి వస్తోందని మహిళలు వాపోతు న్నారు. కోతుల బెడదపై కార్పొరేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. కోతులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, వాటిని సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సమస్య తీవ్రతను గుర్తించి కాలనీల వారీగా పరిస్థితిని పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. కమిషనర్ సార్ సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించి మా భయాన్ని పోగొట్టండి. పిల్లలు, వృద్ధులు నిర్భయంగా బయటకు వెళ్లే పరిస్థితి కల్పించండి అంటూ కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ముందే మేల్కొంటేనే ముప్పు తప్పుతుంది..

కోతుల దాడుల తర్వాత స్పందించడం కంటే.. ముందు గానే నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తిం చి ప్రత్యేక కార్యాచరణ రూపొందించడంతో పాటు, చెత్త ను బహిరంగంగా పడేయకుండా చర్యలు తీసుకో వడం, ప్రజలకు అవగాహన కల్పించడం, అవసరమైన చోట్ల కోతులను పట్టుకునే చర్యలు చేపట్టాలని కోరుతు న్నారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు స్పందించి ప్రజల భయాన్ని పోగొట్టాలా.. కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం చూపా లని మంచిర్యాల కార్పొరేషన్ ప్రజలు కోరుతున్నారు.

క్రీడలతోనే క్రమశిక్షణ.. ఆత్మవిశ్వాసం

పెద్దపల్లి జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్. టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడం అజయ్



సుల్తానాబాద్ (సింగిడి): విద్యార్థుల్లో క్రీడలతో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఏ కాగ్రత పెంపొందుతా యని పెద్దపల్లి జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్, పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడం అజయ్ అన్నారు. చదువుతోపాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సుల్తానాబాద్‌లోని ఎస్‌ఎన్ ఆర్ స్పోర్ట్స్ అకాడమీలో ఆదివారం కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ టేబుల్ టెన్నిస్ పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలకు చెందిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ విజయమే లక్ష్యంగా హోరాహోరీగా తలప డ్డారు. ఈ సందర్భంగా లక్ష్మణ్, కోడం అజయ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వంతోపాటు మానసిక వికాసం కలుగుతుందన్నారు. క్రీడా పోటీలు గెలుపోటములను సమానంగా స్వీకరించే తత్వాన్ని, జట్టుగా పనిచేసే నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నా రు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. పోటీలను కనుకుంట్ల లక్ష్మణ్, కోడం అజయ్, నోడల్ ఆఫీసర్ శోభారాణి, పీఈటీ కార్యదర్శి దాసరి రమేష్, అధ్యక్షుడు సురేందర్, సుల్తానా బాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, సాధన డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ వేముల కిరణ్ ప్రారంభించారు. అనంతర ం విజేతలకు సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు బహుమతులు అందజేసి అభినం దించారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్‌జీఎఫ్ కన్వీనర్ తాండ్ర ప్రణయ్, వెంకటేష్, ఇక్బాల్, ఖాజాబీ, శైలజ, విష్ణు, ఎస్ఎన్ఆర్ స్పోర్ట్స్ అకాడమీ కోచ్ సత్యనారాయణ, శ్రీకాంత్, రాజ్‌కుమార్, గౌతమ్‌రెడ్డి, కుమార్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

నిర్మల్ ప్రతినిధి, (సింగిడి): తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడిని స్మరిం చుకుంటూ... నిర్మల్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో నిర్వహి ంచిన కార్యక్రమానికి మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, మున్సి పల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి తదితరు లు హాజరయ్యారు. బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి మాట్లాడుతూ... గాంధీజీని స్ఫూర్తిగా తీసుకోని నాడు స్వాతంత్ర్య పోరాటం నుండి తెలంగాణ సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం, త్యాగం చిరస్మరణీయమని, ఆయన ఆశయాల ను నేటి తరం ఆదర్శం గా తీసుకుని ప్రజా సేవలో ముందుకు సాగాలని అన్నారు. బాపూజీ సేవలను స్మరించు కుంటూ పలువురు నాయకు లు, ప్రజా ప్రతినిధులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో మార్కె ట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, , మాజీ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వ ర్,కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్, నాయ కులు చిలుక రమణ, రామలిం గం, గుమ్మిడియాల రాములు పాల్గొన్నారు.





నిరక్షరాస్యత రూపుమాపేందుకే పరీక్షలు

కమాన్‌పూర్, (సింగిడి): నిరక్షరాస్యతను రూపుమా పేందుకే రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల మహిళలకు ఉల్లాస్ పరీక్షలు ఆదివారం నిర్వహించడం జరిగిందని ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, ఏ పి ఎం పద్మ అన్నారు. ఆదివారం కమాన్ పూర్ మండలంలోని గుండారం జూలపల్లి పేరాపల్లి రొంపి కుంట పెంచికలపేట నాగారం సిద్ది పల్లె గొల్లపల్లి కమాన్ పూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మహిళా సంఘాల సంఘాల మహిళలకు ఉల్లాస్ పరీక్షలను నిర్వహించారు. మొత్తం 2074 మంది మహిళలు ఈ పరీక్షల్లో హాజరయ్యారు. 23 గ్రామ సంఘాలు 9 గ్రామపంచాయతీలో 2024 మంది పరీక్షలు రాయడం జరిగింది. ఈ ఐదవ తరగతిలో ఉత్తీర్ణులు అయితే వీరు భవిష్యత్తులో ఓపెన్ పరీక్ష రాసేందుకు ప్రభుత్వం ఈ సౌకర్యం కల్పించింది. అలాగే మహిళలు వంటింటికే పరిమితం కాకుండా విద్యలో రాణించి ఉద్యోగాలు చేయాలని చైర్మన్ కోరారు. ఆయా గ్రామాల సర్పంచులు రంగు సత్యనారాయణ గౌడ్, జంగిలిపోచాలు, పోల్ దాసరి వనిత-సాయికుమార్, పల్లె మాధవి-నారాయణ ,బొంగోని సదయ్య గౌడ్, పొన్నగంటి కుమార్, బంగారు కళ్యాణి ,షీలారపు మల్లయ్య-గుమ్మడి శ్రీనివాస్‌తో పాటు ఐకెపి సిబ్బంది సీసీ బిక్షపతి ,మల్లయ్య, తోపాటు గ్రామైక్య సంఘాల సభ్యులు ,పాల్గొన్నారు.



singidinews@gmail.com

తగ్గేదేలే...

గడిచిన రెండేండ్లలో సినీ ఇండస్ట్రీలో తెలుగమ్మాయిల హవా క్రమంగా పెరుగుతోంది. అంతకుముందు ఇండస్ట్రీలోకి రావడానికి జంకిన ముద్దుగుమ్మలు నేటి కాలానుగుణంగా మారుతూ ధైర్యంగా ముందడుగు వేసి తమకు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ దూసుకెళుతున్నారు. ఆక్రమంలో ఇ టికే ఇషా రెబ్బా, అనందిని, శ్రీవిధ్య, అనన్య నాగళ్ల, ప్రీతి అశ్రాని వంటి, అవంతిక వందనపు, ప్రీతి పగడాల వంటి యువ నటీమణులు తెలుగులోనే కాకుండా ఇతర భాషల చిత్రాల్లో రాణిస్తున్నారు.

తాజాగా ఈ కోవలో మరో ముద్దుగుమ్మ యశ్న ముత్తులూరి చేరింది. ఇప్పటికే షార్ట్ ఫిలింస్, చిన్న చిత్రాల వంటివి డజన్ పైనే చేసిన గుర్తింపు దక్కించుకోలేక పోయింది. కానీ గత సంవత్సరం త్రిష మెయిన్ లీడ్‌గా వచ్చిన వెబ్ సిరీస్ బృంద లో త్రిషకు చెల్లెలిగా అలరించి ఒక్కసారి టాక్ ఆఫ్ ది టౌన్ అయింది.

అ ఒక్క సీరిస్‌లోని పాత్రతో ఎవరీ అమ్మాయి అంటూ సెర్చ్ చేసేలా చేసింది. ఇటీవల సత్యరాజ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న బార్బరిక్ చిత్రంలో కీ రోల్ చేస్తున్న ఈ చిన్నది.

తన డ్రెస్సింగ్‌తో అక్కడి వారిని షాక్ గురి చేయడమే కాక గ్లామర్ పాత్రలకు సై అనేలా హింట్ ఇచ్చింది. మీరూ ఆ అచ్చ తెలుగందాలను చూసి అస్వాదించండి మరి. యష్ణ ముత్తులూరి గురించి యష్ణ ముత్తులూరి తెలుగు సినిమాలు, వెబ్ సిరీస్‌లలో నటిస్తున్న నటి.

ముఖ్యమైన నటన:

Brinda (2024) - త్రిష ప్రధాన పాత్రలో నటించిన సిరీస్‌లో Naina Chutkiμμ Krishna పాత్రలో కనిపించారు.
Dear Nanna (2024) - చైతన్య రావు తదితరులతో కలిసి నటించారు. ఈ సినిమా 2024 జూన్ 14న తెలుగులో విడుదలైంది.
Yakshini (2024) - తెలుగు ఫాంటసీ సిరీస్‌లో నటించారు.
Bad Girlz (2025) - రేణు దేశాయ్, పాయల్ చెంగప్ప తదితరులతో కలిసి నటించారు.
Nilakanta (2026) - మాస్టర్ మహేంద్రన్ సరసన Seetha పాత్రలో నటించారు. ఈ చిత్రం 2026 జనవరి 2న విడుదలైంది.

చాలా బాధగా ..:రష్మిక



విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న జంటగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ 'రణబాలి'. ఈ సినిమాకు రాహుల్ సంకృత్యన్ దర్శకత్వం వహిస్తున్నారు. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ హ్యూజ్ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. అక్టోబర్ 16న విజయదశమి పర్వదినం సందర్భంగా సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. అయితే.. "రణబాలి" నెవర్ ఫర్ గెట్ ది ట్రూత్ పేరుతో రూపొందించిన 4 ఎపిసోడ్స్ డాక్యుమెంటరీ సిరీస్‌లో ఫస్ట్ ఎపిసోడ్ 'ది ఫెమైన్ వి ఫర్ గాట్' ఈ రోజు స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. ఈ ఎపిసోడ్ లో 1876 – 78 మధ్య కాలంలో బ్రిటీషర్స్ సృష్టించిన కరువు కోటి మంది భారతీయుల ప్రాణాలు తీసిన విషాధ ఘటనను వెల్లడించారు. భారతీయులు ఆకలితో చనిపోతుంటే, బ్రిటీషర్లు తమ దేశానికి టన్నుల కొద్దీ ధాన్యం ఎలా తరలించారో చూపించారు. 150 ఏళ్ల ఈ చరిత్రను రీసెర్చ్ చేసి ఈ సినిమాగా రూపొందించారు. ఈ భారీ ప్రయత్నాన్ని హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రశ్మిక, డైరెక్టర్ రాహుల్ సంకృత్యన్ తెలిపారు.

సిన్మా సింగిడి
Cinma Singidi
మంగళవారం
29-9-2026



జ్యోతిక కోసం సూర్య నాలుగేళ్లు ఎదురు చూశాడు..

శివకుమార్



కోలీవుడ్ క్యూట్ కపుల్ సూర్య (రాబతీఱఝు), జ్యోతిక (జీఎశీఱఝు) తమ 20వ పెళ్లిరోజును ఘనంగా సెలబ్రేట్ చేసుకున్న సంగతి తెలిసిందే. పిల్లలు దియా, దేవ్, తమ్ముడు కార్తితో పాటు అత్యంత సన్నిహితుల మధ్య జరిగిన ఈ వేడుక ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ నేపథ్యంలో సూర్య తండ్రి, సీనియర్ నటుడు శివకుమాం ఈ జంటపై ప్రశంసల వర్షం కురిపించారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

"ఎవరినీ ప్రేమించట్లేదేంటి?' అని సూర్యను వాళ్ల అమ్మ ఓసారి అడిగింది. 'ఎవరు పడితే వాళ్ల మీద ప్రేమ పుట్టదు' అని బదులిచ్చాడు. ఆ తర్వాత ముంబయికి చెందిన జ్యోతికతో ప్రేమలో పడ్డాడు. పెళ్లి చేసుకుంటే ఆమెనే చేసుకోవాలని పట్టుబట్టి.. నాలుగేళ్ల పాటు ఎదురుచూశాడు" అని ఆయన గుర్తుచేసుకున్నారు.

"పెళ్లయ్యాక జ్యోతిక కావాలనుకుంటే సూర్యను ముంబయి తీసుకెళ్లి సెటిల్ అయ్యేది. అప్పుడు నేను కూడా ఏమీ అనలేకపోయేవాడిని. కానీ, ఆమె అలా చేయలేదు. తన సొంతూరుకి దూరంగా 18 ఏళ్లు మాతో పాటే ఉమ్మడి కుటుంబంలో కలిసుంది. ఈ రోజుల్లో కొందరు హీరోయిన్లు పెళ్లి తర్వాత పిల్లల్ని కనడానికి ఆసక్తి చూపరు. భర్తను అత్తమామలకు దూరంగా తీసుకెళు ్తంటారు. కానీ, జ్యోతిక అలా కాదు. మాతో పాటే ఉంటూ ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చింది. ప్రస్తుతం వాళ్ల పిల్లలు విదేశాల్లో చదువుకుంటున్నారు. 20 ఏళ్లుగా ఈ జంట ఎంతో అన్యోన్యంగా ఉండటం చూస్తుంటే ఓ తండ్రిగా నాకెంతో గర్వంగా ఉంది" అని కోడలిని శివకుమార్ కొనియాడారు.

అభిమానులకు మరో అదిరిపోయే అప్డేట్..

డిజిటల్ మీడియాలోకి మెగాస్టార్ ఎంట్రీ!



మెగా అభిమానులకు మరో అదిరిపోయే అప్డేట్ వచ్చేసింది. మెగాస్టార్ చిరంజీవి జీవితంపై డాక్యుమెంటరీ అనుకుంటే.. నెట్‌ఫ్లిక్స్‌లో ఏకంగా ఆయన మాటల్లోనే ఒక పాడ్‌కాస్ట్ రాబోతున్నట్లు ఫిలిమ్ వర్గాల నుంచి వార్తలు వినిపిస్తున్నాయి. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ కోసం ఆయన ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని చేయనున్నారనే పుకార్లు ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. దశాబ్దాల సినీ ప్రయాణం, విజయాలు, సవాళ్లు, మరిచిపోలేని అనుభవాలను మెగాస్టార్ స్వయంగా పంచుకోబోతున్న ఈ షోను సుస్మిత కొణిదెల నిర్మించనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమం ద్వారా చిరంజీవి తన వ్యక్తిగత, సినీ జీవితంలోని అనుభవాలను ప్రేక్షకులతో నేరుగా పంచుకునే అవకాశం ఉందని తెలుస్తుండగా.. ఇన్నేళ్ల సినీ ప్రయాణంలో తనకు ఎదురైన అనుభవాలు, పరిశ్రమలో మారిన పరిస్థితులు, తన ఆలోచనా విధానం వంటి విషయాలను కూడా ఇందులో పంచుకోనున్నారట. అంతేకాకుండా.. ఈ మధ్య కాలంలో చజష్ట్రఱతీబూమ్ఝుఎం అనేది బాగా పాపులర్ అయిన సంగతి తెలిసిందే. ఈ షోకు అదే పేరు పెట్టి.. సెలబ్రిటీ ఫ్యామిలీస్‌తో కూడా చిరు సంభాషిస్తూ, ఆ సెలెబ్రిటీల గురించి లీకులు వదిలే అవకాశాలున్నట్లు తెలుస్తుండగా.. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తుందట నెట్‌ఫ్లిక్స్.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737